వానలూ గత వారం రోజులుగా ఓ బెంగుళూర్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 153 పేజీలు: 12 వెల: 6.50

**మేథా పాట్కర్‌కు ఐదేళ్ల జైలు, జరిమానా** 5లో

**పార్లమెంటు ఆవరణలో కూటమి ఎంపీల నిరసన**

## తొలిరోజు 94% పెన్షన్లు పంపిణీ

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సోమవారం గంటన్నర పాటు నిలిచిపోయింది. నేటి నుంచి ఏపీలో పెంచిన సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమం పెనుమాకలో సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు. పెన్షన్ల పంపిణీ జరుగుతుండగా ఉన్నట్లుండి సర్వర్‌లో సాంకేతిక లోపం ఏర్పడింది. పెన్షనర్ల ఐరిస్, థంబ్ పడకపోవడంతో పంపిణీ నిలిచింది. ఈ లోపం ఎందుకు ఏర్పడిందనే అంశంపై ఆరా తీస్తున్నారు. సర్వర్‌లోపం ఏర్పడటానికి కారణాన్ని అన్వేషించారు. మొదట ఇందుకు పలు కారణాలను ఊహించారు. మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా! అనే విషయంలో అధికారులు ఆరా తీసారు. చివరికి సాంకేతిక లోపంగా గుర్తించారు.

ఇందుకు గంటన్నర వరకు సమయం పట్టింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్ది ఈ సాయంత్రానికి కల్లా 61లక్షలమందికి పెన్షన్‌ను పంపిణీ చేసారు. మొత్తం 65లక్ష పైచిలుకు పెన్షన్ పంపిణీ దారులున్నారు. మిగిలిన నాలుగు లక్షల మందిపై లబ్దిదారులకు రేపు నెన్షన్‌ను అందిస్తారు. ముందే ప్రకటించినట్లు పెన్షన్లు పంపిణీ మంగళవారం కూడా కొనసాగుతుంది.




సోమవారం పెనుమాకలో లబ్ధిదారుకు పెన్షన్ అందిస్తున్న చంద్రబాబు, అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్, అధికారులు తదితరులు

# మీకు..నేనున్నాను

### ప్రజలకు సిఎం చంద్రబాబు భరోసా
### వారికి ఇక ఎలాంటి కష్టాలు రానివ్వనని హామీ
### పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందించిన సిఎం చంద్రబాబు
### నులకమంచంపై కూర్చొని వారిచ్చిన టీ తాగిన సిఎం

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** "నేనుండగా మీకు కష్టం రానివ్వను, ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటా, ఎన్నికల్లో గెలిచింది నేను కాదు, మీరు" అంటూ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం పెనుమాకలో ఇంటింటికి తిరుగుతూ స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి పెన్షన్లు అందించేందుకు. తమ బాగోగులు తెలుసుకునేందుకు నేరుగా తమ ఇంటికే తన కుమారుడు, మంత్రి లోకేశ్‌తో కలిసిరావడంతో లబ్ది దారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్‌భరోసా కార్యక్రమం పండుగ వాతావరణంలో ఆరంభమైంది. 65లక్షల 18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి రూ. 4వేల 399.89 కోట్లును ప్రభుత్వం విడుదల చేసింది. మంగళగిరి నియోజకవర్గం పెనుమాక ఎస్టీకాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఆయన నేరుగా తమ కాలనీలోకి రావడం అక్కడి నివాశితులను ఆశ్చర్య చకితులను చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేశ్, ఇతర అధికారులతో కలిపి పూరిగుడిసెలో ఉన్న లబ్దిదారు బాణావత్ >>2



లబ్ధిదారు ఇచ్చిన టీ తాగుతున్న చంద్రబాబు

## ఈ పెన్షన్ పండుగ చరిత్రాత్మకం

### ఒకే నెలలో పింఛన్లకు రూ.4408 కోట్లు ఖర్చు చేస్తున్నాం: సిఎం

**అమరావతి,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ వచ్చిందని సిఎం నారా చంద్రబాబునాయుడు సంతోషం వ్యక్తంచేశారు. ఒకేనెలలో పెన్షన్లకు రూ. 4,408 కోట్లు ఖర్చుచేయటం చారిత్రాత్మకమని, ఇంత కంటే శుభదినం మరొకటిలేదని అన్నారు. సోమవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలోని ఎస్టీ కాలనీలో లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో >>2

## వడివడిగా అమరావతి

### గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరానికి రూ.70వేల కోట్ల నష్టం: సిఎం

**విజయవాడ, జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం వారి జీవన ప్రమాణాలు పెంపులో మొదటి అడుగుపడిందన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని మహానేత ఎన్టీఆర్ చెపారు. ఆయన స్ఫూర్తితో మా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళల మీద అత్యాచారాలకు పాల్పడే వారికి ఇదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వ అయిదేళ్ళు ప్రజలను అణచివేయాలని చేసింది. చివరికి ప్రజలే ఆ ప్రభుత్వాన్ని తరిమికొట్టారు. మా ప్రభుత్వంలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. పెనుమాకలో ఫించన్లు పంపిణీని ప్రారంభించిన అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులు, లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో మొదటగా ఫించన్లు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు. రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు. ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్ళాలన్నారు. రెండున్నర నుంచి మూడేళ్ళలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు. కీలక కార్యాచరణ చేపట్టామన్నారు. రాజధాని పునర్మిణాం కూడా మనకు ఒక పెద్ద సవాలు లాంటిది. ఇం >>2

## 100% గ్రామాలకు రక్షితమంచినీరు అందిస్తాం

### పంచాయితీరాజ్‌లో అప్పులు చూసి జీతం వద్దని చెప్పేశా..
### కాకినాడ మాఫియా స్వరూపం బయటపడుతోంది
### గొల్లప్రోలులో పింఛన్లు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం పవన్



సోమవారం గొల్లప్రోలులో ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల చెక్కును ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి.. ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను.. ప్రజలంతా జనసేనను వందశాతం విశ్వసించారు. వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే.. ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇప్పుడు పాలనలోనూ అదే బలమైన సంకల్పాన్ని చేసుకుంటున్నాను.. వం దశాతం గ్రామాలకు పూర్తిస్థాయి రక్షిత మంచినీటి పథకం అమలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయాలి.. ప్రతీ గ్రామం గొంతు తడవాలి .. ప్రతీ ఇంటికి లోటు లేకుండా నీరు అందాలి.. కాలుష్యపు నీరు లేకుండా ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి అన్నదే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. మొన్నటి వరకు ఎన్నికల సమయంలో విమర్శలు, ప్రతి విమర్శలు అయిపోయాయి. ఇప్పుడు పూర్తిగా పాలన పరమైన సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసిందనీ, వాటిని గాడిలో పెట్టేందుకు పూర్తిస్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రూ. 3వేల పింఛనును రూ. 4వేలకు పెంచి ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీమేరకు గత మూడు నెలలకు సంబంధించిన రూ. 3వేలు కలిపి మొత్తంగా రూ. 7వేలు పింఛను పంపిణీ చేశారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు మేడిశెట్టి నాగమణికి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాధక బాధకాలు తెల్సుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడారు. నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు వేలవేల ధన్యవాదాలు. గెలవగానే పెద్ద ఊరేగింపు నిర్వహించాలని చాలా మంది చెప్పారు. అయితే నియోజకవర్గానికి ఏదైనా మేలు కలిగించే విషయంతోనే వారి ముందుకు వచ్చి కృతజ్ఞతలు చెప్పుకోవాలని తలంపుతో ఈరోజు పింఛన్ల పంపిణీ >>2



## పెన్షన్ల పంపిణి అతి పెద్ద విజయం

### సమాచార మంత్రి పార్థసారథి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై1:** రాష్ట్రంలో దిగ్విజయంగా సాగిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా అందరూ భావిస్తున్నారని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి డాక్టర్ కొలుసు పార్థసారధి వెల్లడించారు. సోమవారం విజయవాడ తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ పెన్షన్ల పంపిణీ ప్రక్రియపై మంత్రి మాట్లాడారు. దాదాపు రాష్ట్రంలో 61.76లక్షల మందికి ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజు 12గంటల సమయంలో దాదాపు రూ. 4,170 కోట్లు పెన్షన్లుగా పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఒక రికార్డు అనిపేర్కొన్నారు. ఉదయం 6గంటల >>2

## 4న హస్తినకు సిఎం

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల, మరికొందరితో భేటీ అయ్యేఅవకాశం

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జులై4న ఢిల్లీకి వెళ్ళనున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. చంద్రబాబు అక్కడ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు. కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవాల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్‌తో చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం తీసుకున్న రుణాలు నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రానికి విరివిగా నిధులు అందించి అమరావతి. పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సీఎంగా తొలిసారి ఢిల్లీ వెళ్తున్నందున ప్రధాని నరేంద్రమోడీని సైతం కలిసే అవకాశం ఉందంటున్నారు. ఆయన అప్పాయింట్‌మెంట్‌కు చంద్రబాబు ఇప్పటికి తమ పార్లమెంటరీ పార్టీ నేత ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమికి చెందిన కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మలతో సీఎం చంద్రాబాబు బేటీ కావడంతో పాటు వారితో కలిసి ప్రధాని నరేంద్రమోడీని కలిసే అవకాశం ఉందుంటున్నారు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌పై కసరత్తు కొనసాగుతుంది. శాఖల వారిగా సమీక్షలు, వివిధ రంగాల నిపుణులు ద్వారా బడ్జెట్ కేటాయింపు అంశాలపై చర్చలు జరుగుతొన్న నేపథ్యంలో చంద్రబాబు పర్యటనకు కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పోలవరానికి సంబంధించి అంతర్జాతీయ నిపుణులు పరిశీలించి రెండు రోజుల్లో నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబు, కేంద్రానికి సమర్పించే అవకాశం ఉంది. చంద్రబాబు ఇటీవల పోలవరంపై శ్వేత్రం విడుదల చేసారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తదుపరి కార్యచరణ ఎలా ఉండాలనే విషయంపై కేంద్ర జలశక్తి అధికారులతోను చర్చించే అవకాశం ఉందంటున్నారు. గత ప్రభుత్వ అలసత్వం వలన గత ప్రభుత్వం దయాఫ్రమ్‌వాల్ దెబ్బతింటే రెండేళ్ళ వరకు గుర్తించక లేకపోయిందని పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేత పత్రం విడుదల చేసే సందర్భంలో చంద్రబాబు అభియోగించారు. దయాఫ్రమ్ నిర్మాణానికి రూ. 990కోట్లు అవుతుందన్నారు. రిపేర్లు చేసిన ఎంత వరకు ఆగుతుందో చెప్పలేమన్నారు. ఇప్పటికే రిపేర్లు చేసినా సీఫేజ్ ఎంతపోతుందో చెప్పలేక పోతున్నామన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు >>2

## 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

### విభజన సమస్యలపై చర్చిద్దామని తెలంగాణ సిఎం రేవంత్‌కు సిఎం చంద్రబాబు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం లేఖ రాశారు. రాష్ట్ర విభజన అంశాలపై ఈ లేఖ రాశారు. ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన సమస్యలను పరిష్కారించుకుందామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు ఈనెల 6న మధ్యాహ్నాం హైదరాబాద్‌లో సమావేశమవుదామని ప్రతిపాదన చేశారు. పరస్పర సహకారం తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయని, పలు అంశాలు పరిష్కారం కాలేదని చంద్ర బాబు పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారం అవుతాయని ఏపీ సిఎం ఆ లేఖలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఉమ్మడి అంశాల సామరస్య పరిష్కారానికి ఎదురు చూసున్నట్లు లేఖలో వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను ఆ లేఖలో ప్రస్తావించారు. ఇచ్చిన విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిదన్నారు. పరస్పర సహకారం >>2



## ప్రధానికి మీరు తలవంచడమా?

### స్పీకర్‌ను ప్రశ్నించిన రాహుల్

## లేదు..గౌరవించా

### రాహుల్‌కు జవాబిచ్చిన స్పీకర్ ఓంబిర్లా



### లోక్‌సభలో స్పీకర్, ప్రతిపక్షనేత మధ్య ఆసక్తికర సంవాదం

**న్యూఢిల్లీ, జులై 1:** ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచినట్లు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ స్పీకర్ ఎన్నిక జరిగిన రోజున ఆ ఘటన జరిగినట్లు చెప్పారు. పోడియం వద్ద షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో మోడీ ముందు బిర్లా తలవంచినట్లు రాహుల్ ఆరోపించారు. కానీ తాను షేక్ హ్యాండ్ ఇచ్చిన సమయంలో బిర్లా నిటారుగా నిలుచున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, స్పీకర్ ఓం బిర్లా మధ్య లోక్‌సభలో వాగ్వాదం జరిగింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడారు. ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచి నమస్కరించినట్లు రాహుల్ ఆరోపించారు. దానికి స్పీకర్ ఓం బిర్లా బదులిస్తూ పెద్దలను గౌరవించే సంస్కృతిని తాను పాటిస్తున్నట్లు తెలిపారు. 18వ లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నుకున్న సమయంలో.. ప్రధాని మోడీతో కలిసి తాను కూడా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లానని, షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో తాను ఓ విషయాన్ని గమనించినట్లు రాహుల్ తెలిపారు. తాను చేయి ఇచ్చి షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు నిటారుగా నిలబడ్డారని, కానీ ప్రధాని మోడీ షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు ఆయన ముందు తలవంచారని రాహుల్ ఆరోపించారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఓం బిర్లా స్పందించారు. పెద్దలను గౌరవించాలన్న సంప్రదయాన్ని తాను పాటిస్తున్నట్లు బిర్లా పేర్కొన్నారు. ప్రధాని మోడీ.. సభా నేత అని, సంస్కృతీ సంప్రదాయాల ప్రకారంతో పాటు వ్యక్తిగతంగా.. పెద్దలను గౌరవించడం తన ఉద్దేశం అని, సమ ఉజ్జీలను సమానంగా చూస్తానని, అదే తాను నేర్చుకున్నట్లు బిర్లా తెలిపారు. చైర్‌లో ఉండి కూడా ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, పెద్దల ముందు తలవంచడం తన సంస్కృతి అని, అవసరం అయితే వారి పాదాలను తాక నున్నట్లు కూడా బిర్లా వెల్లడించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ సభలో స్పీకర్ కన్నా ఎవరూ పెద్ద కాదు అని, ఆయన ముందు అందరూ తల వంచాలన్నారు. నేను మీ ముందు తల వంచుతానని, యావత్ ప్రతిపక్షం కూడా అలాగే చేస్తుందని రాహుల్ పేర్కొన్నారు. స్పీకరే కస్టోడియన్ అని, ఆయన మాటే లోక్‌సభలో తుది అంశమన్నారు. లోక్‌సభ సభ్యులుగా తాము స్పీకర్ సేవలో ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మీరు ఏం చెప్పినా వింటామని, కానీ సభలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాహుల్ కోరారు. తొలుత రాహుల్ తన ప్రసంగంలో మాట్లాడుతూ శివుడి ఫొటోను చూపించారు. అయితే రూల్స్ ప్రకారం ఫొటోలను చూపించడం కుదరదు అని స్పీకర్ పేర్కొన్నారు.



సోమవారం పెనుమాక గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

# మీకు..నేనున్నాను

>> పాములు నాయక్ ఇంటికి వెళ్ళారు. పాములు నాయక్‌కు వృద్ధాప్య.ఆయన కుమార్తె ఇస్లావతి బాయికి వితంతు,భార్య సీతాబాయికి రాజధానిలో భూమిలేని పేదలకు ఇచ్చే పెన్షన్ లభిస్తుంది.వారు ముగ్గురు లబ్దిదారులకు స్వయంగా ఫించను అందజేసారు.లబ్దిదారుల కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు.వారి స్థితిగతులు తెలుసుకుని తీవ్రంగా చలించారు. నవారు మంచెంపైనే ఆయన కూర్చుని,వారిచ్చిన టీని ఎంతో ఆత్రతగా తాగారు. అయిదేళ్ళ మీరు ఎన్ని కష్టాలు అనుభవించారో,స్వయంగా చూస్తున్నానంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఇక మీకు సమస్యలుంవడవు., మీకు ఇల్లు నిర్మించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వారికి చెప్పారు.కొందరు పేదరికంలోనే పుట్టి అందులోనే చనిపోతున్నారు.వారి జీవితాలు మారాలన్నారు.దానికి ఏం చేయాలో అనే అంశంపై ఆలోచన చేస్తానన్నారు.పిల్లల్ని బాగా చదివిస్తే మీ జీవితాలు బాగుపడతాయన్నారు. ఇస్లావతి బాయి పిల్లలను చదువుకోవాలని చంద్రబాబు సూచించారు.వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.నేను మీ జీవితాల్లో వెలుగులు నింపడానికే ఉన్నానన్నారు.మీరు నాతో అన్ని విషయాలు చెప్పుకొండి,లోకేష్ ప్రజాదర్భర్‌లో అన్ని విషయాలు తెలియజేయండన్నారు.నేను సామాన్యగానే ఉంటాను.మీరు నన్ను కలుసుకోవచ్చు.తనతో ఉన్న అధికారులతో ఆయన ఎస్టీ కాలనీ వెంటనే అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇక కూటమి ప్రభుత్వం ఫించన్ల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదన్న ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది.తొలి రోజే 100శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు కార్యచరణ పూర్తి చేసారు. మొదటి రోజే 100శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఒక్కో సచివాలయ ఉద్యోగి 50 మంది పింఛనుదారులను కేటాయించారు.కొన్ని చోట్ల అంగన్‌వాడీ, ఆశా సిబ్బందిని వినియోగిస్తున్నారు.తొలిరోజు ఎవ్వరైనా పెన్షన్ తీసుకోక పోతేవారు రెండవ రోజు తీసుకునేలా ఏర్పాట్లు చేసింది.సీఎం చంద్రబాబు పెనుమాకకు పెన్షన్ల పంపిణీ చేసేందుకు స్వయంగా రావడం ఆ గ్రామస్తులను ఉత్సాహపరిచింది.వారు ఆయనతో ఎంతో సన్నిహితంగా మెసులుతూ తమ గోడు విన్పించుకున్నారు.సీఎం చంద్రబాబు వారితో చాలా సామాన్యంగా ఉంటూ,వారి మాటలు వింటూ ముందుకు సాగారు.సీఎం చంద్రబాబు రక్షణ సిబ్బంది ప్రజల విషయంలో చాలా సమన్వయంతో ,సమయస్ఫూర్తితో వ్యవహరించింది.

## పెన్షనర్ కాళ్లు కడిగిన మంత్రి రామానాయుడు

**ప్రభాతవార్త: పాలకొల్లు (నరసాపురం):**రాష్ట్ర జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పెన్షన్ల పంపిణీని తన నియోజకవర్గంలో నిజంగా పెద్ద పండుగలాగా జరిపారు. పాలకొల్లు నియోజక వర్గంలో అడివిపాలెం గ్రామంలో మహిళ పెన్సనర్ కాళ్ళుకడిగి ఆమెకు రూ.7వేలు పెన్సన్ అందజేసారు.పలువురు దివ్యాంగులకు ఆయన రూ.15వేలు పెన్సన్ పంపిణీ చేసారు పాలకొల్లు నియోజకవర్గంలో మొత్తం పెన్సన్ దారులకు పెన్సన్ పంపిణి చేయడం జరిగిందన్నారు.

ఎన్‌టిఆర్‌భరోసా పెన్సన్ క్రింద జిల్లాలో 2,32,885 మందికి రూ.97.69కోట్లు ఇంటింటికి వెళ్ళి ఇవ్వడం జరిగిందన్నారు.

# చరిత్రాత్మకం

>>సిఎం పాల్గొన్నారు. ఎస్టీవాడలోనే తిరిగి స్థానిక యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులు, ప్రజలతో సిఎం చంద్రబాబు ముచ్చటించారు.

**ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు:** 'మీ అందరి దయ, ఆశీస్సులతో 4వసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేశానని సిఎం చంద్రబాబు అన్నారు. టిడిపిని ఆదరించిన గ్రామంలో పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మంగళగిరిలో గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి చెందారని, అయినా పట్టువదలకుండా మళ్లీ ఇదే నియోజకవర్గంలో పట్టు సాదించి మీ అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. గాజువాక, భీమిలి తర్వాత భారీ మోజరిటీ వచ్చిన నియోజకవర్గం మంగళగిరి అని అన్నారు. మిమ్మలినన గౌరవించే బాధ్యత మాపై ఉందన్నారు తాను 10 ఎన్నికలు చూశానని, ఎపుడూ చూడని విజయం మాకు దక్కిందన్నారు. గత ఐదేళ్లలో ఇలా సంతోషంగా కూర్చుని మాట్లాడుకుంది ఒక్క రోజు కూడా లేదన్నారు. పోలీసులు ఎపుడు గోడ దూకివస్తారో, భయంకర వాతావరణంలో ప్రజలు, నాయకులు బతికారని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు ప్రజలే అని అన్నారు. ఐదేళ్లు అణచివేతకు గురయ్యారని అన్నారు. అలాంటి వేల మంది తనను కలవటానికి వస్తున్నారని అన్నారు. నాకు సమస్యలు చెప్పుకోవటానికి వస్తున్నారని అన్నారు. ప్రజలకు మాపై చాలా ఆశలు ఉన్నాయని తెలిపారు. కానీ అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవని అన్నారు. రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో అర్థం కావటం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే భయపడుతున్నారని చంద్రబాబు ప్రజలకు తెలిపారు. ఐదేళ్ల వికృత చేష్టలతో రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీశారన్నారు. గత సిఎం ఎక్కడికి వెళ్లినా పరదాలు కట్టుకుని వెళ్లారని, మురికి కాల్వ కూడా కనబడకుండా తెరలు కట్టారన్నారు. సమస్యలు దాస్తే దాగవని చెప్పారు.

# వడివడిగా అమరావతి

>>దుకు ప్రజా సహకారం ఎంతో అవసరం ఉందన్నారు.ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్ళలో వ్యూహత్మకంగా,వడి.వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి.భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవేరుస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి,ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది.గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్టుల అధికారుల,సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్ళ నీటిలో నానుతున్నాయి.ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి.ఈ అయిదేళ్ళఓ వీటిని పూర్తయేలా చూడాలన్నారు.ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు,గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్ళీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు.

సీఎం వస్తున్నాడంటే హడావిడి వద్దు, పరదాలు కట్టొద్దు అని సూచించారు.పరదాలు కడితే,కట్టిన అధికారికి సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు.షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నా,రాబోయేది చంద్రబాబు 4.0 పాలన, 95 సీబీఎన్ చూస్తారన్నారు.దానికి నేను సిద్ధంగా ఉన్నా ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నాను. ఇక స్పీడ్ పెంచాలన్నారు.ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని గుర్తు పెట్టుకోవాలన్నారు. నువ్వు కుడా అప్పట్లో కుర్రాడివి,నీకు కుడా ఐడియా లేదు.అప్పట్లో హైదారాబాద్ నుంచి బయలుదేరుతున్నామంటే రాష్ట్రం మొత్తం రెడ్ అలర్ట్‌గా ఉండేదన్నారు.ఇప్పుడు అంతలా ఉండదు,కానీ తప్పు చేస్తే మాత్రం ఎవర్నీ వదిలిపెట్టను. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరు దీన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు.సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ నడుమ సంభాషణ సరదా.,సరదాగా ప్రజలను నవ్విస్తూ సాగింది.నేను ముందే చెప్పాను, ఏపీలో ప్రజలకు పాలనా స్వేచ్ఛ ఉంటుందన్నారు.ఇందుకు మీకో విషయం చెబుతాను. పోలవరంపై మనంఒ శ్వేత పత్రం విడుదల చేసామన్నారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతుండగానే ఓ మహిళ ఆయనను ప్రశ్నించింది. పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసారు. పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేదని ఆమె ఆయనను అడిగింది,అందుకు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు గురించి ప్రజలంతా తెలుసుకోవా లన్నారు,చాలా మంచి ప్రశ్న వేసావన్నారు. ఓ దుర్మార్గుడు తన దుర్మార్గపు ఆలోచనలతో నిపుణులు చెప్పిన మాటలను పెడచెవిన పెట్టి పనిచేస్తే ఎలా ఉంటుందనే దానికి నిదర్శనంగా పోలవరం ప్రాజెక్టు మిగిలిపోయిందన్నారు.గత ప్రభుత్వం నిర్వాకరంతో ప్రాజెక్టుకు జరిగిన నష్టం ఇప్పటి వరకు రూ.70వేల కోట్లుగా నిపుణులు లెక్కించారని తెలిపారు.ఇది రూ. లక్షకోట్లు చేరినా ఆశ్చర్యం లేదన్నారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏం చేయాలో తమకే అర్థం కావడం లేదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏం చేయాలనే దానిపై అమెరికా,కెనడా ఇంజినీర్లును రప్పించి వారితో చర్చిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు కచ్చితంగా తమ ప్రభుత్వం నిర్మించి తీరుతుందన్నారు.

## నన్ను బహిష్కరించినందుకు భారీమూల్యం చెల్లించుకున్న బిజెపి

### టిఎంసి ఎంపి మహువా మొయిత్రా

**న్యూఢిల్లీ, జులై 1:** పార్లమెంటులోప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే అభియోగాలపై తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను గత లోక్‌సభలో బహిష్కరణకు గురయిన సంగతి తెలిసిందే. మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి సభలో ప్రవేశించిన ఆమె నాటి విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపిపై విరుచుకుపడ్డారు. తన గొంతును అణిచివేసినందుకు ఆపార్టీ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఎంపి మహువా మొయిత్రా సోమవారం స్పందించారు. గత లోక్‌సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, నా గళాన్ని అణిచివేసేందుకే అధికారపార్టీప్రయత్నించిందని, సభ్యత్వాన్ని రద్దుచేసి బహిష్కరణవేటు వేయించిందని కానీ ఒక ఎంపిని అణగదొక్కినందుకు బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందని వారికిప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు.ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన 63 మంది ఎంపిలను ప్రజలు ఇంటికి పంపించారని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంలో బిజెపికి స్పష్టమైన మెజార్టీలేదని మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థిత తలెత్తిందని ఎద్దేవాచేసారు. ఏదో ఒకరోజు సంకీర్ణ ప్రభుత్వం కూలిపోతుందని మహువా జోస్యం చెప్పారు. లోక్‌సభలోప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందానినుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్‌నుంచి యాక్సెస్ చేసారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎథిక్స్ కమిటీ మహువా మొయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదుచేసిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబే న్యాయవాది జై అనంత్ దెద్రాయ్‌ను కమిటీ విచారించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:01/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 469280
2nd Prize Rs.7000/- 73728
3rd Prize Rs.3500/-
20357 29609 33697 50922 56463
67028 70245 81052 93074 96461
4th Prize Rs.200/-
0667 1136 2028 2960 3430
3574 7578 8593 8625 9735
5th Prize Rs.100/-
0525 0829 1451 1780 5483
5574 5578 7089 7845 9106
6th Prize Rs.50/-
012 022 050 051 095
383 589 693 796 996

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 775291
2nd Prize Rs.7000/- 09030
3rd Prize Rs.3500/-
02183 28815 35249 46725 52746
86260 93213 95962 97519 98630
4th Prize Rs.200/-
0534 0553 4193 4583 4784
5680 7435 7604 8489 9863
5th Prize Rs.100/-
0777 1257 1659 1698 2168
5621 6611 6683 7308 9327
6th Prize Rs.50/-
068 161 380 522 530
639 882 909 953 984

DrawDate on:01/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 982643
2nd Prize Rs.7000/- 67321
3rd Prize Rs.3500/-
00571 01274 11802 19334 43726
45790 53631 64507 78994 89970
4th Prize Rs.200/-
0842 1917 2343 2571 5943
6583 7695 8560 9395 9595
5th Prize Rs.100/-
1003 1191 2068 2414 3120
3289 5635 7572 7957 8547
6th Prize Rs.50/-
035 305 335 380 456
465 484 687 852 897

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546608
2nd Prize Rs.7000/- 38420
3rd Prize Rs.3500/-
18693 20096 22893 33051 43161
45171 57599 58271 74846 80353
4th Prize Rs.200/-
0049 0365 0466 0760 1727
5054 6538 6898 7462 9274
5th Prize Rs.100/-
0141 0622 2059 5387 5892
7347 8190 8468 9223 9888
6th Prize Rs.50/-
136 140 303 376 379
469 501 653 912 935

DrawDate on:01/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 929203
2nd Prize Rs.7000/- 31581
3rd Prize Rs.3500/-
18411 31225 42814 53412 64166
64686 75641 86193 86530 97440
4th Prize Rs.200/-
1464 2117 2158 4232 4564
6065 6493 7327 7860 9332
5th Prize Rs.100/-
0386 0579 1101 2048 3071
4089 4249 5799 8401 9376
6th Prize Rs.50/-
037 074 176 270 278
488 492 640 700 987

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 139174
2nd Prize Rs.7000/- 74202
3rd Prize Rs.3500/-
17546 28707 39528 41533 52364
63233 74321 85231 85820 96821
4th Prize Rs.200/-
0535 0643 3037 3164 3304
4127 5031 5091 5897 6607
5th Prize Rs.100/-
3043 3432 3860 4149 4189
4810 5245 5550 6759 9760
6th Prize Rs.50/-
428 558 617 624 777
880 932 957 969 977

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:01/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 821783
2nd Prize Rs.1000000/- 177544
3rd Prize Rs.7000/- 58194
4th Prize Rs.3500/-
02254 20956 27392 63115 63582
70827 72445 77062 88835 96677
5th Prize Rs.200/-
1893 2004 3434 3870 4490
5620 6420 6545 7524 8905
6th Prize Rs.100/-
0035 0686 0911 2335 5022
7881 8371 9253 9295 9714
7th Prize Rs.50/-
000 060 162 275 314
501 688 841 939 988
8st Prize Rs.100000/- 821783
9st Prize Rs. 50000/- 21783
10st Prize Rs. 30000/- 1783
11st Prize Rs. 1000/- 783
12st Prize Rs. 100/- 83
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 119904
2nd Prize Rs.1000000/- 358897
3rd Prize Rs.7000/- 85194
4th Prize Rs.3500/-
04644 25645 40854 47879 63877
64365 70731 71005 77492 82087
5th Prize Rs.200/-
0379 1045 1049 1269 4622
5998 7440 7541 8869 9025
6th Prize Rs.100/-
1163 2022 3036 3445 3501
4670 7403 7849 8236 8665
7th Prize Rs.50/-
119 317 410 447 652
703 816 820 821 961
8st Prize Rs.100000/- 119904
9st Prize Rs. 50000/- 19904
10st Prize Rs. 30000/- 9904
11st Prize Rs. 1000/- 904
12st Prize Rs. 100/- 04
13st Prize Rs. 10/- 4

DrawDate on:01/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KB 233533
2nd Prize Rs.1000000/- 825615
3rd Prize Rs.7000/- 75841
4th Prize Rs.3500/-
06094 06333 08529 14676 16556
20120 25515 30722 92711 99209
5th Prize Rs.200/-
0121 0866 1063 1217 1352
2232 2308 3697 4137 4191
6th Prize Rs.100/-
0219 1836 2304 2632 4868
5437 6305 6361 6558 8581
7th Prize Rs.50/-
176 344 345 444 679
746 782 840 902 920
8st Prize Rs.100000/- 233533
9st Prize Rs. 50000/- 33533
10st Prize Rs. 30000/- 3533
11st Prize Rs. 1000/- 533
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TE 935800
2nd Prize Rs.1000000/- 273773
3rd Prize Rs.7000/- 63673
4th Prize Rs.3500/-
12158 16002 27552 43404 48975
52480 61503 66990 68343 76991
5th Prize Rs.200/-
1088 1846 2070 2554 3600
5423 5777 6399 8831 9416
6th Prize Rs.100/-
0431 0555 0781 0836 1068
1534 2501 4480 6453 9980
7th Prize Rs.50/-
047 181 260 279 283
303 505 752 802 971
8st Prize Rs.100000/- 935800
9st Prize Rs. 50000/- 35800
10st Prize Rs. 30000/- 5800
11st Prize Rs. 1000/- 800
12st Prize Rs. 100/- 00
13st Prize Rs. 10/- 0

DrawDate on:01/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 259194
2nd Prize Rs.1000000/- 762396
3rd Prize Rs.7000/- 42132
4th Prize Rs.3500/-
07117 09492 20915 29723 34399
42959 74450 76784 84701 84717
5th Prize Rs.200/-
0975 1812 3089 3090 3880
4133 4654 5168 6223 9705
6th Prize Rs.100/-
0103 1406 3699 4457 5774
6400 6826 7244 8581 9450
7th Prize Rs.50/-
035 186 334 355 514
625 636 724 891 944
8st Prize Rs.100000/- 259194
9st Prize Rs. 50000/- 59194
10st Prize Rs. 30000/- 9194
11st Prize Rs. 1000/- 194
12st Prize Rs. 100/- 94
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- CG 063818
2nd Prize Rs.1000000/- 653672
3rd Prize Rs.7000/- 45632
4th Prize Rs.3500/-
11232 31518 41848 55364 78800
79878 80671 82043 89492 98602
5th Prize Rs.200/-
0473 2017 4342 5094 6380
6819 7222 7751 8980 9267
6th Prize Rs.100/-
0130 0834 1012 1265 3660
6305 7735 7935 8596 9104
7th Prize Rs.50/-
328 335 407 568 631
752 861 891 911 961
8st Prize Rs.100000/- 063818
9st Prize Rs. 50000/- 63818
10st Prize Rs. 30000/- 3818
11st Prize Rs. 1000/- 818
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8



సోమవారం గొల్లప్రోలులో లబ్ధిదారులకు పెన్షన్లు అందచేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# 100% గ్రామాలకు రక్షితమంచినీరు అందిస్తాం

>> కోసం నియోజకవర్గానికి వచ్చాను. రక్షిత మంచినీరు, ఉపాధి అవకాశాలు, సాగునీటి కాలువల పూడిక తీతలు వంటివి చేసి ప్రజలకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష అన్నారు.

**'పంచాయతీరాజ్ వ్యవస్థను నాశనం చేశారు':** కీలకమైన పంచాయతీరాజ్ శాఖను తీసుకొని ఆ శాఖలో జరిగిన ముఖ్య విషయాలను అధికారులను అడిగి తెలుసుకుంటుంటే గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు బయటపడుతున్నాయి. పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో, ఎలా దారి మళ్లించారో కూడా అంతు పట్టడం లేదు. లోతుల్లోకి వెళ్లి సమీక్షిస్తుంటే అధికారులు చెబుతున్న విషయాలు విస్తుగొలిపేలా ఉంటున్నాయి. రాష్ట్రంలోని ఏ పరిశ్రమల నుంచి ఎంత మేర కాలుష్యం విడుదల అవుతుందనే ఆడిట్ లెక్కలు తీయిస్తున్నాం. పరిశ్రమల నిర్వాహకులే కాలుష్య నియంత్రణ చర్యలు అవలంభించేలా చేయాలి. అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో రూ.600 కోట్లు ఖర్చు పెట్టి రుషి కొండను తవ్వేసి మరీ రాజమహల్ కట్టారు. ఇప్పుడు అది ఎందుకు పనికి రాకుండా అయ్యింది. ఖర్చు పెట్టిన డబ్బంతా బూడిదలో పూసిన పన్నీరే అయ్యింది. విశాఖలో కట్టిన రాజ ప్రసాదం డబ్బుతో ఓ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది.ఇలాంటివి రాష్ట్రంలో ఎన్నో జరిగాయి. వాటిని తవ్వి బయటకు తీస్తుంటే విస్తుపోవడం మొదట మా వంతు అవుతుంటే తర్వాత ప్రజల వంతు అన్నట్లు ఉంది. భారతదేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని నిలపాలనేదే నా కోరిక. దీనికి పూర్తి స్థాయిలో పనిచేస్తాను. పరిశ్రమలు ఉపాధి కల్పన కోసం ఎన్‌ఆర్‌ఐలతోనూ మాట్లాడుతున్నాను.నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి ఫోకస్‌తో పని చేస్తానన్నారు. తాము నియమించిన వాలంటీర్లు లేకపోతే అసలు పింఛన్ల పంపిణీ అసాధ్యం అని గత ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పారు. అలాంటిది సోమవారం సాయంత్రం లోగా పింఛన్ల పంపిణీ అయి పోతుంది. అరకొర మిగిలితే రేపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. కూటమికి ఓటు వేసిన ప్రతీ ఒక్కరూ గర్వించేలా రాష్ట్రాన్ని తీర్చిదదిద్దాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ,పిఠాపురం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బిజెపి ఇంచార్జి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణి అతి పెద్ద విజయం

>> కు ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ ప్రక్రియ రాత్రి 8 గంటల వరకు రికార్డు స్థాయిలో పంపిణీ చేశామన్నారు. ఒకేరోజు 95శాతంకు పైగా పెన్షన్లు పంపిణీ జరగడం ఒక చరిత్రగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో 2.65 లక్షల మంది వాలంటీర్లు ఉన్నప్పటికీ ఒక్కరోజులో కేవలం 85శాతం మాత్రమే పంపిణీ ప్రక్రియ ఏనాడూ జరగలేదన్నారు. కేవలం 1.35లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో, కేవలం 12 గంటల వ్యవధిలో ఈ రికార్డ్ సాధించామన్నారు. ఒక సమర్థ నాయకత్వం, ఆదర్శవంతమైన నాయకుడు ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు ఎంత స్ఫూర్తిదాయకంగా పని చేస్తారు. దిగ్విజయంగా పూర్తి చేస్తారు అనడానికి సోమవారం జరిగిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ నిదర్శనమన్నారు. ఇంత చక్కగా పనిచేయగలిగిన వ్యవస్థ ఉన్నప్పటికీ కూడా ఏప్రిల్ మాసంలో ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయంగా బురద జల్లడం కోసం వాలంటీర్ లేకపోతే పెన్షన్లు పంపిణీ చేయడం అసాధ్యమన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది ప్రాణాలు పోవడానికి కారణం కూడా అయ్యారని ఆయన గుర్తు చేశారు. పెన్షన్లు పంపిణీ ప్రక్రియలో పాల్గొన్న సచివాలయ,ప్రభుత్వ ఉద్యోగులకు అభినందిస్తున్నామన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పండుగ వాతావరణంలో జరిగేందుకు కారణమైన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెలలో మొదటి రోజునే రూ.3000కు తోడు ఏప్రిల్,మే,జూన్ నెలకు సంబంధించిన బకాయిలతో కలిపి రూ.7000 లబ్దిదారులకు ఇంటి వద్దనే అందజేశామన్నారు.రాష్ట్రంలోని మొత్తం 65.18 లక్షల లబ్దిదారులకు 28 కేటగిరిలో దాదాపు రూ.4408 కోట్ల పెన్షన్ల పంపిణీకి గాను రికార్డు స్థాయిలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల గడువు తీసుకుందని, తమ కూటమి ప్రభుత్వం కేవలం 16 రోజుల్లో రూ.1000 పెన్షన్ పెచిందన్నారు. రూ.35లతో నందమూరి తారక రామారావు పెన్షన్ ప్రారంభిస్తే రూ.1000కి, రూ.2000కి తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. మళ్లీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 15 రోజుల్లో రూ.3000 నుంచి రూ.4000 వరకు పెంచిందన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అనేక విజయాలు సాధించబోతుందన్నారు.

## 4న హస్తినకు సిఎం

>> ఆర్థిక మంత్రికి ప్రాజెక్టుపై స్పష్టతను ఇచ్చి. విదేశీ నిపుణుల కమిటీ నివేదికను అనుసరించి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని కోరే అవకాశం ఉంది.ఇదే సందర్భంలో అమరావతి రాజధాని అభివృద్ధి అంశాన్ని ఆయన ప్రస్తావించే అవకాశం ఉంది.

# 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

>> తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు(రేవంత్‌రెడ్డి) చేస్తున్న విశేషమైన కృషికి నా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం, మీ నాయకత్వం తెలంగాణ ప్రగతికి,అభివృద్ధికి గణనీయంగా తోడ్పడుతున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తెలుగు మాట్లాడే రాష్ట్రాల సిఎంలుగా, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల సుస్థిరమైన పురోగతి,శ్రేయస్సు కోసం పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, పురోగతికి మన నిబద్ధత,సహకారం ఎంతో కీలకం కూడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దకాలం పూర్తియ్యింది. పునర్వ్యవస్థీకరణ చట్టం నుంచి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి చాలా చర్చలు జరిగాయి, అవన్నీ ఒక ఎత్తయితే, ఇప్పుడు జరగబోయే మన మీటింగ్ మరో ఎత్తు, రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం,పురోగతికి సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది' అని చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు. మరి చంద్రబాబు లేఖపై తెలంగాణ సర్కార్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేదీ ఆసక్తికరంగా మారింది,

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి ఉ.8.43
కృత్తిక తె.4.39
వర్జ్యం సా.5.03-6.36
దు.సా.ఉ.8.23-9.16,
2) రా.12.10-1.03
రాహుకాలం - సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు వేస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత పొందుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రగా వుంటుంది. శ్రమాధికంగా ఉంటుంది.

**సింహం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**ధనుస్సు:** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:**రుణ వత్తిడుల నుండి బయటపడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కుంభం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు అభివృద్ధి చెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్‌డే సందర్భంగా తన హృదయపూర్వక శుభాకాంక్షలనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన ట్వీట్‌లో ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళిపై విరుచుకుపడ్డప్పుడు డాక్టర్లుక చేసిన సేవలు విస్మరించలేనివి. మన దేశంలో దాదాపు 1600మంది వైద్యులు కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలి. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలి. అదే విధంగా రోగులు సైతం వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి, అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసుపత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయి. ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణులు విన్నవించారు. వైద్యులకు రక్షణ కల్పించాల్సిన అంశాన్ని, వైద్య వృత్తిలో ఉన్న వారికి రక్షణ ఇస్తున్న చట్టం అమలు విషయాన్ని రాష్ట్ర కేబినెట్ ముందుకు తీసుకువెళ్తాను.



# లోకేష్ ఇలాకాలో పింఛన్ల పండుగకు శ్రీకారం

### - లోకేష్, చంద్రబాబులకు పెనుమాక వాసుల ఆత్మీయ స్వాగతం

**మంగళగిరి,జులై 1,ప్రభాతవార్త:** యువనేత నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో సోమవారం ఉదయం పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వా,తాతల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... 3నెలల ఏరియర్స్ కలిపి రూ.7వేలు పంపిణీ చేశారు. రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్ ఇలాకాలో పెంచిన పెన్షన్ల అందజేత కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడంతో ఇక్కడి అవ్వా,తాతల్లో ఆనందం వెలి ్లవిరిసింది. పెనుమాక కూడలి నుంచి నేతలిద్దరూ కాలినడకన గ్రామస్తులందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ పాములు నాయక్ ఇంటివద్దకు చేరుకున్నారు. పెనుమాక ఎస్టీ కాలనీకి చెందిన పాములు నాయక్‌కు వృద్ధాప్య పెన్ ్షన్, ఆయన కుమార్తెకు వితంతు పెన్షన్‌ను మంత్రి లోకేష్ సమక్షంలో చంద్రబాబు అందజేశారు. ఈ సందర్భంగా పాములు నాయక్ కుటుంబ సభ్యులు తమకు ఇల్లులేదని చెప్పగా, అక్కడికక్కడే ముఖ్యమంత్రి ఇంటి మంజూరు పత్రం అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా నాయక్ కుటుంబ సభ్యులు ఇచ్చిన తేనీరు సేవించిన ముఖ ్యమంత్రి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ 1985లో మంగళగిరిలో గెలిచింది. ఆ తర్వాత గెలవలేదు,..2019లో 5350ఓట్లతో నేను ఓడిపోయాను, అయినా నియోజకవర్గాన్ని వీడకుండా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మంగళగిరి ప్రజలకు అండగా నిలిచానన్నారు. అందువల్లే తనను ఇక్కడి ప్రజలు రికార్డుస్థాయి మెజార్టీతో గెలిపించారన్నారు. మీ సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. అనంతరం యువనేత లోకేష్ స్థానికులను కలిసి వినతులు స్వీకరించి ఫోటోలు దిగారు. స్థానికంగా ఓ మహిళ నడుపుతున్న షాపుకు వెళ్ళి లోకేష్ పెన్ కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివ్యాంగుడు ముకేష్ రాజధాని నిర్మాణానికి రూ.10వేల సాయాన్ని అందజేశారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత

### - ఆకస్మిక తనిఖీల్లో పొరబాట్లు గుర్తిస్తే చర్యలు :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రత పాటించడంలో ప్రపంచంలోనే స్వచ్ఛతిరుమల అవార్డు అందుకున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆరోగ్యవిభాగం అదే స్ఫూర్తితో మరింత పటిష్టంగా పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే భక్తుల్లో సంస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఆరోగ్యవిభాగం బలోపేతం చేయడానికి అన్ని అవసరాలను యాజమాన్యం చూసుకుంటుందన్నారు. అయితే యావత్తు సిబ్బంది పరిసరాల పరిశుభ్రత విషయంలో ,యాత్రికుల రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో సమర్ధవంతంగా పనిచేయాలని, పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, ఎప్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ 2జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ ఆరోగ్యం హరికృష్ణ, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవితో కలిసి ఆయన సమీక్షించారు. తిరుమలలో ప్రాంతాల వారీగా, షిఫ్టుల వారీగా అవసరమైన కార్మికుల జాబితా,

అంచనా వేసి సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఇఒ శ్యామలరావు ఆదే శించారు. భక్తుల క్యూలు విస్తరించిన ప్రాంతాల్లో సిబ్బంది లేకపోవడం వల్లపారిశుధ్య పనితీరులో లోపం ఉందని గుర్తించారు.

దీన్ని అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## యేడాదిలో ఒక్కసారైనా విశేషపూజ జరిపించాలి

### -పురాతన సంప్రదాయాలు పరిరక్షించాలి -వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించాలి : టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పురాతన సంప్రదాయాలు పరిరక్షించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆలయ అర్చకులు, వైఖానస ఆగమ పండితులకు సూచించారు. ఆచారాలకు విఘాతం కలగకుండా చూసుకోవడంలో తమ పాత్రను ఇఒకు వివరించారు. ప్రతిసోమవారం స్వామి వారికి నిర్వహించే ఆర్జితసేవ విశేషసేవ కనీసం సంవత్సరంలో ఒకసారైనా నిర్వహించాలని ఇఒను కోరారు. తిరుమల ఆలయంతోబాటు టిటిడి ఆలయాల్లో వైకానస ఆగమాలను పరిరక్షణ, నిత్యకైంకర్యాలు, సంప్రదాయాలు అమలుచేయడంపై సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, శ్రీనివాసదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు, ఆగమసలహాదారులు మోహనరంగాచార్యులు, సీతారామాచార్యులు, రామకృష్ణదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులుతోకలసి ఆలయంలో నిత్య కైంకర్యాలు, సేవలపై ఇఒ సుదీర్ఘంగా చర్చించారు.

# ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన తరువాతే టిటిడి ధర్మకర్తలమండలి కూర్పు!

### - ఛైర్మన్ పదవికోసం ఆశావహులు చూపు

**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి, రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులతో సమాన హోదా కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి ఛైర్మన్ పదవి కోసం పలువురు ఆశావహులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే పలువురి పేర్లు వినిపిస్తున్నా ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మదిలో ఎవరికి స్థానం ఉందనేది మాత్రం బేరీజు వేయలేకపోతున్నారు. ఈ దఫా టిటిడి బోర్డును పూర్తిగా ఆధ్యాత్మిక,సేవాభావం కలిగిన వ్యక్తులకే కట్టబెట్టి, పూర్తిగా స్వామివారి ఖ్యాతిని ఆధ్యాత్మిక, ధార్మిక రీతిలో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రబాబునాయుడు కూడా టిటిడి బోర్డులో రాజకీయనేతలకు గాకుండా పూర్తిగా సేవాభావం, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికే ఇవ్వాలనేది ఆలోచన. గతంలో 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో టిటిడి బోర్డు ఛైర్మన్‌లుగా తిరుపతి,కడపజిల్లా వాసులకు అప్పగించారు. అయితే వారిద్దరూ పూర్తిస్థాయిలో భక్తులకు సేవలందించినా, పార్టీ ఉనికిని చాటుకోలేకపోయారు. దీంతో ఈ సారి ఆధ్యాత్మిక చింతన ఉన్న వ్యక్తులకే కట్టబెట్టాలనే ఆలోచనలో ఉన్నారనేది తెలుస్తోంది. గత ప్రభుత్వానికంటే భిన్నంగా ఇప్పుడు భక్తివాతావరణంతో బోర్డును ఏర్పాటు చేయనున్నారు. టిటిడి ఛైర్మన్ పదవికోసం మురళీమోహన్, రాఘవేంద్రరావు, అశ్వనీదత్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నా ఖరారుకాలేదు. ఇంకా బోర్డులో సభ్యులుగా 17మంది వరకు అదృష్టం ఎవరిని వరిస్తుందోననేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక తోబాటు మహారాష్ట్ర, ఢిల్లీకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలకు అవకాశం ఉంటుంది. ఈ సారి రాష్ట్రంలోనూ టిడిపి, జనేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆ పార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించనున్నారు. 4వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో టిటిడి బోర్డు కూర్పుపై కూడా చర్చజరిపే అవకాశంఉంది. ఇక స్థానిక కోటాలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్(తుడ)కు సభ్యుడుగా స్థానం దక్కనుంది. రాజ్యాంగహోదాలోని ప్రముఖులతో సమానంగా టిటిడి బోర్డు ఛైర్మన్ పదవి ఉంటుంది.

## ఎపికి చెందిన ముగ్గురు జవాన్లు మృతికి మంత్రి లోకేష్ సంతాపం

**అమరావతి. జులై 1, ప్రభాతవార్త ప్రతినిధి:** లద్దాఖ్ ప్రామంలో సాదరబోయిన నాగరాజు, సుభానా ఖాన్, ఎం.ఆర్కేరెడినడ మృతిచెందటం బాధాకరమని రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతిని చేకూరాలని , వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేష్ ప్రకటన చేశారు. మృతుల కుటుంబ సభ్యులు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేష్ తెలిపారు.

## రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితం చేస్తాం: బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు



**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. అన్ని జిల్లాల జాయింట్ యెక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రంలో అన్ని శాఖల విభాగాల సమన్వయం భాగస్వామ్యంతో ఈ కార్యచరణ చేపడతామన్నారు. జాతీయ బాలల హక్కు కమిషన్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వారు సంయుక్తంగా డిల్లి విజ్ఞాన భవన్‌లో బాలలు మత్తు పదార్థాలు,మారక ద్రవ్యాలు గురించి సదస్సు నిర్వహించింది. ఈ విషయాలను బాలల హక్కుల కమీషన్ ఛైర్మన్ కేసలి సోమవారం మీడియాకు తెలిపారు. నియంత్రణ చర్యలు గురించి మన దేశానికి సంబంధించిన అన్ని రాష్ట్రాల కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి బాలలుతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలగు బాలల హక్కుల కమిషన్ పోలీసు శాఖ విద్యా శాఖ ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయత్‌రాజ్ మున్సిపల్ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆరోగ్య శాఖ మొదలగు శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల రక్షణ సంరక్షణ భద్రత విషయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో ఆయా రాష్ట్రానికి చెందిన ఒక జిల్లా కలెక్టర్‌ను ఎంపిక చేసి పురస్కారాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో డ్రగ్స నియంత్రణ కోసము చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాలల హక్కుల కమిషన్ వివరించినట్లు తెలిపారు. మెడికల్ షాప్స్. మద్యం షాపులతో తప్పని సరిగా సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో చర్యలు తీసుకుంటున్నారని,

ఇప్పటికే కొంతమంది రాష్ట్ర మంత్రులతో కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసము మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు, రీ ఎడిక్షన్ కేంద్రాలను ఏర్పాటుతో పాటు పాఠశాలలు, కళాశాలలు పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది.

## పలువురు పోలీస్ ఉన్నతాధికారులు మాతృశాఖకు బదిలీ

**విజయవాడ,జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణ పరిపాలనా శాఖలో భాగంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను వారి మాతృ శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ విజిలెన్స్,ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేసారు. తిరుపతిలో రీజనల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె, ఈశ్వర్‌రెడ్డిని మంగళగిరిలో డీజీపీ కార్యాల యానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. కర్నూలు రీజినల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ ఎన్. పూజితకు కడప, అనంతపురం జిల్లాల అదనపు బాధ్యతల తప్పించమే కాకుండా,డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలనని స్పష్టం చేసారు.

# జూన్‌నెలలోనూ వందకోట్లుదాటిన వెంకన్న హుండీ ఆదాయం !

## - రూ.113.65కోట్లు కానుకలు

**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా ఆరవనెల జూన్‌మాసంలోనూ హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డు చేకూరింది. దాదాపు 113.65కోట్ల రూపాయల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది. జూన్‌నెలకు సంబంధించి గత 30రోజుల హుండీ ఆదాయం వందకోటు ్లదాటడం విశేషం. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా గతనెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే జూన్18వతేదీ హుండీ ద్వారా 5.41కోట్లు రూపాయలు, 25వతేదీ 4.46కోట్లు రూపాయలు, 27న 4.38కోట్లు, 20న 4.23కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3.70కోట్ల రూపాయల పైగానే ఆదాయం చేకూరడంతో 30రోజులకు సంబంధించి 113.65కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయ కుడు ,కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి వార్షిక బడ్జెట్‌లో కూడా అధికంగా హుండీ ఆదాయంపైనే ఆధారపడి రూపొందిస్తారు. ఏటా 5వేల కోట్ల రూపాయల పైగానే అంచనా వేసే వార్షికబడ్జెట్ లో 1,600 కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా నమోదవుతుంది. జూన్‌నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 22.18లక్షల మంది వరకు చేరింది. జూన్ 2వతేదీ 83,740మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 15న 82,886మందికి, 23న 81,455 మందికి, జూన్ 30న 80,404 మంది, 19వతేదీ 79,584మంది,9న 81,744 మంది, 8న 79,398మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 75వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేయించారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు సిఎం చంద్రబాబు నాయుడు నివాళి

**విజయవాడ,జులై1.ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. లద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొట్టుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ప్రకటించారు. లద్దాఖ్‌లో నది దాటే ప్రయత్నంలో సైనికులు చనిపోయారన్న ఘటన తనను కలచివేసిందన్నారు. లద్దాఖ్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు జవాన్లు మృతి పట్ల మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. జవాన్ల కుటుంబాలకు మనో ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు.

**జవాన్ల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహా రం ఇవ్వాలి:మాజీ సిఎం జగన్**

ద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొట్టుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల మాజీ సీఎం వైఎస్ జగన్"ఎక్స్"తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు. ఈ ఘటన తనను ఎంతగానో బాధించిందన్నారు. జవాన్ల కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. వారి కుటుంబ సభ్యులకు ఉపాధి, ఉద్యోగం, విద్యా. వైద్యసహకారాలు అందివ్వాలన్నారు.

## ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్ రాజీనామా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై 1,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సోమవారం తన పదవికి రాజీనామా చేసి ఆ లేఖను ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ ్యకోలేకు అందజేశారు. వైస్ చాన్సలర్ తన విధులకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేశారు. విశ్వవిద్యాలయానికి ఏ ప్లస్ గ్రేడ్ తెచ్చేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఉందని అకడమిక్‌గా విశ్వవిద్యాలయం మరో మెట్టుకు ఎదిగేలా చేయాలన్నారు. విశ్వవిద్యాలయానికి సెంట్రల్ యూనివర్సిటీ స్థాయిని కల్పిస్తే విస్తృత అభివృద్ధి సాధ్యమవుతుందని, రాజధానిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ప్రత్యేకత ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆయన తన చాంబర్ నుంచి ఇంగ్లీష్ విభాగానికి వెళ్ళారు.



**- రెక్టార్ రాజీనామా:** ఏఎన్యూ రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి తన పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలేకు అందజేశారు. సోమవారం ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలే మాట్లాడుతూ గౌరవ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి రాజీనామా లేఖలను ఉన్నతవిద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి పంపినట్లు పేర్కొన్నారు.


**- పదవుల నుంచి రిలీవ్ కోరిన అధికారులు:** విశ్వవిద్యాలయంలో పాలనాపరమైన పదవులు నుంచి తమను రిలీవ్ చేయాలని కోరుతూ వర్సిటీలోని డైరెక్టర్లు, కోఆర్డినేటర్‌లు మూకుమ్మడిగా తమ రిలీవింగ్ ఆర్డర్లను సోమవారం ఉదయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజ

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో జూన్‌లో ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించిన పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఓపెన్ టెన్త్ పరీక్షలు 15,058 మంది రాయగా 9,531(63. 30శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ పరీక్షలకు 27,279 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 18,842(69.07శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ విడుదల చేసినట్లు ఏపీ సార్వత్రిక విద్యాపీఠం అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌లో చూసి తెలుసుకోవచ్చని అధికారులు సూచిం చారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మానవ వనరుల మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# బిసి కులగణన చేపట్టి.. 34శాతం రిజర్వేషన్ కొనసాగించాలి

### - బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

**అమరావతి, జులై 1, ప్రభావార్త ప్రతినిధి:** దేశంలో గత 75 ఏళ్లుగా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బిసిలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదని, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. సోమవారం గుంటూరులోని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం వివిధ రంగాల్లో వాటా ఇవ్వాలన్నారు. కానీ 70 సంవత్సరాలు గడిచినా వాటా ఇవ్వటం లేదన్నారు. బిసిలంటే ఉత్పత్తి కులాలని దేశ సంపదను సృష్టిస్తారని అన్నారు. కానీ సంపద అనుభవించే హక్కు లేదన్నారు. అవకాశం లేదన్నారు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారని అన్నారు. కానీ బడ్జెట్లుఓ కనీస వాటా లేదన్నారు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారని, కానీ అధికారులు బిసిలకు వాటా ఇవ్వటం లేదన్నారు. ఈ దేశంలో బిసిలకు ఇలా అన్యాయం జరుగుతోందన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం అని అన్నికులాలకు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అపుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుందన్నారు. అందుకోసం బిసిలకు రావల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలని పేర్కొన్నారు. బిసిలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు-వాటా కల్పిం చాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56శాతం జనాభా ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో 14శాతం , ఉద్యోగ రంగంలో 9శాతం, పారిశ్రామిక రంగంలో ఒకశాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో 5శాతం ప్రాతినిధ్యం లేదంటే బిసిలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలసిన ఆవశ్యకతను తెలుపుతోందన్నారు.

## స్టాప్ డయేరియా రెండో దశ కార్యక్రమం ప్రారంభం

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం స్టాప్ డయేరియా రెండో దశ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇవి రెండు నెలల పాటు జరుగుతాయి.,అంటే నేటి నుంచి ఆగస్టు 31వరకు వీటిని నిర్వహిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ తెలిపింది. దీనిపై అన్ని స్థాయిల ఆసుపత్రులతో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రాణాంతకంగా మారుతున్న అతిసారాన్ని నిరోధించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్టాప్ డయేరియా పేరుతో ప్రచార కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో భాగంగా పిల్లలకు రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు 14 రోజులకు సరిపడా జింక్ మాత్రలు ఇస్తారు. అతిసారం నివారణపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమాలు చేపడతారు.

# ప్రజల మనసుల్లో నిలిచేలా పనిచేస్తాం: మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జులై 1 ప్రభాతవార్త** ప్రజల మనసుల్లో నిలిచేలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 8వ వార్డు పాతపేట ఆంజినేయస్వామి ఆలయం, అద్ధం కమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లబ్ధిదారులు, పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్‌లతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్‌ను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి పంపిణీ చేశారు. తొలుత మంత్రి పయ్యావుల తన స్వగ్రామం పెద్ద కౌకుంట్లలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ఉరవకొండకు చేరుకొని ఉదయం మొదలు మధ్యాన్నం వరకు పట్టణంలోని ప్రతివార్డులో లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లా డుతూ పండుగ వాతా వరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుంచే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. వాడవాడలా సమాజ హితం కోరే నాయకులు, అధికార యంత్రాంగం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకొంటున్నారన్నారు. గత ప్రభుత్వం దశలవారిగా పెంచి 3,000 చేసిన పింఛన్‌ను మన ప్రభుత్వం 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయితో కలిపి 7,000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు జరిగిన నష్టం కన్నా గత ఐదేళ్ళలో జరిగిన నష్టం చాలా ఎక్కువన్నారు.



ఉరవకొండలోని పాతపేటలో వృద్ధులకు పింఛన్ నగదును అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అనంతపురం నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ తదితరులు

వార్త

పనిచేసే తత్త్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

-హెన్రీఫోర్ట్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధివిధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనల్లో చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారిపోతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేకవ్యాధులకు లోనవుతున్నారు.మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్య మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలం వస్తుందంటే కాలుష్య రక్కసి విసురుతున్న పంజాకు వారూవీరు అని తేడాలేకుండాఅందరూ చిక్కుకుపోతున్నారు. ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో యేటా వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ సందర్భంగా విధిస్తున్న నిబంధనలను కొందరు పాటించకపోవడంతో పరిస్థితి ప్రతియేడాది పరాకాష్టకు చేరుకుంటున్నది. దాదాపు పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు వస్తున్నాయంటే ఏస్థాయికి చేరిందో ఊహించుకోవచ్చు. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుందనే వార్తలు అందుతున్నాయి.ముఖ్యంగా కోల్‌కతా,ముంబాయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తున్నది.ఢిల్లీ పొరుగునున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనేవార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరు మెట్రోనగరాలు ముంబాయి, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీల్లో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలినాణ్యత,వాతావరణ మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన సర్వేలో వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు వెల్లడి కాగా మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి,వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాలనుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి.మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడ విస్తరించిపోతున్నాయి.కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. 2019లో భారత్ ఎంపికచేసిన 102నగరాల్లో ధూళికణాల ముప్పును ఇరవై నుండి ముప్పైశాతం మేర తగ్గించడానికి జాతీయ వాయు సూచికార్యక్రమం ఆరంభించారు.ఆ తర్వాత అదిక్రమేపీ 30నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభైశాతం దాకానియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయలకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్ద మార్పు రాలేదు. అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా పాలకులు తీసుకున్నచర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు ఎన్నో దేశాలు ఫుల్‌స్టాప్ పెట్టించాయి.అడవులసంరక్షణకుప్రత్యేక దృష్టి సారించి పర్యావరణాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలను ఆయాదేశాలు తీసుకుంటూపురోగాభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యంచేస్తూ మోతాదుకు మించినపొగను వదులుతున్న వాహనాలు కోట్లసంఖ్యలో ఉండొచ్చు.వాటినినియంత్రించేందుకు ఎన్నోచట్టాలుతీసుకువచ్చారు.మరెన్నో నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్‌దుమ్ము ధూళి పెరుగుతున్నది. పెట్రోల్, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా కాలుష్యాన్ని మరింతపెంచుతున్నది. ఈకల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువులవల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పరిశోధన శాస్త్రజ్ఞులు చేసినఅధ్యయనంలో 132 దేశాలకంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడైంది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది.ప్రధానంగా భావితరం బాలికలబతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతున్నది. పక్షవాతం, ఊపిరితిత్తుల కేన్సర్‌కు ఈకాలుష్యమే మూలమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలు ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలి.

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



తిరుక్కురళ్

# ప్రజావాక్కు



### సినిమా టిక్కెట్ ధరలు చుక్కల్లో..

సామాన్యుడు టిక్కెట్‌కొని సినిమాచూసే రోజులు ఎప్పుడో పోయాయి. ఇటీవల కొత్త సినిమాలు విడుదలైతే టిక్కెట్ల రేట్లు భారీగా పెంచడం సరైన పద్ధతి కాదు. చిన్న హాల్స్ నుండి పెద్ద హాల్స్ వరకూ అన్ని చోట్లా ధరలు పెరగడం వలన ప్రేక్షకుడి జేబుకు చిల్లుపడుతుంది. దీనికితోడూ పార్కింగ్‌గేట్లు, క్యాంటీన్‌లో కూల్‌డ్రింక్స్ తిను బండారాలపై అధికధరలు.మరోపక్క బ్లాక్‌టిక్కెట్స్ జోరుగా అమ్మకాలు ఇవ్వన్నీ కలగలసి పేద, మధ్య తరగతి ప్రేక్షకుడికి వినోదాన్ని దూరంచేస్తాయి.కావునా ప్రభుత్వం తక్షణం వీటిపై తీవ్రంగా స్పందించాలి. టిక్కెట్ ధరలు తగ్గించాలి. థియేటర్లో శుభ్రత సదుపాయాలు ఫైర్‌సేఫ్టీపై దృష్టి పెట్టాలి. క్యాంటీన్లో ధరలను ఎంఆర్పి ధరలకే అమ్మాలి.

-శ్రేష్టి శేషగిరి, సికింద్రాబాద్

### హోటళ్లలో లోపించిన పరిశుభ్రత

చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు,ఇతరత్రా ప్రైవేటు ఉద్యోగాలు చేసే దంపతులు వంటకు సమయం వెచ్చించలేకపోతున్నారు.నాన్ వెజిటేరియన్ కాకుండా వెజిటేరియన్ వంటలు కూడా రకరకాల పద్ధతుల్లో మనకు తెలియని పేర్లతో, కల్తీ పొడర్లతో తయారై నాణ్యతలేని మసాలా వంటకాల తాత్కాలికరుచికి అలవాటుపడి అపరిశుభ్రాన్నికడుపులో నింపుతున్నారు.ఇటీవల తెలంగాణాలో60కిపైగా పెద్ద హోటళ్లలో ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేసినప్పుడు కుళ్లబెట్టిన మాంసాలు, పాడైపోయినగుడ్లు, బూజుపట్టిన, పుచ్చిపోయిన కూరగాయలవంటలు వండుతున్నట్లు గమనించారు. ఫుడ్‌సేఫ్టీపై అధికారుల తనిఖీలు,ఫైన్‌లు,శిక్షలు ఇవన్నీ చట్టాల్లోని లొసుగులతో చూసిచూడనట్లుపోతే అలసత్వంతో కఠిన శిక్షలు కరవైతే ప్రజలకు బతుకు భారమవుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గట్టి చర్యలు చేపట్టాలి

ప్రపంచవ్యాప్తంగా అనేకనగరాలు,పట్టణాలుకాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. మానవ చర్యలవల్ల వాయుకాలుష్యం అంతకంతకు పెచ్చుమీరుతున్నది. ఒక్క వాయు కాలుష్యం కారణంగానే యేటాసుమారు 67లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ హెచ్చరించింది.ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ కోసం ప్రభుత్వాలు, వ్యవస్థలు, ప్రజలు చురుగ్గా కృషి చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సీరియల్ నంబర్ ముద్రించాలి

రేషన్ కార్డులపై సీరియల్ నెంబర్ ముద్రించాలి. ప్రతి నెలా రేషన్‌కార్డుదారులసెల్‌నెంబర్‌కు ఫలానానెంబర్ నుండి ఫలానా నెంబర్ వరకు ఈ తేదీలో రేషన్ ఇవ్వబడును అని ప్రతిరేషన్ డీలర్‌నుండివారి కార్డుదారులకు ఎస్‌ఎమ్‌ఎస్‌ల ద్వారా తెలియచేయడం వలన ఆయా తేదీలలో కార్డుదారులకు సులభంగా రేషన్ తీసుకోగలరు. పై పద్ధతులు ద్వారా రద్దీని తగ్గించవచ్చు. టెక్నాలజీని ఇందుకు ఉపయోగించుకోవడం వలన, పేదలు రేషన్‌కార్డుదారులు, ఆయా తేదీలలో సులభంగా రేషన్ పొందగలరు.వ్యాన్‌ల ద్వారా రోడ్లపై రేషన్ ఇవ్వడం అంటే ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లే అవుతుంది. వ్యక్తిగత గోప్యత అనే ఆర్టికల్ గురించి తెలుసుకోకుండా గత ప్రభుత్వం వ్యాన్‌ల ద్వారా రోడ్లలోరేషన్‌డెలివరీ ఇచ్చిప్రజల మనోభావాలను ఇబ్బంది పెట్టారు.

-అలహరి వెంకటేష్, ఆంధ్రప్రదేశ్

### నీటి ఒప్పందం శాంతియుతంగా జరగాలి

తీస్తానీటిఒప్పందం అనేదిశాంతియుతంగా జరగాలి.8.5 శాతం జనాభాకు ప్రధాన నీటి వనరుగా 14.5శాతం పంటలకు ప్రధాన జీవి గంజిగా ఉన్న ఈ నది నీటిని ఉమ్మడిగా పంచుకోవాలి అనిబంగ్లాదేశ్ అనుకోవడంలో ఎటువంటితప్పులేదు. మరోవైపు ఈ నీటిని పంచుకోవడం వలన ఉత్తరబెంగాల్ తీవ్రంగా నష్టపోతోందిఅని మమతచేస్తున్న వాదనలను సమగ్రంగా పరిశీలించవలసిన బాధ్యత ఉంది. 83 శాతం నది భారత్‌లోనే ప్రవహిస్తున్నప్పుడు సిక్కింలో150కిమీ.పశ్చిమ బెంగాల్‌లో123 కి.మీ ప్రవహిస్తున్నా నది నీటినివదులుకోవాలి అని ఏదేశం అనుకోదు. సిక్కింలోను, పశ్చిమబెంగాల్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టుసహజ పరికరాలకు లేదా ప్రకృతికి విఘాతం కలుగకుండా చూసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### పరీక్షల్లో తప్పిదాలు

ఈ యేడాది జరిగిన నీట్ 24 ర్యాంకులు వెలువడిన తర్వాత బయటపడిన దారుణ అక్రమాలు, ఉన్నత చదువుల వ్యాపారంలో పేపర్‌నీ సినిమాటిక్కెట్ బ్లాక్‌లో తీసుకున్నట్లు, తద్వారా వైద్యుడుగా మారడమే అభ్యర్థుల కోర్కెఅయితే, వారు భవిష్యత్తులో రోగుల ప్రాణాలు గాలిలో వదలరు అని భావించడం ఎంత మాత్రం నిజం. ఎంతో ప్రతిభతో ఉన్నత ర్యాంక్ వచ్చిన వ్యక్తులే పటిష్టమైన రోగ నిర్ధారణ చేయడం ఎంతో కష్టం. శిక్షపడడం జరిగినా, లేక తప్పించుకున్నా అది యావత్తు దేశానికి చేసిన అన్యాయం ఆనక తప్పదు.

-బొల్లోజు హేమకుమారి, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆస్పత్రుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత దక్కేనా?

**ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి వాటి పటిష్టమైన నిర్వహణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి ప్రభుత్వమైనా కనీసం ప్రధాన బాధ్యతగా తీసుకొని వేలాదిమంది పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు కొత్త భవనాలు నిర్మించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే టీమ్స్‌ను పునరుద్ధరించడంతోపాటు గత ప్రభుత్వం ప్రకటించిన మూడు పెద్ద ఆస్పత్రుల నిర్మాణానికి కూడా కార్యాచరణ ప్రకటించి, సకాలంలో ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత నేటి కొత్త ప్రభుత్వంపైన ఉంది.**

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

ఉస్మానియా, గాంధీలు తెలంగాణకే తలమానికం. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈవైద్యఆస్పత్రులు సమస్యల నిలయంగా నేడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం సహకారం అయిన తర్వాత వైద్యానికి పెద్దపీట వేస్తారని పేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారు. గాంధీ ఆస్పత్రికి సుమారు 170 సంవత్సరాల ఘనమైన చరిత్రఉంది. ఇది తెలంగాణలో రెండవ పురాతనమైన ఆస్పత్రి. భారతదేశంలో ఏడవ పురాతనమైన ఆస్పత్రిగా చరిత్ర కలిగిన దావకాన. నాణ్యమైన వైద్యాన్ని ప్రతిరోజూ వందల మందికి వందేళ్లకుపైగా అందిస్తూ వస్తున్న ఘన చరిత్ర కలిగిన గాంధీ ఆస్పత్రి. ఇది తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్‌ల వైద్య, ఆరోగ్య అవసరాలను కూడా తీరుస్తోంది. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2022-23 స్టేట్ ఫైనాన్స్ ఆడిట్ నివేదిక ప్రకారం ఆరోగ్యరంగ వ్యయంలో తెలంగాణ నిరంతరం వెనుకబడిఉంది.రాష్ట్రమొత్తం వ్యయంలో నాలుగుశాతం మాత్రమే ఉంది. 2017-18లో మిగతా రాష్ట్రాల్లో ఆరోగ్యానికి సగటు కేటాయింపులు 5.09 శాతం కాగా తెలంగాణలో 4.59 శాతం మాత్రమే కేటాయించింది. 2021-22లో సైతం మిగతా రాష్ట్రాలు ఆరోగ్యానికి 6.2 శాతం కేటాయించగా, తెలంగాణ కేవలం 4.19 శాతం మాత్రమే కేటాయించింది. తెలంగాణలో ఏర్పడిన కొత్త రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ బడ్జెట్ కేటాయింపులు గత యేడాదితో పోలిస్తే తగ్గించింది. ఈ సంవత్సరం బడ్జెట్ రూ.11,500కోట్లు కాగా, 2023-24 బడ్జెట్ రూ.12,161 కోట్లు కేటాయించడం జరిగింది.గత సంవత్సరంతో పోలిస్తే రూ.661 కోట్లు తగ్గింది. గత వందేళ్ల కాలంలో హైదరాబాద్ నలుమూలలో నాలుగు వెయ్యిపడకల హాస్పిటల్స్ నిర్మిస్తున్నామని ప్రకటించి గొప్పగా శంకుస్థాపనలు చేసినప్పటికీ వాటిని పూర్తి చేయకుండా వదిలేయడం వారికి ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యమే ప్రాథమిక అవసరం. అత్యంత ప్రాధాన్యతతో చేయవలసిన అవసరం ఉండే కానీ నిర్లక్ష్యంతో కాలం వృధా చేస్తూ వాటిని పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ఎల్బీనగర్ గడ్డిఅన్నారంలో 21 ఎకరాల స్థలంలో 14 అంతస్తులు వెయ్యి పడకలతో ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్ ప్రాంతంలో 17 ఎకరాల్లో 14 అంతస్తులలో మరొక వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పారు. దీనితోపాటు ఆల్వాల్‌లో 29 ఎకరాల్లో ఐదంతస్తులలో మరొక వెయ్యి పడకల ఆస్పత్రి వస్తుందని ప్రకటన చేయడం జరిగింది. అంతేకాకుండా కరోనా సమయంలో అత్యవసర వైద్య సదుపాయాలు అందించిన టీమ్స్ హాస్పిటల్ కూడా వెయ్యిపడకలుగా మార్చి అన్ని రకాల కీలక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెస్తామని ప్రకటించడం జరిగింది. ఈ నాలుగు హాస్పిటల్స్ కనుక పూర్తి అయిపోయి ఉంటే ఉస్మానియా, గాంధీ లాంటి హాస్పిటల్స్‌పైన ఒత్తిడి కూడా కొంతమేరకు తగ్గి పేద ప్రజలకు



నాణ్యమైన వైద్యంఅందే అవకాశముండేది. టీమ్స్ హాస్పిటల్ 13 అంతస్తుల్లో ఉన్నప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో వైద్య పరికరాలను పెట్టకపోవడం వైద్యులను ఉంచకపోవడంతో క్రమక్రమంగా రోగులసంఖ్య తగ్గిపోయి హాస్పిటల్ మూసివేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ టీమ్స్ హాస్పిటల్స్‌లో కేవలం ప్రతిరోజూ 15 నుంచి 20 మంది రోగులకు ఔట్ పేషెంట్ ద్వారా జ్వరం, జలుబు, దగ్గు లాంటి చిన్నచిన్న సమస్యలకు వైద్యాన్ని మాత్రమే అందించే ఆస్పత్రిగా తయారైంది. ఆర్భాటంగా ప్రకటించిన కొత్త ఆస్పత్రులు నేటికీ కూడా పూర్తికాకుండా అసంపూర్తిగానే మిగిలిపోయినటువంటి పరిస్థితిని రాష్ట్రప్రజల ముందు కనబడుతుంది. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రైవేట్ హాస్పిటల్స్ పరిగెత్తిన ఆ వైద్యబిల్లుల మోతచూసి గాంధీ, ఉస్మానియాలకు చేరుకుంటున్న పేద బిడ్డలు ఎంతో మంది. ఎంతో గణనీయమైన చరిత్ర కలిగిన ఈ ఆస్పత్రులు పేద ప్రజలకు ఊపిరిపోయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. మారుతున్న జీవనశైలిలో, పర్యావరణంలో వస్తున్న మార్పులతో ప్రజలు నిత్యం వివిధ రకాలైన అనారోగ్యాల పాలవుతుండడం సహజంగా కనిపిస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రులలో చిన్న జబ్బులకు సైతం లక్షల రూపాయల్లో బిల్లు వస్తుండడంతో పేద ప్రజలకు గాంధీ, ఉస్మానియాలే దిక్కవుతున్నాయి. జనాల తాకిడి పెరగడంతో వైద్యులు, వైద్యసిబ్బంది కూడా తీవ్ర ఒత్తిడితో, ఆశించిన స్థాయిలో మెరుగైన సేవలు అందించలేకపోతున్నారు. ఒకే బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు రోగులను ఉంచి వైద్యమందించాల్సిన దుస్థితి కూడా నేటికీ కొనసాగుతుండడం దురదృష్టకరం.అనేక సందర్భాల్లో హాస్పిటల్‌నలో వరండాలే వార్డులుగా నేలపైన కూడా రోగులను ఉంచి అత్యవసర సేవలను అందించవలసిన పరిస్థితులను కూడా ఈ ఆస్పత్రులలో అనేక మార్లు కనిపించాయి. ఆస్పత్రులలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి అవసరమైన నిధులు, బాధ్యతాయుతమైన నిర్వహణ అవసరమైన విధంగా చర్యలు చేపట్టకపోవడం చాలా బాధాకరం. నిత్యం రద్దీగా ఉండే ఈ ముఖ్య ఆస్పత్రులలో డ్రైనేజీలు పొంగిపొర్లడం, టాయిలెట్ల నిర్వహణ చాలా దారుణంగా ఉండటం, పరిశుభ్రత లోపించడం, అవసరమైన మేరకు ఫ్యాన్లు, లైట్లు రోగులకి ఉండకపోవడం, అత్యవసర సేవల విషయంలో సైతం పలుమార్లు ఎసిలు మొరాయించడం లాంటి అనేక సమస్యలతో నేటికీ ఇబ్బందులుపడుతున్నారు. పేషంట్లతో పాటుఉండే అటెండర్లకు కనీస వసతిభోజన సదుపాయాలు లేక ఎంతో గోసపడుతున్నారు. వీటికితోడు రోగుల రద్దీని తట్టుకునే స్థాయిలో పెద్దభవనాలు మిగతా సదుపాయాలు కల్పించలేకపోవటమనేది ఖండించదగిన విషయం. పురాతనమైన భవనాల్లోనే వైద్యసేవలు కొనసాగించడం ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి చాలా స్పష్టంగా కనబడుతోంది. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య చేయించుకోవడానికి పేద ప్రజలకు అవకాశం ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులు కొన్నిరకాలైన జబ్బులు, జబ్బును నిర్ధారించుకునేందుకు చేసే పరీక్షలు, కొన్ని మెడిసిన్స్, ఇంజక్షన్స్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావు అని అదనపు ఛార్జీల భారం పేద ప్రజలపైన వేస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండటం అనేకసందర్భాల్లో కనిపిస్తోంది. అంతేకాకుండా ఈ పథకంలో భాగంగా కేటాయించిన బెడ్లు అయిపోయాయి.ఎవరైనా పేషంటు డిస్చార్జ్ అయిన తర్వాతమీకు ఇస్తాం, మీరు మళ్లీరండి అని చెప్పడం జరుగుతుండటంతో సరైన సమయంలో వైద్యం అందక, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.కాబట్టి ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి వాటి పటిష్టమైన నిర్వహణ చేయవలసిన అవసరం ఎంతైనాఉంది. ఇప్పటి ప్రభుత్వమైనా కనీసం ప్రధాన బాధ్యతగా తీసుకొని వేలాదిమంది పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఉస్మానియా, గాంధీఆస్పత్రులకు కొత్త భవనాలు నిర్మించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే టీమ్స్‌ను పునరుద్ధరించడంతోపాటు గత ప్రభుత్వం ప్రకటించిన మూడు పెద్ద ఆస్పత్రుల నిర్మాణానికి కూడా కార్యాచరణ ప్రకటించి, సకాలంలో ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత నేటి కొత్త ప్రభుత్వంపైన ఉంది. ●

# మెట్రో నగరాల్లో తాగునీటికి కటకట!

రావుశ్రీ

దాదాపు గత ఐదు దశాబ్దాలుగా ధరిత్రి దినోత్సవం అని, ప్రపంచ జల దినోత్సవం అని, పర్యావరణ దినోత్సవం అని ప్రపంచదేశాలతో సహా మన భారతదేశంలోనూ జరుపుకుంటున్నారు. కానీ ఆ దినోత్సవాల ఆశయాలు దిశగా పయనంఉన్నదా? అంటే దాదాపు లేనట్లే కనపడుతుంది. దీంతో భూమిమీద అనేక విపత్తులు సంభవిస్తున్నాయి. పారిశ్రామికీకరణ వలన అడవులు నరికివేత, వివిధ రకాల కాలుష్యాలు పెరగడం, ఆధునీకరణ పేరుతో పట్టణాలు నగరాలు జనాభాతో కిటకిట హరిత విప్లవం ద్వారా అధికదిగుబడులు నిమిత్తం వాడే ఫెర్టిలైజర్స్ వాడకం, పెస్టిసైడ్స్‌వలన భూగర్భజలాలు కలుషితం, అవసరాలకు మించి భూగర్భజలాలు తోడి వేయడం, ప్లాస్టిక్ వాడకం పెరుగుట ద్వారా మొత్తం జలవ్యవస్థని ప్రశ్నార్థకం చేస్తుంది. దీనికితోడు, చెరువులు కుంటలు, బావులు అక్రమాలకు గురవడం వల్ల భూగర్భజలాలు కనిష్టస్థాయికి పడిపోయినాయి. దీంతో మొత్తంమెట్రోనగరాల్లో తాగునీటికి కటకటఏర్పడింది. బిందెడు నీళ్లకోసం గంటల తరబడి వేచిచూసే పరిస్థితి. దీనికి కారణం మానవతప్పిదాలే అని ఇకనైనా అందరూ గుర్తించాలి.దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ ఎంత నీటి ఎద్దడిని అనుభవిస్తుందో, త్వరలో మనదేశంలో చాలా నగరాలు, పట్టణాలు నీటి బాధితనగరాలుగా ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే బెంగళూరు, చెన్నై,దేశ రాజధాని న్యూఢిల్లీలో మంచినీరు కొరకు ఎంత ఇబ్బంది పడుతున్నాయోఅందరం చూస్తూనేఉన్నాం. దీనికి ప్రధాన కారణం భూగర్భజలాలు అడుగంటిపోవడమే. మితిమీరిన జనాభా పెరగడం, అవసరాలకు మించి నీటివినియోగం పెరగడం, బోరుబావులు ఎక్కువగావేయడం. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో ఉత్తరభారతదేశంలో పగటిఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో కూడా గత 120 సంవత్సరాల క్రితం రికార్డుఅయిన ఉష్ణోగ్రతలను బ్రేక్ చేసి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భూగర్భజలాలు ఎండిపోతున్నాయి. భవిష్యత్తులో మరింత నీటిఎద్దడిని ఎదుర్కొనే పరిస్థితులు కనపడుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు,స్థానిక పాలనా యంత్రాంగం, నీటి వనరుల శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా అడవులు రక్షించుకోవాలి. మొక్కలు పెంచాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయాలి. బోరుబావులపై నియంత్రణ ఉంచాలి. పట్టణ పరిపాలనశాఖ, టౌన్‌ప్లానింగ్, నీటి సరఫరా వ్యవస్థ పకడ్బందీగా పనిచేయాలి. ప్రతీ పౌరుడు నీటిని సక్రమంగా వినియోగించుకోవాలి. నీటిని వృధా చేయరాదు. చెరువులు కుంటలు పూడికలు తీయాలి.అక్రమాలను తొలగించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం, నియమనిబంధనలు అనుసరించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి. ప్రకృతివనరుల దోపిడీపై నిఘా పెంచాలి. వ్యర్థాలు నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. వలసలు నియంత్రణ చేయగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయి. ముఖ్యంగా ప్రభుత్వాలు, ప్రజలు, వివిధశాఖల అధికారులు సమన్వయంతో, సహకారంతో పనిచేయడంద్వారానే నీటి సమస్యలను అధిగమించగలం. అదే విధంగా రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీ సక్రమంగా జరగాలి. సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. నదుల కాలుష్యం తగ్గించాలి.పూడికలు తీయాలి. కాలువలు చెరువుల నిర్వహణ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయని రాజకీయ పార్టీలు



శ్రీనివాస గుండోజు

రాజకీయ నాయకులు పదవుల కోసం వారు అప్పటికే ఉన్న పార్టీ సిద్ధాంతాలకు, ఎన్నికల్లో ప్రజా తీర్పుకు విలువ ఇవ్వకుండా పార్టీలు మారుతుంటారు. అందుకు వారికున్న కారణాలు వారి అంతర్గత విషయం. రాజకీయ నాయకులు స్వలాభంకోసం పార్టీలు మారుతున్నారు. ఇక ప్రజల విషయానికి వస్తే ఫలానా పార్టీ సిద్ధాంతాలు, పార్టీ నాయకుని నాయకత్వాన్ని విశ్వసించి ఆ పార్టీ లేదా ఆ నాయకుడు అధికారపగ్గాలు చేపడితే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని భావించి ఎన్నికల్లో ఓట్లు వేస్తారు. వారి తీర్పు ప్రకారం స్పష్టమైన మెజారిటీ స్థానాలను గెలిచిన పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఇది ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పుకు ఇచ్చిన విలువ. దీనిని అతిక్రమించిన రాజకీయ నాయకులకు పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం శిక్షలుంటాయి. కానీ ఆ ఫిరాయింపుల చట్టంలో ఎన్నోలొసుగులు ఉండడంతో ఆచట్టాన్ని రాజకీయ వ్యభిచారులు లెక్కచేయకుండా చట్టంలో ఉండే లొసుగులను వాడుకొని ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కేసి యథేచ్ఛగా పార్టీలు మారుతున్నారు.ఒక ఎమ్మెల్యే తాను గెలిచిన పార్టీ అధికారంలో లేకపోతే, ప్రతిపక్షపాత్ర పోషించాలి. కానీ ప్రస్తుతం అలా జరగడం లేదు. ఎమ్మెల్యేలు ఎందుకు అధికారం ఉన్న పార్టీలోకి మారాల్సిన పరిస్థితి వస్తోంది? అధికారంలో లేకపోయినప్పటికీ తాను గెలిచిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐదేళ్ల ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్షంలో నిలవలేనిస్థితి దాపురిస్తోంది. కేవలం ఎమ్మెల్యేలకే కాదు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ కార్పొరేషన్ పాలక పదవులలో ఉన్న ఎవరైనా సరే ఐదేళ్ల ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్ష పార్టీలో ఎందుకు కొనసాగలేకపోతున్నారు? అసలు ఇలాంటి విచ్చలవిడి పార్టీ మార్పులు ఎందుకు మొదలయ్యాయి? ఎవరు దీనికి ఆద్యులు? దీనికి ఎక్కడ, ఎప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుంది? అనే ప్రశ్నలకు ఇప్పుడు సమాధానాలను అన్వేషిద్దాం. పూర్వం ప్రజాతీర్పుకు విలువనిచ్చి ప్రజాతీర్పును గౌరవించి సిద్ధాంతపరంగా పార్టీలను నమ్ముకుని ప్రజాక్షేత్రంలో పనిచేసేవారు. ఒకపార్టీ అధికారం కోల్పోయినంతమాత్రాన అధికారంలో లేని పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న పార్టీలోకి మారకపోయేవారు. ప్రతిపక్షనేతగా ప్రజా సమస్యలపై ప్రజలపక్షాన అధికార పార్టీతో సైద్ధాంతికపరంగా పోరాడుతూ ప్రజలకు మరింత చేరువఅయ్యేవారు. అలాంటి నీతి, నిబద్ధత కలిగిన రాజకీయాలు ఎన్టీఆర్ హయాంలో టిడిపి, కాంగ్రెస్‌ల మధ్య కనిపించాయి. ఎన్టీఆర్ హయాం వరకు ప్రజాస్వామ్య విలువలు బతుకుతూనే వచ్చాయి. రాజకీయాలలో ప్రజలకు మంచి చేయాలనే తపన కంటే ఎదుటి పార్టీని బలహీనపరచాలి, వ్యూహాత్మకంగా దెబ్బ తీయాలనే అప్రజాస్వామిక ధోరణికలిగిన నాయకుల తీరు ఎక్కువైపోయింది. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాల మధ్య ఇలాంటి ధోరణి కనిపించేది. అప్పుడు పార్టీల సిద్ధాం తాలు కనుమరుగవుతూ వ్యక్తుల మధ్యవైరుధ్యాలే కనిపించేలా పరిస్థితులు మారుతూవచ్చాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



సిఎంగా ఉన్న కాలంలో ప్రతిపక్షంలో ఉన్నటిడిపి ఎమ్మెల్యేల నియోజకవర్గాల నిధుల విడుదలలో వివక్షచూపడం,తమ పార్టీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం లాంటి కక్షసాధింపుచర్యలు మొదలయ్యాయి. దీనితో వారివారి నియోజకవర్గాల అభివృద్ధి జరగకపోతే వారి ఏలికలోఉండే నియోజకవర్గాల ప్రజలముందు దోషిగా నిల్చోవలసి వస్తుందని భావించి గత్యంతరం లేక అధికార పార్టీలోకి ప్రతిపక్షపార్టీలో గెలిచిన ఎమ్మెల్యేల చేరికలుండేవి. అయితే అప్పట్లో వైఎస్ఆర్ లాంటి నాయకులు సిద్ధాంతాలకు ఎక్కువ విలువనిచ్చే విధంగా ఉండటంతో ప్రతిపక్ష పార్టీలోని ఎమ్మెల్యేలైనా ఆయనను కలిసి తమ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరితే కొంతమేరకు సహకరించేవారే తప్ప పార్టీల ఫిరాయింపులను అంతగా ప్రోత్సహించేవారుకాదని పలువురు నాయకులు తెలుపుతుంటారు. ఇక అనంతర పరిస్థితులను పరిశీలిస్తే రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఏర్పడ్డ ప్రభుత్వాలు తెలంగాణలో బిఆర్ఎస్, ఆంధ్రాలోటిడిపిలు ఒకరిపైఒకరు ఆధిపత్యాన్ని ప్రదర్శించే రాజకీయక్రీడల్లోనే అధిక దృష్టి కేంద్రీకరించాయి. ఎమ్మెల్సీల కొనుగోలులో ఓటుకు నోటు కేసుఇందుకు ఉదాహరణ. అందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ టిడిపిని నామరూపాలులేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగి టిడిపి నుండి ఎన్నికైన ఎమ్మెల్యేలను మొత్తం గుండుగుత్తగా పార్టీ ఫారియంపులను ప్రోత్సహించి బిఆర్ఎస్‌లో చేర్చుకుంది.ఇందుకు టిడిపిలో గెలిచిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఇవ్వాల్సిన నిధులకు పూర్తిగా కోత విధించి, వారివారి వ్యాపారాల్లో లొసుగులపై ఫోకస్ చేసినట్లు అప్పట్లోవార్తలు చక్కర్లుకొట్టాయి.అలాగే అప్పట్లోప్రధాన ప్రతిపక్షంగా 19స్థానాలు గెలిచిన అసెంబ్లీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ టార్గెట్‌చేసేసి మెజార్టీ ఎమ్మెల్యేలను నయాన్నో, భయాన్నో లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకుంది బిఆర్ఎస్. దీనితో కనీస ప్రతిపక్ష హోదా లేకుండా కాంగ్రెస్ గతపదేళ్లలో అధమస్థానానికి పడిపోయింది. ఆంధ్రాలోనూ పార్టీ ఫిరాయింపులు ఊపందుకున్నది. ఇదివరకు ప్రజాసేవ చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నవారే రాజకీయాల్లోకి వచ్చేవారు. గతంలో ఆస్తులు కూడగట్టుకోవడం అటుంచితే ప్రజాసేవలో ఆస్తులు పోగొట్టుకున్నవారు కూడాఉన్నారు. అయితే రానురాను పరిస్థితుల్లో మార్పులువచ్చాయి. అధికార ప్రభుత్వాలు వ్యాపారులను వేధించడం మొదలైనప్పటి నుంచి ప్రభుత్వాల నుంచి తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు వ్యాపార దిగ్గజాల కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో ఏదైనా పార్టీలోఉండాలనే తలంపు అధికమైంది.అలా రాజకీయ రంగప్రవేశం చేసి తమ వ్యాపారాలను కాపాడుకునే వ్యాపారవేత్తల విజయగాథలు,ఇతర వ్యాపారవేత్తలకు మార్గదర్శకంగా నిలవడంతో అధికార ప్రభుత్వాలకు కోటానుకోట్లను చందాలు ఇవ్వడంకంటే తామే ఒక ఎమ్మెల్యేనో,ఎంపినో అయిపోతేపోలా అనే ఆలోచన వ్యాపారవర్గాల్లో పెరిగిపోయాయి. వ్యాపారవేత్తలు రాజకీయాలోకి రావడం ఎప్పుడైతే అధికమైందో అప్పటి నుండి రాజకీయాల్లో వ్యాపార ధోరణి పెరిగిపోయింది. ఫిరాయింపులకు మరోకారణంరాజకీయాల్లో పెరిగిపోయిన బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు. ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేసేసి వారి వ్యక్తిగత విషయాలపై లేదా వ్యాపార సంబంధాలపై, ఇతర విషయాలపై ఫోకస్ చేసి బ్లాక్ మెయిల్ చేసి పార్టీల ఫిరాయింపులకు దారి తీయడం లాంటి చర్యలు గత 10సంవత్సరాలలో అత్యధికంగా జరిగాయని ఆరోపణలున్నాయి. ఈ ఫిరాయింపులకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే ముందుమారాల్సింది పార్టీల అధినేతలు. ●

# కొత్త నేర చట్టాలపై విపక్షాలది అనవసర ఆరోపణే

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై1:** కొత్త నేర,న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీలేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్ర తలకు భంగం కలిగించే చర్యలు శిక్షార్హమైనవి అని వెల్లడించారు. కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్రవాహన దొంగతనానికి సంబంధించినదని హోంమంత్రి తెలిపారు. దీనికి ముందు ఢిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దీనిపై మంత్రి స్పష్టత ఇచ్చారు. కొత్త న్యాయచట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో తొమ్మిదిన్నరగంటలు, రాజ్యసభలో ఆరుగంటలకు పైగా చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపిలకు కూడా లేఖ రాశాం అన్నారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉండేది. ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే తాము న్యాయానికి పెద్ద పీట వేశామని మరోసారి గుర్తుచేశారు. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి.





# పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ,జులై 1:** ప్రతిపక్షాల గొంతు నొక్కడమే లక్ష్యంగాచేసుకుని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీల ఎంపిలు ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈప్రభుత్వం దుర్వినియోగంచేస్తోందని వారు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలపై మోడీప్రభుత్వ వ్యవహార శైలికి నిరసనగా సోమవారం పార్లమెంటుప్రాంగణంలో ఇండియా కూటమికి చెందిన ఎంపిలు ఆందోళనకు దిగారు. ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కోసం వారిపై కేంద్ర దర్యాప్తుసంస్థలను ప్రయోగించడం ఆపాలని ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. అయితే అవినీతిచేసిన వారు బిజెపిలో చేరితే వారికి అవినీతి చేసుకునేందుకు లైసెన్సు ఇస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ఆందోళనల్లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతోపాటు ఆమ్ ఆద్మీపార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపిలు హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం ఆప్ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల ఆయనకు ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనితో కేజ్రీవాల్ బెయిల్ రద్దుచేయాలంటూ ఢిల్లీ హైకోర్టును ఈడీ ఆశ్రయించింది. ఆయన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిధించింది. ఇంకోవైపు అరవింద్‌కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టుచేసింది. జులై 12వ తేదీవరకూ కేజ్రీవాల్‌కు ఢిల్లీకోర్టుజ్యుడిషియల్ కస్టడీ విధించింది. మరోవైపు ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ గతవారం అరెస్టుచేసిన సంగతి తెలిసిందే.

# 90 శాతం కాపీ పేస్ట్.. ఎంపిలను సస్పెండ్ చేసి తీసుకొచ్చారు

## కొత్త న్యాయ చట్టాలపై ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ, జులై 1:** గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్షాధార చట్టం కనుమరుగు కానున్నాయి. ఫలితంగా భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అధికార పక్షం చెబుతోంది. ప్రతిపక్షాలు మాత్రం కొత్త చట్టాలను బలవంతంగా అమల్లోకి తెచ్చారని ఆరోపిస్తున్నాయి. ఎన్నికల్లో రాజకీయంగా, నైతికంగా దెబ్బతిన్న ప్రధాని మోడీ, బిజెపి రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు. అయితే నేటి నుంచి అమలవుతున్న మూడు నేర న్యాయ చట్టాలను 146 మంది ఎంపిలను బలవంతంగా సస్పెండ్ చేసి ఆమోదించారనేది అసలు వాస్తవం. కానీ, భారత పార్లమెంటరీ ఈ బుల్డోజర్ న్యాయం ఆధిపత్యాన్ని ఇండియా కూటమి ఆమోదించబోదు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. గత శీతాకాల సమావేశాలనుద్దేశించి ఖర్గే పై వ్యాఖ్యలు చేశారు. రెండు సభల్లో చాలామంది విపక్ష ఎంపిలను అప్పట్లో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యానికి సంబంధించి విపక్షాలు చేపట్టిన నిరసన మధ్య అప్పటి సస్పెన్షన్‌లు కొనసాగాయి. ఆ సమయంలోనే కొత్త న్యాయచట్టాలు పార్లమెంట్ ఆమోదం పొందాయి. మరోవైపు కొత్త న్యాయచట్టాల్లో 90,00 శాతం పాత వాటి నుంచి కాపీ కొట్టారని సీనియర్ కాంగ్రెస నేత పిచిదంబరం తెలిపారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న చట్టాల్లో కొన్ని సవరణలు చేస్తే సరిపోయేదని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాల్లో మెరుగులు దిద్దినప్పటికీ వాటిని సవరణల రూపంలో తీసుకురావాల్సిందన్నారు. అయితే కొన్ని మార్పులు మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొన్ని విషయాల్లో స్థాయి సంఘాలు సైతం తమ అభ్యంతరాలు తెలియజేశాయని పేర్కొన్నారు. న్యాయ నిపుణులు, బార్ అసోసియేషన్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలు వేదికలపై కొత్త చట్టాల్లోని లోపాలను ఎత్తి చూపినట్లు చెప్పారు. వీటిని రాజ్యాంగబద్ధంగా అమలు చేసేందుకు దీర్ఘ కాలంలో ఇంకా చాలా మార్పులు చేయాల్సి రావొచ్చని తెలిపారు. కొత్త చట్టాలను తృణ మూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రియన్ రాజ్యాంగ విరుద్ధమైన, క్రూరమైనవిగా అభివర్ణించారు. ఇండియా కూటమి నుంచి కొంతమంది వీటిపై పార్లమెంట్ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేశామన్నారు. చట్టాలపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సవివరమైన లేఖను కూడా అందించినట్లు వెల్లడించారు. మరోవైపు



వీటిని తేవడంలో కీలకపాత్ర పోషించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్ద పీట వేశామని చెప్పారు. భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారన్నారు. దీంతో ఇక వలసపాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగు కానున్నాయని తెలిపారు. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని పేర్కొన్నారు.

# సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్‌కు ఐదేళ్ల జైలు, రూ.10 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ,జులై1:** హక్కుల కార్యకర్త ఉద్యమ నాయకురాలు మేధా పాట్కర్‌కు పాతికేళ్లనాటి క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ఐదు నెలల సాధారణ జైలు శిక్ష చెపుతూ ఢిల్లీలోని సాకేత్‌కోర్టు న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా మేధా పాట్కర్ తన పరువుకు భంగం కలిగించారని పేర్కొంటూ ఆమెపై క్రిమినల్ పరువునష్టంకేసు దాఖలుచేసారు. తనప్రతిష్టను ప్రజల్లో కించపరిచే విధంగా ఆమె వ్యవహరించారని పేర్కొంటూ ఈ కేసు దాఖలయింది. దిగువకోర్టు ఐదేళ్ల జైలుతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్‌కు రూ.10 లక్షలు పరిహారంగా కూడా చెల్లించాలని, ఆయన ప్రతిష్టకుభంగం కలిగించినందుకు ఈ జరిమానా చెల్లించాలని అన్నారు. అయితే ఆమె అప్పీలు చేసుకునేందుకు వీలుగా కోర్టు సిఆర్‌పిసి 389(3) ప్రకారం ఆమెకు విధించిన శిక్షను ఆగస్టు ఒకటవ తేదీ వరకూ సస్పెన్షన్‌లో ఉంచింది. ఢిల్లీలోని సాకేత్ మెట్రోపాలిటన్ కోర్టు మేజిస్ట్రేట్ రాఘవ్‌శర్మ ఈ ఏడాది మేనెలలోనే శిక్షార్హురాలిగా పేర్కొంటూ తీర్పును రిజర్వు చేసారు. 2000వ సంవత్సరంనుంచి సక్సేనాతో మేధాపాట్కర్ ఈకేసును ఎదుర్కొంటున్నారు. తనపైనా, నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా సక్సేనా వాణిజ్య ప్రకటనలు ఇవ్వడంపై ఆమె కేసుదాఖలుచేసారు. అప్పటికి సక్సేనా అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు చీఫ్ గా వ్యవహరిస్తున్నారు. దీనిపై సక్సేనా కూడా రెండుకేసులు దాఖలుచేసారు. తనపై ఒక టివిచానల్ చర్చలో తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలుచేసారని ఆరోపించారు. కేసు విచారణలో భాగంగా మేజిస్ట్రేట్ తన తీర్పులు మేధాపాట్కర్ సక్సేనాపై చేసిన వ్యాఖ్యలు ఆయన పరువుకు భంగం కలిగించేవే కాకుండా ప్రజల్లో ఆయనపట్ల వ్యతిరేకభావం పెంపొందించేవిగా ఉన్నాయన్న వాదనతో ఏకీభవించారు.

# ధన్‌ఖడ్, ఖర్గే సంభాషణ.. సభలో నవ్వులే నవ్వులు!

**న్యూఢిల్లీ, జులై1:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కొనసాగుతున్నాయి. అధికార, విపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగడం సాధారణంగా చూస్తుంటాం. ఈ క్రమంలో రాజ్యసభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేల మధ్య వాడివేడి సంభాషణ జరిగిన రెండు రోజులకే వారి మధ్య చోటుచేసుకున్న సరదా సంభాషణతో సభలో నవ్వులు విరిసాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించేందుకు విపక్ష నేత మల్లిఖార్జునఖర్గే లేచి నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మోకాళ్ల నొప్పుల కారణంగా ఎక్కువ సేపు నిలబడి ఉండలేకపోతున్నానని చైర్మన్ అనుమతిస్తే కూర్చొని మాట్లాడతానని విజప్తి చేశారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ సభలో ప్రసంగించేటప్పుడు మీరు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ ఇబ్బందిగా ఉంటే మీరు కూర్చున్న చోట నుంచే మాట్లాడవచ్చు. ఆ నిర్ణయం మీదే అని బదులిచ్చారు. కూర్చొని చేసే ప్రసంగం, నిలబడి



మాట్లాడి చేసేంత ఉద్రేకంగా ఉండదని ఖర్గే నవ్వుతు చెప్పారు. విపక్ష నేత మాటలతో చైర్మన్ కూడా ఏకీభవించడంతో ఇద్దరూ నవ్వులు చిందించారు. ఈ విషయంలో నేను మీకు సాయం చేస్తాను అని చైర్మన్ ధన్‌ఖడ్ అన్నారు. చైర్మన్ కూడా కొన్ని సందర్భాల్లో తమకు సాయం చేశారని దాన్ని తాము ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని ఖర్గే పేర్కొనడంతో సభ మొత్తం నవ్వులతో నిండిపోయింది. తమ నవ్వులతో సభ్యులు నన్ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి చైర్మన్ కూడా తోడయ్యారు అని ఖర్గే మళ్లీ వ్యాఖ్యానించారు. తాను కూడా ఒక్కోసారి అలాగే మాట్లాడతానంటూ ధన్‌ఖడ్ చమత్కరించారు. ఇలా ధన్‌ఖడ్, ఖర్గేల మధ్య కొనసాగిన సంభాషణలతో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ కూడా చిరునవ్వులు చిందించారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతంపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా సభలో వాతావరణం వేడెక్కింది. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం దేశానికి ప్రమాదకరమని ఆరోపించారు. యూనివర్సిటీలు, ఎన్‌సిఇఆర్‌టీతోపాటు ఇతర విద్యా సంస్థల్లో వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్ల నియామకాలపై ఆర్‌ఎస్‌ఎస్ ప్రమేయం ఉంటోందన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఈ సంస్థ దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. దేశ ప్రగతి కోసం శ్రమిస్తున్న ఎంతో మంది గొప్పవారు దీనిలో ఉన్నారు. అలాంటివారు ఆర్‌ఎస్‌ఎస్‌లో భాగమవడం నేరమా? అని ప్రశ్నించారు.

# ఇయు అధ్యక్షస్థానంలోకి హంగేరీ..!

## రష్యాతో అంటకాగడంపై ఇయులో ఆందోళన

**బుడాపెస్ట్,జులై 1:** రొటేషన్ పద్ధతిలో కొనసాగుతున్న ఐరోపాకూటమి అధ్యక్ష స్థానం ఈసారి హంగేరి చేపడుతోంది. రష్యాకు స్నేహపూర్వకంగా ఉండే హంగేరీ ఈసారి యూరోపియన్ యూనియన్ (ఈయూ) సారథ్యం చేపడుతుండటంపై కూటమి దేశాల్లో ఆందోళన వ్యక్తం అవోతంది. నేషనలిస్టు ప్రధాని విక్టర్ ఓర్బాన్ 2010నుంచి నేటివరకూ ఈ మధ్య ఐరోపా దేశానికి ప్రధానిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. సరళీకృత ప్రజాస్వామ్యం నుంచి కఠిన తరహా ప్రజాస్వామ్యవ్యవస్థవైపు తన పాలన సాగించారన్న భావన కూటమి



దేశాల్లో ఉంది. అంతేకాకుండా మానవహక్కుల హననం, శాంతిభద్రతలపరంగా తరచూ బ్రస్సెల్స్‌తో వివాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్న వేళ ఐరోపా కూటమిలో రష్యాతో స్నేహంచేస్తున్న ఏకైక దేశంగా హంగరీ నిలిచింది. గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు హంగెరీదేశం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తోందని ఒక తీరాక్మనంకూడాచేసింది. ఇలాంటిపరిణామాల నేపథ్యంలో ఆరునెలలపాటు యూరోపియన్ కూటమికి ఎలా అధ్యక్ష స్థానంతీసుకుంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. 27 దేశాల కూటమికి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు తాము సిద్ధమేనని వెంటనే విధుల్లోకి వస్తామనిహంగేరి చెపుతోంది. అన్ని సభ్యదేశాలతోను మంచి సబంధాలు కొనసాగిస్తామని హంగేరియన్ యూరోపియన్‌యూనియన్ వ్యవహారాల మంత్రి జానోస్ బోకా చెప్పారు. జూన్ మధ్యస్తంలోనే ఆయన ఈయూ అధ్యక్ష బాధ్యతల్లో నిర్వర్తించే ప్రణాళికలను విడుదలచేసారు. ఈసారి హంగేరీ తన అధ్యక్ష హోదాలో ఐరోపాను మరోసారి గొప్ప కూటమిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఇదే మా నినాదం అని ప్రకటించింది. 2011లో హంగేరి ఈయూ అధ్యక్షస్థానంలో కొనసాగింది. ఈయూ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు వీలుగా హంగేరి ప్రధాని ఓర్బాన్ కీలకయూరోపియన్ దేశాలన్నింటిలోను గత వారంలోనే పర్యటించారు. అక్రమ వలసలు అరికట్టడం, పాశ్చాత్య బాల్కన్స్ దేశాలపరంగా మరో అడుగు ముందుకువెళ్లి ఈయూ సభ్యత్వం కల్పించడం వంటి కీలక అంశాలున్నాయి. ఇందుకు సంబంధించి ఈయూ అధ్యక్ష స్థానంలో ఏడు ప్రాధాన్యతలను సిద్ధంచేసుకున్నట్లు ఓర్బాన్ తెలిపారు. ప్రభుత్వకొనుగోళ్లు, శరణార్థులుగా వచ్చి ఆశ్రయం తీసుకునే వారిపట్ల అనుసరించే విధానం, ఎల్జీబిటిక్యూ హక్కులు వంటి వాటి ఈయూ స్తంభింపచేసిన నిధులను విడుదల చేయాలన్న ప్రధాన లక్ష్యంతోకూడా హంగేరీ ఉంది.

# ఇప్పటికీ ప్రజల వద్దే 7581 కోట్ల రెండువేల రూపాయల కరెన్సీనోట్లు

## రిజర్వుబ్యాంకు తాజా నివేదిక వెల్లడి



**ముంబయి,జులై1:** రెండువేలరూపాయల కరెన్సీ నోట్ల చెలామణీని ఉపసంహరించిన తర్వాత 97.87శాతం నోట్లు తిరిగి వచ్చేసాయని, కేవలం 7581 కోట్లు మాత్రమే ఇంకా ప్రజలవద్ద ఉన్నట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. 2023 మే 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 3.56 లక్షలకోట్ల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఆనాటినుంచి ఈ ఏడాది జూన్ 28వ తేదీవరకూ చూస్తే 7581 కోట్లు మాత్రమే ఇప్పటికీ ప్రజలవద్ద ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. దీన్నిబట్టిచూస్తే 97.87శాతం నోట్లు చెలామణినుంచి వెనక్కి వచ్చేసాయని ఆర్బీఐ ప్రకటన విడుదలచేసింది. 2023 అక్టోబరు ఏడో తేదీవరకూ అన్ని వాణిజ్య బ్యాంకుల శాఖల్లోను వీటిని ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పించింది. అలాగే రిజర్వుబ్యాంకు 19 ప్రాంతీయ కార్యాలయాల వద్ద కూడా ఈ ఉపసంహరణ సౌకర్యం ఏర్పాటుచేసింది. అన్ని రిజర్వుబ్యాంకు కార్యాలయాల్లో కూడా రెండువేల రూపాయల కరెన్సీనోట్లను జమచేసుకునేందుకు అనుమతించారు. అలాగే పోస్టాఫీసుల ద్వారా కూడా రెండువేల రూపాయల నోట్లను ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తూ తమ ఖాతాల్లో జమచేయాలని కోరుకుంటున్నారు. దేశంలో అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, గువాహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం నగరాల్లో రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలున్నాయి. రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను 2016 నవంబరులో రిజర్వుబ్యాంకు చెలామణిలోకి తెచ్చింది. వెయ్యిరూపాయల నోట్లు, 500 రూపాయల నోట్ల స్థానంలో వీటిని అమలుకు తెచ్చిన సంగతి తెలిసిందే.

# చోప్రా సంఘటనపై నివేదిక కోరిన బెంగాల్ గవర్నర్

## జంటను రోడ్డుపై కొట్టిన జెసిబి తాజిముల్ అరెస్ట్

**కోల్‌కత్తా,జులై 1:** బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో బహిరంగంగానే ఎమ్మెల్యే అనుచరుడు ఒకజంటపై చేసిన దారుణ దాడిపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ సివి ఆనందబోస్ మమతా బెనర్జీని కోరారు. ఈ సంఘటన వైరల్ విడియోలుచేసి ఎంతో షాక్ అయ్యానని, ఇది అత్యంత దారుణమైన సంఘటన అని పేర్కొంటూ తక్షణమే ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక అందచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదుచేసి ఎమ్మెల్యే అనుచరుడుగా భావిస్తున్న తాజ్‌ముల్‌ను అరెస్టుచేసారు. ఆతడిని స్థానిక టిఎంసి నేత అని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ఈ జంట అక్రమ సంబంధం నెరపుతున్నట్లు వివాదం రేగడంతో వెంటే కంగారూ కోర్టు నిర్వహించి ఇద్దరినీ కర్రతో చితకబాదిన సంగతి తెలిసిందే. ఆదివారమే పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. ఆతడు తనంత తాను ఆప్రాంతంలో డాన్‌గా చెప్పుకుంటుంటాడని, అయితే టిఎంసి నాయకులు మాత్రం తాజిముల్‌కు పార్టీలో ఎలాంటి పదవిలేదని చెపుతున్నారు. విడియో ఆధారంగానే పోలీసులు కేసునమోఎదుచేసారు. ఉత్తరదినాజ్‌పూర్ జిల్లాలోనే దిఘల్‌గాంవ్ గ్రామానికి చెందిన తాజిముల్ ఇలా వీధిపంచాయితీలు నిర్వహిస్తూ ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. తనకు చెందినఅన్ని ప్రాంతాల్లోను ఇలాగే కంగారూ కోర్టులు నిర్వహించి వివాదాలు పరిష్కరిస్తుంటాడని, స్థిరాస్థి లావాదేవీలనుంచి



సహజీవనం కేసుల వరకూ అన్నీ ఆయనే పరిష్కరిస్తుంటాడని, భౌతికంగా దాడులుచేయడంతో పాటు ఆతడు జరిమానాలు కూడా విధిస్తుంటాడని స్థానిక నాయకులు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడని ఆతడిని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ప్రతిపక్షం లేకుండా చేసుకున్నాడని అందుకే ఆతడిని ప్రత్యర్థులందరినీ పతనంచేసిన నేతగా జెసిబి అని పిలుస్తారన్నారు. ఈ సంఘటనలో బాధితులు, వారి కుటుంబాలుకూడా ఫిర్యాదులుచేసేందుకు భయపడుతున్నట్లు తేలింది. మొత్తం లఖిపూర్ పంచాయితీ ప్రాంతం ఆతడు, ఆతని టీమ్ కంట్రోల్‌లో ఉంటుందని, ఆప్రాంతాన్ని ఏలుతున్నాడని, ఎమ్మెల్యే మద్దతు ఉన్నందున ఎవ్వరూ ఏమీ చెప్పలేకపోతున్నారని సిపిఎంజిల్లా అధ్యక్షుడు అనారుల్ హక్ అన్నారు. చోప్రా టిఎంసి ఎమ్మెల్యే హమిదుల్ ఇస్లామ్ మాట్లాడుతూ పోలీసులు చర్యలు తీసుకున్నారని, ఈసంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఈసంఘటనను తీవ్రంగా ఖండించారు. నడిరోడ్డుపై బహిరంగంగా ఒక జంటను ఇలా కొట్టడం దారుణమన్నారు.



# యుద్ధం చేస్తామంటే విడుదల చేస్తాం

## ఖైదీలకు ఉక్రెయిన్ అవకాశం

**కీవ్, జులై 1:** దాదాపు రెండున్నరేళ్లుగా రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్.. యుద్ధ భూమిలో తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. సైన్యాన్ని పటిష్టం చేసేందుకు ముమ్మరంగా నియామకాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే తొలిసారిగా జైలులోని ఖైదీలను కూడా సైన్యంలోకి తీసుకొనేందుకు సిద్ధమైంది. ఇందుకోసం వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు చేస్తోంది. మాస్కోకు వ్యతిరేకంగా యుద్ధంలో చేరుతామనే వారిపై కేసులో కొట్టేసి జైలు నుంచి విడుదల చేస్తామని ఉక్రెయిన్ ఆర్మీ ఖైదీలకు ఆఫర్ ఇచ్చింది. 'ఈ నిర్బంధ జీవితానికి ముగింపు పలకండి. కొత్త జీవితాన్ని ప్రారంభించండి. ఇందుకోసం మీరు చేయాల్సింది ఒకటే..! మీ మాతృభూమిని కాపాడుకునేందుకు ఫ్రంట్‌లైన్‌లో పోరాడాలి' అని ఆర్మీ రిక్రూటర్లు ఖైదీల్లో ప్రేరణ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఖైదీలను విడుదల చేసి వారిని సైన్యంలో తీసుకునేందుకు ఉక్రెయిన్ గత నెల పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లును ఆమోదించింది. ఇప్పటికే 3000 మంది ఖైదీలను పైలట్ ప్రోగ్రామ్ కింద మిలిటరీ యూనిట్లలోకి తీసుకోగా ఇప్పుడు మరో 27 వేల మంది కోసం కొత్త రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది. ఖైదీలకు పడిన శిక్షను సమీక్షించి.. వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించిన తర్వాతే వారిని ఇంటర్వ్యూ చేస్తోంది. అత్యాచారం, హత్య వంటి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారిని అనర్హులుగా ప్రకటించింది. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి ఆర్మీ క్యాంపుల్లో సాధారణ శిక్షణ ఇవ్వనుంది. ఆయుధాలను ఎలాపట్టుకోవాలి, యుద్ధ పరికరాలను ఎలా ఉపయోగించాలి అన్నది నేర్పించిన తర్వాత యుద్ధ విధుల్లోకి పంపించనుంది. ఈ ప్రోగ్రామ్‌కు ఖైదీల నుంచి మంచి స్పందన వస్తోంది. రష్యాతో యుద్ధం కారణంగా ఉక్రెయిన్ సైన్యంలో ప్రాణనష్టం భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎంతమంది సిబ్బంది మరణించారనే విషయాన్ని కీవ్ అధికారికంగా ప్రకటించినప్పటికీ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని ఫ్రంట్‌లైన్ కమాండర్లు చెబుతున్నారు.

# పారిస్‌లో నడిరోడ్డుపై కూలిన విమానం..ముగ్గురు మృతి



**పారిస్, జులై 1:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఓ చిన్న విమానం నడిరోడ్డుపై కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. పారిస్‌కు తూర్పున నోఇయసిల్‌లో గల ఎ4 మోటర్ వేపై విమానం కూలిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న ఈ తేలికపాటి విమానం విద్యుత్ వైర్లను తాకడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పేర్కొంది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. గాయాల పాలైన వారిని ఎయిర్ అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈప్రమాదంలో ఏ4 మోటార్‌వే ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# దుర్గమ్మకు బంగారుగాజులు కానుక


కోలాట ప్రదర్శనతో అలరిస్తున్న బృందాలు

**ఇంద్రకీలాద్రి, జులై 1, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు చెన్నైకు చెందిన గీతాకృష్ణ 15 గ్రాముల బరువు కల రెండు బంగారు గాజులను విరాళంగా సోమవారం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం:** దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు అధికారులకు, సిబ్బందికి సూచించారు. సోమవారం ఆలయంలో జరిగిన సమీక్షలో ఆయన పార్కింగ్, అకామిడేషన్ పెంపు, తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు దుర్గమ్మ దర్శనానికి వచ్చినపుడు వేగిరంగా వారికి దర్శనం కలిగేలా అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఇఓలు, ఇతర అదికారులు పాల్గొన్నారు.

**- కోలాట ప్రదర్శనతో ఆద్యాత్మిక శోభ:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆద్యాత్మిక శోభను కలిగించింది. భక్తులు ఆనంద తన్మయత్వంతో కోలాట ప్రదర్శన కారులను ఉత్సాహపరచారు. శ్రీ రామాంజనేయ కోలాట బృందంకు చెందిన రెడ్డి చిన్న వెంకన్న నేతృత్వంలోకళాకారులు కోలాటాన్ని వేడుకగా ప్రదర్శించారు. బుజ్జి బుజ్జి గణపయ్య, గొగులో గొగులో, లేలేవయ్య అంజనస్వామి, అయిగిరి నందిని, అబ్బుబ్బ దేవుడి, గోవిందనామాలు, జగత్‌జనని, గుళ్ళు గుళ్ల గణపయ తదితర కీర్తనలు, ఆధ్యాత్మిక గానాలు సామూహికంగా ఆలపిస్తూ కోలాటిన్ని ఆద్యంతం ఆనందోత్సహాలతో నిర్వహించారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేయడమే లక్ష్యం
## మంత్రి సత్యకుమార్ యాదవ్


మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జులై 1 ప్రభాతవార్త** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో రాష్ట్రస్థాయి డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమం సోమవారం ప్రారంభించడంపై హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాక్టర్లు, సిబ్బంది, తదితరులతో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, వైద్య విద్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ ముందుగా నేషనల్ డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యో నారాయణో హరి అని మనమంతా చదువుకున్నామని సమాజంలో డాక్టర్లకు మంచి గౌరవం వుందని భగవంతుడు అన్ని చోట్ల వుండలేడు కాబట్టి తెల్ల కోటు వేసుకున్న డాక్టర్లను భూమిమీదకు పంపారని, అయితే వైద్యరంగంలో విలువలు తగ్గుతున్నాయని అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవా లన్నారు. వైద్యులంతా ప్రజలకు అందించే సేవలు ఎంతో వెలకట్టలేనివని, కోవిడ్ లాంటి విషమ పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి అందించిన సేవలు ఈ జాతి గుర్తుపెట్టుకుంటుం దన్నారు. జాతీయ స్థాయిలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వ హించడం జరుగుతుందని, రాష్ట్రస్థాయిలో ఈ రోజు అనంతపురం జిల్లాలో రాష్ట్రస్థాయి స్టాప్ డయే రియా క్యాంపెయిన్ ప్రారంభించడం జరిగిందన్నారు. పిల్లలకు డయేరియా ప్రబలకుండా నివారించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐదేళ్లలో ఒక్క మరణం జిల్లాలో సంభవించలేదని ఇందుకు అభినందనలు తెలిపారు. ఆశావర్కర్లు, ఎంఎల్ఒలు, వైద్య సిబ్బంది జాగ్రత్తగా వుండాలన్నారు. ఎక్కడైనా సమస్య వుంటే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకరావాలని, వాటిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 3.7 కోట్ల జింక్ మాత్రలు సరఫరా చేయడం జరిగిందని క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం వద్దకు ఓఆర్ఎస్, జింక్ మాత్రలు వెళ్లాయా లేదా అనేది చూడాలన్నారు. వెనుకబడిన రాష్ట్రాలతో కాకుండా తమిళనాడు, కేరళ లాంటి ముందుండే రాష్ట్రాలతో మన రాష్ట్రం ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటులో పోటీపడాలన్నారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని హెల్త్ కేర్‌లో ముందంజలో నిలపాలని, ఇందుకు అధి కారులంతా బాగా పనిచేయాలన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కింద అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా జూలై 1 నుండి ఆగస్టు 31వతేదీ వరకు అతిసారా నియంత్రణ మాసోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

# ప్రభుత్వ వైద్యురాలు బలవన్మరణం
### డాక్టర్స్ డే రోజు నగరంలో విషాదం



**నెల్లూరు క్రైం, జులై 1, ప్రభాతవార్త** ఏం కష్టం వచ్చిందో ఏమో కానీ, నెల్లూరులో ఓ వైద్యురాలు సోమవారం బలవన్మరణానికి పాల్పడ్డారు. డాక్టర్స్ డే నాడే ఈ విషాద సంఘటన జరగడం మరింత బాధాకరం. పూర్తి వివరాల్లోకి వెళ్ళితే.. నంబూరి జ్యోతి (37) చేజర్ల మండలం పిహెచ్‌సిలో వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. సోమవారం నెల్లూరు వైద్య కళాశాలలో కాన్సర్ వ్యాధిపై నిర్వహించిన వర్క్ షాప్‌కు హాజరైయ్యారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఫోన్ రావడంతో కళాశాల మేడ పైకి వెళ్ళిన ఆమె అక్కడ నుండి కిందకు దూకారు. పెద్ద శబ్ధం రావడంతో విద్యార్థులు, ఇతర వైద్యులు బయటకు వచ్చి చూడగా జ్యోతి పడిపోయి కనిపించారు. తీవ్రగాయాలపాలైన ఆమెకు చికిత్స చేసే లోపు మృతి చెందారు. జ్యోతి భర్త రవీంద్ర కూడా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఆర్థోపెడిక్ వైద్యునిగా విధులు నిర్వర్తిస్తుంటారు. భార్య మరణ వార్త తెలియగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న రవీంద్ర కన్నీరు మున్నీరయ్యారు. మృతురాలికి మూడేళ్ళ వయసున్న పాప ఉంది. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న దర్గామిట్ట పోలీసులు ప్రమాదస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# స్వస్థలాలకు చేరుకున్న ఆర్మీజవాన్‌ల మృతదేహాలు

**గన్నవరం, జులై 1, ప్రభాతవార్త :** జమ్ముకాశ్మీర్‌లో యుద్ధట్యాంకర్‌పై లద్దాక్ నదిదాటుతూ ప్రమాదానికి గురై మృతిచెందిన జవాన్‌ల మృతదేహాలు స్వస్థలాలకు చేరుకున్నాయి. శుక్రవారంరాత్రి ఐదుగురు జవాన్‌ల బృందం టి72 యుద్ధట్యాంక్‌లో లద్దాక్ నది దాటుతుండగా, ఆకస్మాత్తుగా నదిలో నీటిప్రవాహం ఉధృతం కావటంతో ట్యాంకర్ నీటి ప్రవాహంలో కొట్టుకు పోయింది. సహాయక బృందాలు కాపాడేదుకు ప్రయత్నాలు చేసినా నదీ ప్రవాహం ఉధృతంగా ఉండటంతో కాపాడలేకపోయారు. ఈప్రమాదంలో జూనియర్ కమీషన్డ్ అధికారితో సహా మొత్తం ఐదుగురు దుర్మరణం చెందారు. వీరిలో కృష్ణాజిల్లా పెడన మండలం చేవేంద్రకు చెందిన సాదరబోయిన నాగరాజు, బాపట్లకు చెందిన సుభాన్‌ఖాన్, ప్రకాశంజిల్లా గిద్దలూరుకు చెందిన యంఆర్కె.రెడ్డిలు మృత్యువాత పడ్డారు. వీరి మృతదేహాలను న్యూఢిల్లీ నుండి వాయుసేన ప్రత్యేక విమానంలో సోమవారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయానికి తరలించారు.


జవాన్‌ల మృతదేహాలకు నివాళులర్పిస్తున్న ఆర్మీ అధికారులు

విమానాశ్రయం టెర్మినల్ వద్ద జవాన్‌ల మృతదేహాలకు ఆర్మీ అధికారులు బ్రిగేడియర్ వెంకటరెడ్డి, లెఫ్టినెంట్ కల్నల్ సురేంద్రన్‌లు అంతిమ నివాళులర్పించారు.

రాష్ట్రగవర్నర్ తరుపున గవర్నర్ ఏ.డి.సి మేజర్ దీపక్‌శర్మ జావన్‌ల మృతదేహాలున్న శవపేటికలపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో జవాన్‌ల మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించారు.

# ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. నేటి నుంచి 7వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. జులై 4 నుంచి 10 వరకు ధ్రువపత్రాల పరిశీలన, 8-12 వరకు కోర్సులు, కళాశాలల ఎంపిక కోసం ఆప్షన్ల నమోదుకు అవకాశం ఇచ్చారు. 13న ఆప్షన్ల మార్పు, 16న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

సీట్లు పొందిన అభ్యర్థులు 17-22లోపు కాళాశాలల్లో చేరాల్సి ఉంటుంది.

జులై 19నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఇటీవల కన్వీనర్ నవ్య ప్రకటించారు.

# శ్రీకాళహస్తిలో నిత్యకళ్యాణం పచ్చతోరణం

**శ్రీకాళహస్తి, జులై 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ఉదయం నుంచి భక్తుల సంబరం కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పునీతం కాగా, రాహుకేతుదోష నివారణ పూజలతో ఉపశమనం కల్గింది. ఆలయానికి వచ్చిన భక్తులకు సుదర్శనం కోసం కొత్తగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఇఓ మూర్తి సిబ్బందిని పరుగులు తీయించారు. మృత్యుంజయస్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపధ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది.

# కొత్త చట్టాల అమలుపై న్యాయవాదుల నిరసన



జగ్గయ్యపేట కోర్టు ఎదుట నిరసన వ్యక్తంచేస్తున్న న్యాయవాదులు

**జగ్గయ్యపేట, జులై 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం సోమవారం నుండి ప్రారంభించిన కొత్త చట్టాల అమలును వ్యతిరేకిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ కొత్త చట్టాలు భారతీయ నాగరిక సురక్ష, భారతీయ సాక్ష్య అధినయం, భారతీయ న్యాయ సంహిత ఇవి పోలీసు వ్యవస్థకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు. సామాన్యులు ఇబ్బందిపడే రీతిలో ఉండటం వలన తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కాగా ఈనిరసన కార్యక్రమంలో న్యాయవాదులు సామినేని వెంకటేశ్వరరావు, బి వెంకట్రామయ్య, పి సత్యశ్రీనివాసరావు, దామాల సంతోష్, యర్రమాసు ధనుంజయుడు, టిఎల్ నరసింహారావు, జి శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు, ఎం గోపీనాథ్, ఎం కృష్ణయ్య, కరణం నరసింహారావు, మెట్టెల ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, చిన్న గాంధీ, శ్రీనివాసవి, పి నాగరాజు, ఆర్‌విఎల్ నారాయణ, భిక్షమయ్య, హనుమంతరావు, దాసరి నాగేశ్వరరావు, రాజశేఖర్, ఆదినారాయణ, శేషకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు-హుబ్లీ రైలు పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జులై 1 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా గుంతకల్లు-హుబ్లీ-గుంతకల్లుల మధ్య రద్దు చేసిన పాసింజర్ రైలు సర్వీసులను సోమవారం(నేటి) నుంచి పునరుద్దరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని హొస్పేట-బళ్లారి సెక్షన్‌లో రైలు మార్గం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను తోరణగల్లు-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈపనులు పూర్తి కావడంతో గుంతకల్లు-హుబ్లీ-గుంతకల్లుల మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను సోమవారం నుంచి పునుద్దరించారు. ఈ రైళ్ల నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హుబ్లీ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07337 పాసింజర్ రైలు ప్రతి రోజు ఉదయం 7:45 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2:10 గంటలకు గుంతకల్లు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి హుబ్లీ వెల్లే నెంబర్ 07338 షాపింగ్ రైలు మధ్యాహ్నం 02:40 గంటలకు గుంతకల్లు నుంచి బయల్దేరి రాత్రి 10:00 గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

# జీవనాడికి జీవంపోసేందుకు చర్యలు
### నిపుణుల బృందం రెండవ రోజు పర్యటన, దిగువ కాఫర్‌డ్యాం సందర్శన


పోలవరం ప్రాజెక్టులో నిపుణుల బృందం పరిశీలన

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా** పోలవరం ప్రాజెక్టులో లోపాలను గుర్తించి పనులను తిరిగి పునరుద్దరించటానికి వేగంగా పూర్తి చేయటానికి కేంద్ర జలవనరులశాఖ అంతర్జాతీయ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ బృందం సోమవారం రెండవ రోజున మరింత లోతుగా అధ్యయనం చేసింది మరో రెండు రోజులుపాటు నిపుణులతో పాటు రాష్ట్ర జలవనరుల సలహాదారులు ఇంజినీర్లు కలిసి మరిన్నీ విషయాలపై అధ్యయనం చేయటం, సాంకేతిక లోపాలను నమోదు చేయటానికి కృషి జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టులో కాఫర్‌డ్యాం, డయాఫ్రంవాల్, గ్యైట్‌బండ్ ప్రధానంగా దెబ్బతిన్నాయని చంద్రబాబు పర్యటనలో గుర్తించారు. జీవనాడి వినియోగంలోకి రావటానికి మరో నాలుగు సీజన్లు పడుతుందని తేల్చారు పోలవరంపై ఆ తర్వాత శ్వేతపత్రం కూడా విడుదల చేసారు ఈ నేపద్యంలో అంతర్జాతీయ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసారు. గియాస్ ఫ్రాంకో, డీసిస్కో , సీస్, డేవిడ్ బి పాల్, రిచర్డ్ డోనెల్లి బృందం పోలవరాన్ని చేరుకొని తొలిరోజు కొంతమేర అన్వేషణ జరిపారు సోమవారం మరిన్నీ పాయింట్లలో వారు పరిశీలన చేసారు. జలవనరుల ఇంజినీర్లు అందించిన ఫోటోలను, మ్యాపులను పరిశీలించారు. గ్యాప్1 నిర్మాణ ప్రాంతాన్ని చూసారు డయాఫ్రంవాల్ దాదాపు 70శాతం దెబ్బతిన్న విషయం తెలిసిందే దీనిని మరమ్మతు చేయటానికి రూ.446 కోట్లు ఖర్చుకాగలదని అంచన వేసారు అదికూడా పూర్తి భరోసా ఇవ్వలేని పక్షంలో రూ.996కోట్లతో తిరిగి నిర్మించాల్సి వస్తుందని ఓ అంచనాకు వచ్చారు. నిపుణుల బృందం ఎగువ కాఫర్‌డ్యాం ప్రాంతాన్ని పరిశీలించారు వారికి పరిస్థితిని సీడబ్యుసి డిప్యూటి డైరెక్టర్ అశ్వినీ కుమార్ వర్మ వివరించారు ఎగువ కాఫర్‌డ్యాంపై మూడు చోట్ల జరుగుచున్న జియో టెక్నికల్ కోర్ పరిశోధన పనులను, మట్టి నమూ నాలను సేకరిం చారు నాలుగు రోజులు పాటు డ్యాం మొత్తం పరిశీలించి ఏ ఏ విభాగాలకు నష్టం జరిగింది వాటిని పునరుద్దరించటానికి వీలవు తుందా లేదా కొత్తగా నిర్మిం చాలి ఇందుకు ఎంత సమ యం అవుతుంది మొత్తం అంచనా ఖర్చు ఏ మేరకు పెరుగుతుందనే అంశాలపై నిపుణులు బృందం పూర్తి నివేదికను తయారు చేస్తుంది అప్పటికి గానీ పోలవరం ఎప్పటికి పూర్తి చేయగలరని విషయాన్ని స్పష్టంచేయడం సాధ్యం కాదని ఇంజినీర్లు చెబుతున్నారు నిపుణుల బృందంతో ప్రాజెక్టు ఇన్‌చార్జ్ సిఇ కె.నరసింహా మూర్తి కలిసి అన్నీ వివరాలు చెబు తున్నారు వారి వెంట రాష్ట్ర జలవనరుల సలహాదారు వెంకటేశ్వరరావు వున్నారు రాష్ట్ర జలవనరులు మంత్రి నిమ్మల రామానాయుడు పెన్షన్ల పంపిణీలో గత రెండు రోజులుగా నిమగ్నమై వున్నారు ఆయన బృందాన్ని బుధవారం కలిసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. నిపుణుల బృందం పర్యటన పూర్తిచేసి సమగ్ర నివేదిక ఇస్తే తప్ప పోలవరం తూట్లు బయటపడవు. కేంద్ర జలసంఘం నిపుణులతోపాటు వ్యాప్కోస్, బావర్, కెల్లర్ ,మేఘా కంపెనీ ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఆ తర్వాత నైపుణ్య ఏజెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ నిపుణుల బృందం చర్చించనున్నారు. పోలవరం ప్రాజెక్టులో ఏర్పడిన పెను సవాళ్ళను అధికమించేందుకు అంతర్జాతీయ డిజైన్ ఏజెన్సీ అఫ్రీ సాయాన్ని కూడా తీసుకున్నారు. డ్యాం భద్రత, పటిష్టతపై కేంద్ర జలసంఘం కూడా ఇప్పుడు బాగా దృష్టిపెట్టినట్లు ప్రస్తుత పరిస్థితులు చెబుతున్నాయి.

### ఇద్దరు ఎమ్మెల్యేలను ప్రభుత్వవిప్‌లుగా ప్రకటించాలని సిఎం చంద్రబాబుకు డిప్యూటీ సిఎం పవన్‌లేఖ

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త,ప్రతినిధి:** శాసనసభలో తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌ఏలను ప్రభుత్వవిప్‌లుగా ప్రకటించాలని ఏపీలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిలో భాగస్వామి జనసేన కోరుతుంది. ఆ మేరకు ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబునాయుడికి సోమవారం లేఖ రాసారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను విప్‌లుగా నియమించాలని పవన్ కల్యాణ్ కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ కూటమికి 163 సీట్లు ఉన్నాయి,.అందులో జనసేన పార్టీకి 21 ఎంఎల్ఏ సీట్లు ఉన్నాయి. జనసేన పార్టీకి పంచాతీరాజ్‌తో సహా పలు కీలకశాఖలతో ఉప ముఖ్యమంత్రి పదవిని పవన్ కల్యాణ్‌కి, పౌరసరఫరాల శాఖను నాదెండ్ల మనోహర్‌కి, సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖలతో కందుల దుర్గేష్‌లకు మంత్రి పదవులను కేటాయించారు. ఇప్పుడు తాజా రెండు విప్‌లను ఆ పార్టీ అడుగుతుంది. విప్ పదవులు నిర్వహించే వారికి కెబినెట్ హోదా ఉంటుంది. జనసేన ఇప్పటి దాకా డిప్యూటీ స్పీకరు పదవి రేసులో ఉందని భావించారు. విప్ పదవులు అడుగుతుండటంతో డిప్యూటీ స్పీకరు రేసులో జనసేన ఉండకపోవచ్చునంటున్నారు. మరో పక్క పవన్ సీఎం చంద్రబాబుకు రాసిన లేఖ కేవలం అభ్యర్ధన మాత్రమేనని జనసేన పార్టీ వర్గాలే చెబుతున్నాయి.

# చంద్రబాబు, లోకేష్‌లకు పెనుమాకవాసుల ఆత్మీయ స్వాగతం



**అమరావతి,జులై 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో సోమవారం ఉదయం పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వా, తాతల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన సిఎం చంద్రబాబునాయుడు, 3 నెలల ఎరియర్స్ కలిపి రూ.7వేలు పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇలాఖాలో పెంచిన పెన్షన్ల అందజేత కార్యక్రమానికి సిఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇక్కడి అవ్వా, తాతల్లో ఆనందం వెల్లివిరిసింది. చంద్రబాబునాయుడు, లోకేష్ గ్రామంలోకి రాగానే అడుగడుగునా ఇరువురికి గ్రామస్థులు స్వాగతం పలికారు. పెనుమాక కూడలి నుంచి నేతలిద్దర కాలినడకన గ్రామస్థులందరనీ ఆప్యాయంగా పలకరిస్తూ పాములు నాయక్ ఇంటివద్దకు చేరుకున్నారు. పెనుమాక ఎస్టీ కాలనీకి చెందిన పాములు నాయక్‌కు వృద్ధాప్య పెన్షన్, ఆయన కుమారైకు వితంతు పెన్షన్‌ను మంత్రి లోకేష్ సమక్షంలో సిఎం చంద్రబాబు అందజేశారు. ఈసందర్భంగా పాములు నాయక్ కుటుంబ సభ్యులు తమకు ఇల్లులేదని చెప్పగా, అక్కడికక్కడే సిఎం ఇంటి మంజూపరు పత్రం అంద జేయటంతో వారి ఆనందానికి అవధు ల్లేకుండా పోయాయి. ఈసందర్భంగా నాయక్ కుటుంబ సభ్యులు ఇచ్చిన తేనీరు స్వీకకరించిన సిఎం చంద్రబాబు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడారు. టిడిపి 1985లో మంగళగిరిలో గెలిచిందని, ఆ తర్వాత గెలవలేదన్నారు. 2019లో 5350 ఓట్లతో తాను ఓడిపోయానని అన్నారు.

అయినా నియోజక వర్గాన్ని వీడకుండా సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టి మంగళగిరి నరపజలకు అండగా నిలిచానని అన్నారు. తనను ఇక్కడి ప్రజలు రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించారన్నారు.

# రాష్ట్రంలో దిశ యాప్ పేరు ఇక విమెన్ సేఫ్టీగా మార్పు - హోంమంత్రి అనిత



**విజయవాడ జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ దిశ యాప్ పేరును మార్చారు. ఈ పేరు ఇక విమెన్ సేఫ్టీ పేరుతో కొనసాగుతుందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా దిశ మాదిరిగానే ఈ యాప్‌ను వినియోగించుకో వచ్చునని ఆమె స్పష్టం చేసారు. ఇప్పటికే ఈ యాప్‌లోడ్ చేసుకున్న వారంతా విమెన్ సేఫ్టీ పేరిట మార్పు జరిగినట్లు గమనించవచ్చునన్నారు. సోమవారం విశాఖ పట్టణం వెళ్తూ విజయవాడ(గన్నవరం) ఎయిర్‌పోర్ట్‌లో మీడియాతో మాట్లాడారు విజయవాడ నుంచి రోడ్డు మార్గన గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆమె మాట్లాడుతూ రాష్ట్రమంతటా ఈ రోజు పండుగ వాతావరణం నెలకొని ఉందన్నారు. వృద్దుల పెన్షన్లతో పాటు వివిధ రకాల ఫించన్లను పెంచి ఇస్తామన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చారు. . పెంచిన పెన్షన్ 4000 రూపాయలతో పాటు, ఎన్నికల సమయంలో మూడు నెలల కలిపి మొత్తం 7000 రూపాయలు పెన్షన్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో ఆడపిల్లల పట్ల అమానుషంగా ప్రవర్తించే వారిని తీవ్ర స్థాయిలో అణచివేస్తామన్నారు. ఇష్టమొచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు, మార్ఫింగ్‌లు పెట్టి లైంగికంగా వేధించే వారిని వదిలిపెట్టే పనిలేదన్నారు. ఈ విషయంలో చాలా కచ్చితంగా ,కఠినంగా ఉంటామన్నారు. రౌడీయిజాన్ని అణచివేస్తామన్నారు. ఎవ్వరు ఎవ్వరి హక్కులకు భంగం కలిగించాలని చూసినా సహించమన్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిపాలన కొనసాగిస్తాం హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత ప్రభుత్వంలో అమాయకులపై పెట్టిన అక్రమ కేసులుపై సీఎం చంద్రబాబుతో చర్చించిన తరువాత చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికి వైకాంగ్రెస్ మూకల అరాచకాలు ఆగలేదని, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రైల్వే ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయుల భర్తీకై నోటిఫికేషన్
### - దరఖాస్తులకు 12 చివరి తేది

**గుంతకల్లు రైల్వే, జులై 1 ప్రభాతవార్త** ప్రస్తుత విద్యా సంవత్సరంలో అనంతపురం జిల్లా గుంతకల్లులోని దక్షిణ మధ్య రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పో స్టులను భర్తీ చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. పాఠశాలల్లో తెలుగు, మ్యాథ్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి ఖాళీగా ఉన్న టిజిటి ఉపాధ్యాయ ప ఓస్టులను భర్తీ చేసేందుకు 2024-25 విద్యా సంవత్సరానికిగాను 18-65 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు, ఆయా సబ్జెక్టులలో అర్హులైన వ ఆరు తమ తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను తమ విద్యార్హతల సర్టిఫికెట్స్‌లను తమ స్వీయ అటేస్టేషన్‌తో కవర్‌పై తాము ఏ పోస్టుకు దరఖాస్తు చేసుకుంటున్నారో స్పష్టంగా రాసి ది సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, డిఆర్ఎం కార్యాలయం, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు-515801 చిరుమానాకు ఈ నెల 12వ తేది దరఖాస్తులను పంపాల్సి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు మౌఖిక, వైద్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.26,250ల రెమ్యునరేషన్ చెల్లించనున్నట్లు అధికారులు తమ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# రూ.23 కోట్ల వ్యయంతో
# కాటవరం ఎత్తిపోతల ఆధునికీకరణ



**సీతానగరం జూలై 1 ప్రభాతవార్త.** మండలంలో కాటవరం ఎత్తిపోతల పదకాన్ని రూ 23కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో ఆధునికీకరణ చేపట్టేందుకు నివేదికలు సిద్ధం చేసి ఆమోదం కోసం జలవనరుల శాఖ కు పంపించామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. కాటవరం ఎత్తిపోతల పథకం నుంచీ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి మోటార్ల స్విచ్ ఆన్ చేశారు. గత ప్రభుత్వంలో సాగునీటి పధకాలను ఆ ప్రభుత్వం పూర్తిగా విస్మరించి రైతులకు అన్యాయం చేసిందని ఈ ప్రభుత్వంలో రైతులకు చివరి ఎకరాకు కూడా సాగు నీరు అందిస్తామని అన్నారు. 2800ల ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ పధకం పరిధిలో ఈ రోజు 1200ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రెండు మోటార్ల ద్వారా నీటిని విడుదల చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టూరి రంగారావు కూటమి నాయకులు, డిఈ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.





# మాటిచ్చారు... పంపిణీ చేశారు

## గ్రామ గ్రామాన పింఛన్ హెూరు - ఎన్డీఏ కూటమి జోరు



**రౌతులపూడి, జూలై 1 ( ప్రభాతవార్త ):** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ప్రతి అవ్వ తాతకు 4000 రూపాయలు పింఛన్ అందజేస్తానని ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటిచ్చారు. అంతేకాకుండా ఏప్రిల్, మే, జూన్ నెలల కు 3000 రూపాయలు కలిపి 7000 రూపాయలు పింఛన్ను ఇస్తానని చెప్పారు. ఆ మాట ప్రకారం పించన్ దారులకు సోమవారం 6 గంటలకే తలుపు తట్టి పింఛన్ పంపిణీ చేశారు. అధికారం చేపట్టి నెల రోజులు కాకముందే ఎన్నికల హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గ్రామ గ్రామాన అభినందనలు వెలువెత్తాయి. పింఛన్ల పంపిణీ లో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలుజోరుగా పాల్గొన్నారు. గ్రామ గ్రామాన పండగ వాతావరణం లా సందడి చేశారు. పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ నవ్వులు చిందించారు. పింఛన్ అందించిన వారికి చేతులు జోడించి నమస్కరించారు. మండలంలోని పల్లపు చామవరం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొని ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అవ్వ తాతలను ఆప్యాయతతో పలకరించి పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఎండిఓ ఎం ప్రేమ్ సాగర్, సర్పంచ్ నందమూరి రాజా పాల్గొన్నారు. ములగపూడిలో మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ తమరాల సత్యనారాయణ, బీబీపట్నంలో పైల రామకృష్ణ, ఉప్పం పాలెం లో నాగం రాము, ఎనుముల రాజా, ఎనుముల చినబాబు, ఎస్ అగ్రహారంలో బుద్దాల శ్రీనివాసరావు, డీజే పురంలో పల్లా సూరిబాబు, గు మ్మ రేగుల లో పసగడుగుల వెంకటరమణ, రౌతులపూడిలో పైల అశోక్, రాజవరంలో లాలం రాజేశ్వరి, మెరక చా మవారం లో జట్ల రాజా తదితరు లు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, జూలై 01 (ప్రభాతవార్త) :** అతిసారా వ్యాధి ప్రబలకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కనీస జాగర్తలు తీసుకుంటే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం అతిసార నియంత్రణ మాసోత్సవాలలో భాగంగా ఊబలంక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐ.డి.ఎఫ్.సి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చన్నారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ నేటినుండి ఆగస్టు 30 వరకు జరిగే మసోత్సవాలలో భాగంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో అతిసారా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తారని, చిన్నపిల్లలు ఉన్న ప్రతి ఇంటికి ఒఆర్ ఎస్, జింక్ మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, మాజీ డిసిఎమ్మెస్ చైర్మన్ కే.వీ సత్యనారాయణ రెడ్డి, బండారు సంజీవ్, వైద్యాధికారులు డా.ఎస్కె హసీనా, డా.స్వాతి, డా.సాయిలేఖ, డా.శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్లు కె సామ్యూల్ రాజు, ఎస్ రుద్రరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా పింఛన్లు పంపిణీ : కలెక్టర్ హిమాన్షు



**అమలాపురం,జూలై1,ప్రభాతవార్త.** నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పథకం నిలుస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం అమలాపురం 29వ వార్డు విద్యుత్ నగర్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం లో సోమవారం ఆరంభ మైందన్నారు. వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు,కల్లు గీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు,డప్పు కళాకారులు, హిజ్రాలు వంటి 11 రకాల లబ్ధిదారుల పింఛను పెంచి అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం ద్వారా సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు.జిల్లా వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తోందన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్రమణి,కమిషనర్ ఎస్ మనోహర్, 29వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ,టీడీపీ రాష్ట్ర మీడియా ప్రతినిది మాకిరెడ్డి పూర్ణిమ, వార్డ్ సచివాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాది సాధింపుల ప్రభుత్వం కాదు

## గొల్లప్రోలులో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**౦౦ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూలై 1 (ప్రభాతవార్త):** రాష్ట్రాభివృద్ధి.. ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను. ప్రజలంతా జనసేనను వంద శాతం విశ్వసించారు.వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు.సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.రూ.3 వేల పింఛనును రూ.4 వేలకు పెంచి.ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ మేరకు గత మూడు నెలలకు సంబధించిన రూ.3 వేలు కలిపి మొత్తంగా రూ.7 వేలు పింఛను పంపిణీ చేశారు.పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు మేడిశెట్టి నాగమణి కి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాదకబాధకాలు తెలుసుకున్నారు.సోమవారం సాయంత్రంలోగా పింఛన్ల పంపిణీ అయిపోతుంది. అరకొర మిగిలితే రేపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు.కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరూ గర్వించేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. నేను రెండు తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తాను. రాష్ట్ర అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు వెళతాను. రేపటి తరాలకు భరోసానిచ్చేలా బాటలు వేస్తాను” అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పిఠాపురం నియోజక వర్గం జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బీజేపీ ఇంఛార్జి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ ..



**ప్రత్తిపాడు జూలై 1 ప్రభాతవార్త :** ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో అతిసార వ్యాధి ప్రభలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై డా.శివకృష్ణ, వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు.కార్యక్రమంలో భాగంగా వైద్య బృందం గ్రామస్తులు వాతావరణ మార్పులు,వర్షాలకు అతిసార వ్యాధి ప్రభలే అవకాశం ఉందని ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండి వేడి చేసి వడ కాసిన నీరు త్రాగాలి అని అన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ అధికారులు పారిశుధ్య పనులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి అన్నారు. కలుషిత జలాలు నుండి ప్రజారోగ్యం కాపాడుకొనే చర్యలు చేపట్టాలి అని,ఎక్కడ అలసత్వం ప్రదర్శించవద్దు అని,నిత్యం అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు పట్ల వైద్య బృందం నిరంతర పర్యవేక్షణ ఉండాలి అని, తల్లిదండ్రులలో అవగాహనా పెంచాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఎన్డిఏ శ్రేణులు పాల్గొన్నారు.

# అపస్మారక స్థితిలో వ్యక్తి మృతి



**గోకవరం జూలై 1 ప్రభాత వార్త** అపస్మారక స్థితిలో వ్యక్తి మృతి చెందినట్లు గోకవరం పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేయబడింది, ఇందుకు సంబంధించిన వివరాలు ఇలాగ ఉన్నాయి, గోకవరం మండలంలోని , గాదెల పాలెం చర్చి వద్దకు ఊరు పేరు తెలియని వ్యక్తి వచ్చి గత కొంతకాలంగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నాడు సదరు వ్యక్తి, జూన్ 10వ తారీఖున తంటికొండ, గాదెల పాలెం గ్రామాల మధ్య అపస్మారక స్థితిలో పడిపోయి ఉండడాన్ని గమనించి గాదెలపాలెం గ్రామానికి చెందిన ముత్యం వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఆటోలో రాజమండ్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు సదరు వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం చనిపోయారు చనిపోయిన వ్యక్తి వివరాలు కనుగొనగా అతని పేరు దేవ కుమార్ గా వైద్యులకు చెప్పినట్లు తెలియ వచ్చినది సంబంధిత వ్యక్తి మృతి పై గోకవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హెడ్ కానిస్టేబుల్ వీర్రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల తోడుగా - ఎన్టీఆర్ భరోసా'

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ

## శంఖవరంలో మేళతాళాల మధ్య పింఛన్ల పంపిణీ



**శంఖవరం జూలై 1 ప్రభాతవార్త** పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ల సొమ్మును పెంచాలనే నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మండల కేంద్రమైన శంఖవరంలో టిడిపి నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉండే రూ. 3000 పింఛను రూ. నాలుగు వేలకు పెంచడంతోపాటు పెరిగిన పింఛన్ గడచిన మూడు నెలల బకాయి కలిపి రూ 7000 చొప్పున పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దివ్యాంగుల పింఛన్ రూ 3000 నుంచి రూ. 6 వేలకు పెంపుదల చేశామన్నారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయంతో పేద ప్రజలంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హత కలిగి ఉండి ఎవరికైనా పింఛన్ అందకపోతే అధైర్య పడవద్దని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లను పంపిణీ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. .పేద ప్రజల్లో మనోధైర్యం భరోసా కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పింఛన్లను పెంపుదల చేసి ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే పంపిణీ చేసేలా ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. గ్రామంలో భాజా భజంత్రీలు మధ్య ఉరిగింపుగా పింఛన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ పర్వత కృష్ణ ఏళ్ల జగదీష్ అంబటి రాంబాబు పర్వత సుభాష్ ఉల్లి వీరభద్రరావు బుర్ర వాసు జట్ల శ్రీను మండల పార్టీ అధ్యక్షులు జనసేన నాయకులు మేకల కృష్ణ గాబు సుభాష్ కీర్తి కుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తోంది.. : ఎమ్మెల్యే గిడ్డి..



**అంబాజీపేట, జూలై 1, ప్రభాతవార్త..** నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా ఫించన్ల లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తోందని, ఎన్డీయే కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా ఎన్టీఆర్ బరోసా సామాజిక ఫించన్ల పంపిణీ చేయడం జరిగిందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని మాచవరం గ్రామ పంచాయితీ పరిధిలోని అంబాజీపేట శ్రీ వీరభద్రా టాకీస్ సమీపంలోని శివపురంలో ఎంపీడీఓ జి.సరోవర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఏమైతే హామీనిచ్చామో అన్ని కూటమీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అంతకుముందు మాచవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఎంపీడీవో సరోవర్ మాట్లాడుతూ మండలంలో 9383 మంది పింఛను లబ్ధిదారులు ఉన్నారని, సోమవారం సాయంకాలం 5 గంటలు దాటే సమయానికి సుమారు 95 శాతం మందికి పింఛన్ల పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె. విమలకుమారి, పంచాయతీ కార్యదర్శి జి జి వి కె కుమార్, సర్పంచిలు నాగాబత్తుల శాంతకుమారి, జల్లి బాలరాజు, నాయకులు నామన రాంబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, దాసరి వీర వెంకట సత్యనారాయణ, గణపతి వీర రాఘవులు, బొంతు గంగాధరరావు, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి సాయికృష్ణ, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, చిన్నం బాల విజయారావు, పెదపూడి శ్రీను, దొమ్మేటి రామారావు, రవణం రాము, దొమ్మేటి శ్యామ్, కొప్పినీడి ఈశ్వరరావు, మంద రాజేష్, యలమంచిలి బుచ్చిబాబు,కత్తుల బాబులు, మట్టపర్తి సోమేశ్వరరావు, ఈతకోట సత్యనారాయణ, తాటికాయలు శ్రీను సచివాలయం -1 కార్యదర్శి ధనలక్ష్మి, ఉద్యోగి రవణం నాగలక్ష్మి భవానీ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న రాకతో పేదలకు మంచి జరిగిందన్న మంత్రి సుభాష్



**కె.గంగవరం జూలై 01(ప్రభాతవార్త):** రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం పాణింగపల్లి గ్రామం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని ఇంటింటికి వెళ్లి అర్హులైన పేదలకు,వికలాంగులకు పింఛన్లు అందజేశారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని సుభాష్ తెలియజేశారు.లబ్ధిదారులకు ప్రతి నెల రూ. 4వేలు పింఛన్లు తమ ప్రభుత్వం ఇవ్వడం వలన పేదలకు మంచి చేకూరుతుందని కొనియాడారు.చంద్రన్న పాలనలో నిరుపేదలను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం ప్రజలకు పింఛన్లు అందజేయడంలో విఫలమైందని విమర్శించారు.రూ. 7వేలు ఒకేసారి రావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు ప్రజలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సచివాలయం సిబ్బంది,కొత్తపల్లి మర్రాజీ,నాగేంద్రరావు,సలాది రమేష్ పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు



**జగ్గంపేట జూలై 1 (ప్రభాతవార్త):** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. స్వర్గీయ చెక్కపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి అల్లుడు జ్యోతుల నవీన్, కుమార్తె లక్ష్మీదేవి, మనవడు అనీష్ నెహ్రూ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ప్రారంబించి పేదలకు అన్నం వడ్డించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ కూటమి ప్రభుత్వ ఘనత

## కొత్తపేట ఎమ్మెల్యే: సత్యానందరావు



**కొత్తపేట టౌన్ జూలై 1 ప్రభాతవార్త** ఇచ్చిన హామీ అమలు చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే నెలలో రూ.7000 చొప్పున పెన్షన్లు పంపిణీ చేయడం చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జూలై నెలకు సంబంధించి సోమవారం కొత్తపేట నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. కొత్తపేట మండలంలోని తన స్వగ్రామం వాడపాలెంలో ఎమ్మెల్యే సత్యానందరావు కూటమి నేతలతో కలిసి లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్లు అందజేసారు. తన సోదరుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి గ్రామంలోని తుపాకుల నాగమణి, కడలి సత్యవతి, ననుబోలు సత్యవతి, వీధి రవికుమార్ తదితరులకు బండారు పెన్షన్లు పంపిణీ చేశారు. అలాగే కొత్తపేటలోని శ్రీనివాస పేట, తదితర గ్రామాల్లో కూడా తెలుగుదేశం,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బండారు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చంద్రబాబు విడతల వారీగా కాకుండా ఒకేసారి రూ.3000 పెన్షన్ రూ.4000 చేయడంతో పాటు దివ్యాంగులకు రూ.3000 నుంచి రూ.6000కి, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ.5000 నుంచి రూ.15,000కి పెంచి ఈరోజు రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4400 కోట్ల రూపాయల మేర పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో 44 వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.30 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో అందజేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం మాదిరిగా విడతల వారీగా కాకుండా ఒకేసారి పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కరరావు, టీడీపీ నాయకులు మిద్దె ఆదినారాయణ, రొట్టా రమణ, షేక్ అబ్బు, షేక్ అస్లాం తదితరులు పాల్గొన్నారు. గ్రామ గ్రామాన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గిడ్డికి ఘన స్వాగతం..

**ప్రమాణ స్వీకార అనంతరం తొలిసారి వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే..**



**అయినవిల్లి, జూలై 1, ప్రభాతవార్త :**
పి.గన్నవరం నియోజవర్గ శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటిసారిగా అయినవిల్లి లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు ఆలయ అర్చక స్వాములు , సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. తొలుత ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే గిడ్డి కి ఆలయ ఈవో సత్యనారాయణ రాజు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నారికేల స్వామిగా పిలువబడే వినాయకునికి ఎమ్మెల్యే నారికేలం సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు అందించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామివారి చిత్రపటమును అందజేసారు. దర్శన అనంతరం అయినవిల్లి గ్రామ పంచాయితీ పరిధిలో పలువురి పెన్షన్ లబ్దిదారులకు 7000/- రూపాయలను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నామన రాంబాబు,మద్దాల సుబ్బారావు, గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ, చిట్టూరి శ్రీనివాసరావు, వాసంశెట్టి కుమార్, వాసంశెట్టి వరలక్ష్మి, అక్కిశెట్టి దుర్గారావు అధిక సంఖ్యలో టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మాటకు కట్టుబడి పెన్షన్‌లు పంపిణీ

**-జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి**



**జగ్గంపేట/గండేపల్లి జూలై (ప్రభాతవార్త):**
జగ్గంపేటలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అందజేస్తున్న ఏడువేల రూపాయలు పెన్షన్ సొమ్ములను లబ్ధిదారులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అందజేశారు.రమేష్ జనసేన,టిడిపి,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ సొమ్ములను అందజేశారు. కూటమి ప్రభుత్వం మాటకు కట్టుబడి పెంచిన ఒక్కసారిగా నేరుగా లబ్ధిదారులకు అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ సివిల్ విభాగంలో సదస్సు



**గండేపల్లి జూలై 1 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "కన్స్ట్రక్ట్ ప్రో - బిల్డ్ యువర్ డ్రీం హోమ్" అనే సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్ స్పాన్సర్ గా సహకారిగా ఉన్నారు. ఈ సదస్సుకు సురేష్ కుమార్, రీజినల్ టెక్నికల్ మేనేజర్, అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ షేక్ ఖదీర్, టెరిటోరియల్ మేనేజర్ ఫర్ టెక్నికల్ అండ్ కస్టమర్ సొల్యూషన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్, రాజమండ్రిముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం కో ఆర్డినేటర్ గా బి. రామ్ సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యవహరించారు.డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. డోలా సంజయ్,సివిల్ విభాగాధిపతి డా. బి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## నిరు పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పింఛన్.



**మామిడికుదురు.జూలై 01 ప్రభాతవార్త.**
నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పథకం నిలుస్తో%శీ%దని రాజోలు,పి.గన్నవరం ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్,గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మామిడికుదురు గ్రామంలో దేవ వరప్రసాద్,నగరం గ్రామంలో గిడ్డి సత్యనారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమాలను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణాన్ని తలపించిందన్నారు 11 రకాల లబ్ధిదారుల పింఛను రూ.3000 నుండి రూ 4000 పెంచి అందించడం జరిగిందన్నారు. దివ్యాన్గులకు రూ.6000 పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం ద్వారా సరికొత్త అధ్యాయానికి నాంది పలికిం దన్నారు. ఇచ్చిన హామీ మేరకు గత ఏప్రిల్, మే, జూన్ బకాయిలు నెలవారీగా వెయ్యి చొప్పున రూ.3000 జూలై నెల పెంచిన పింఛన్ 4000 తో కలిపి ఒక్కొక్క లబ్ధిదారులకు 7వేల రూపాయలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం టీడీపీ ఇంచార్జ్ నామన రాంబాబు, సర్పంచ్లు గౌస్ మొహిద్దీన్,జాలెం రమణ కుమారి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తుని రోటరీ క్లబ్ సేవలకు రాష్ట్రస్థాయి అవార్డులు

**ఉత్తమ ప్రెసిడెంటుగా వర్మ - ఉత్తమ కార్యదర్శిగా కిషోర్ రెడ్డి**




**తుని, జూలై 1, ప్రభాతవార్త**
తుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గత సంవత్సర కాలంగా చేపట్టిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు, అందించిన సేవలకు రాష్ట్రస్థాయి అవార్డులు దక్కాయి. విజయవాడలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రోటరీ 3020 అవార్డ్స్ ప్రధానోత్సవం లో తుని రోటరీక్లబ్ 23 విభాగాలలో అవార్డులను సాధించిందని రోటరీ ప్రతినిధులు తెలిపారు.ఉత్తమ సేవలందించిన తుని రోటరీ ప్రెసిడెంట్ కే ఎన్ ఎల్ ఎస్ వర్మ అవార్డు పొందారు. అదే విధంగా ఉత్తమ కార్యదర్శిగా కె. కిషోర్ రెడ్డి అవార్డు పొందారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు(దత్తా ) చేతుల మీదుగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తుని రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వర్మ, కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డులు పొందడం ద్వారా మరింత బాధ్యత పెరిగిందన్నారు. అవార్డులు సాధించిన రోటరీ ప్రతినిధులను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## ఎన్టీఆర్ భరోసా ద్వారా 65 లక్షల మందికి లబ్ధి : ఎమ్మెల్యే జ్యోతుల

**గోకవరం జూలై 1,: ప్రభాత వార్త**



రాష్ట్రంలో 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా లబ్ధి చేకూరుతుందని సుమారు 4400 కోట్ల రూపాయల లబ్ధిదారులకు అందించడం జరిగిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు గొకవరం మండలంలో, సోమవారం తిరుమలయపాలెం, రంప ఎర్రంపాలెం, గోకవరంలో, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ పెన్షన్లు పంపిణీ జరుగు తుందని ఎటువంటి పార్టీ వివక్షత ఉండదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రంలో అసలైన సంక్షేమం ఉంటుందని అన్నారు గోకవరం ఠాణా సెంటర్లో వంతెన పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు గోకవరం నుండి తంటికొండ గుడి పై వరకు 3.75 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుంది, అదేవిధంగా గోకవరంలోని పోలవరం నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి జనసేన సర్పంచ్ లు ఎంపీటీసీలు,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు పింఛన్లు అందించిన ఎమ్మెల్యే యనమల దివ్య

**తుని, జులై 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పేరుతో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం తుని పట్టణంలో స్థానిక తారక రామ నగర్ లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తుని ఎమ్మెల్యే యనమల దివ్య మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి వృద్ధులకు పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కూసుమంచి శోభారాణి టిడిపి నేతలు మల్ల గణేష్, కుక్కడుపు బాలాజీ, దంతులూరి శ్రీనివాసరాజు,అల్లు రాజు, ఎస్కే వల్లి, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎక్సెన్స్ అవార్డుకు ఒడిగోస్ సి.ఈ.ఓ వినోద్ ఎంపిక

**కాకినాడ రూరల్,జూలై (ప్రభాతవార్త):**




స్థానిక రమణయ్యపేట ఏపీఎస్పీ సమీపంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న వి.జె. స్.ఎం.ర్. ఒడిగోస్ సంస్థ సీఈవో వారా వినోద్ కు తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు కు ఎంపికయ్యారు. హైదరాబాద్ హొటల్ రోయల్టన్ లో జరిగిన తెలంగాణ ఎక్సెన్స్ అవార్డు ప్రధానోత్సవం లో ఉత్తమ రీజినల్ సాఫ్ట్వేర్ ట్రైనింగ్ రిక్రూట్మెంట్ కంపెనీ అవార్డు టాలీవుడ్ నటి భూమికా చావ్లా చేతులు మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఒడిగోస్ కార్యాలయంలో వినోద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో సి.వై.ఫ్ డైరెక్టర్ మూర్తి రాజు ఒడిగోస్ మేనేజింగ్ పార్టనర్ వినోద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మూర్తి రాజు, పోస్టల్ నాయకులు వారా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు నమ్మకంతో కూడిన ప్రత్యేక శిక్షణ అందించడం వల్ల అవార్డు లభించదని ఒడిగోస్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఒడిగోస్ అవార్డు పట్ల డా.వంశి కృష్ణ రాజా, జంగా గగరిన్, వాసిరెడ్డి ఏసుదాస్, డా.పి.వి.వి.సత్యనారాయణ, బాలాజీ, జాషువు గిరి, మచ్చ బుజ్జి, జిం విల్సన్, మేరీ జ్యోతి, ఒడిగోస్ మేనేజర్ శిరీష, లారా, విజయ్, మౌలిక, మనోహర్ మరియు బోధనా సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు..

## ఇంటింటికీ " భరోసా" పంపిణీలో తెదేపా, జనసేన.



**సీతానగరం జూలై 1 ప్రభాతవార్త.**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. సీతానగరంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. వీరు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం జనసేన కూటమి ఇచ్చిన హామీ మేరకు వెయ్యి రూపాయలు ఒకే సారి పెంచడం, ముందు మూడు నెలలు కలిపి మొత్తం ఏడు వేలు ఇస్తామని ఇంటికి పెద్ద కొడుకుగా ప్రతీ ఒక్కరినీ ఆదుకుంటామని చెప్పిన విధంగా హామీని నెరవేర్చిన ఘనత చంద్రబాబునాయుడు దేనని ఆన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో నడిపించడం కూటమి వల్లే సాధ్యమవుతుందని అన్నారు. మండలంలో 90శాతం మందికి మొదటి రోజు పంపిణీ జరుగగా మొత్తం 11వేల 738మంది లబ్ధిదారులు వుండగా 7కోట్ల 79లక్షల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

**కొత్తపేట రూరల్ జులై 1,ప్రభాత వార్త**
ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని టిడిపి, జనసేన నాయకులు అన్నారు. కొత్తపేట మండలం కండ్రిగ గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కండ్రిగ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పింఛన్లను పెంచుతామన్న హామీని అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఉమ్మడి ప్రభుత్వం నెరవేర్చిందని టిడిపి జనసేన నాయకులు అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని త్వరలోనే ఉమ్మడి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బల సత్యనారాయణ, కడలి పార్థసారథి, బొక్కా రామ్మూర్తి, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, దోనబోయిన వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే సత్యనారాయణ

**పి. గన్నవరం జూలై 1 (ప్రభాత వార్త)** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి. గన్నవరం మండలంలోని పి. గన్నవరం, బెల్లంపూడి గ్రామాలలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లబ్ధిదారులకు ఇచ్చే పెన్షన్ ను రూ.3,000 నుండి రూ.4,000 లకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు కూడా పెన్షన్ ను ప్రభుత్వం పెంచిందన్నారు. మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, టిడిపి నాయకులు నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు, ప్రజాప్రతినిధులతో, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు కూడా లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు. ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో త్రిశూలపాణి నాయకులు వాసంశెట్టి కుమార్, పెచ్చెట్టి ఈశ్వర్, తాటికాయల శ్రీనివాస్, యడ్ల ఏసు, కర్రి బాబూరావు, పెదపూడి రాము, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యులు దినోత్సవం



**కొత్తపేట జులై 1 ప్రభాత వార్త**
జాతీయ వైద్యులు దినోత్సవం సందర్భంగా సోమవారం కొత్తపేట లో శ్రవణ నర్సింగ్ హోమ్ డాక్టర్ కాసిన గేయనంద శేషు బాబు(చిన్నం రాజు హాస్పిటల్)ని బీజేపీ రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం జేపీ మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్యం అందించడం లో పెరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న డాక్టర్ శేషుబాబు ని సన్మానించడం శుభపరిణామం అని జేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి,జిల్లా బీజేపీ కార్యదర్శి గొల కోటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్ ,మండల యువ మోర్చా అధ్యక్షుడు కిరణ్ ,మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి అన్యం సత్యనారాయణ ,టీడీపీ నాయకులు శ్రీఘ్రకొలపు గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..



**అంబాజీపేట,జూలై 1, ప్రభాతవార్త..**
కాలం మార్పులో భాగంగా వర్షాలు మొదలైనందున అతిసార వ్యాధి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అంబాజీపేట, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తెలిపారు. మండలంలోని అంబాజీపేట, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వి.గౌతమి, కె.ఎన్.శ్రీనివాస్,జి.వి. గీతాంజలిల ఆధ్వర్యంలో డయేరియా మాసోత్సవాల కార్యక్రమాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ నెల 1 నుండి ఆగస్టు 31 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. డయేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిది వరలక్ష్మి లు మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్,మందులు వంటివి అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు,పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, ఎంపీడీఓ జి.సరోవర్, తహసీల్దార్ జె.విమలకుమారి, పీహెచ్ఎన్ మేరీకృప, హెచ్వి శాంతకుమారి, హెల్త్ అసిస్టెంట్ ఎన్.మధుబాబు,కొర్లపాటి గోపి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, ఉందుర్తి నాగబాబు, సూదాబత్తుల రాము, మైలా ఆనందరావు, మట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రమేష్ కు ఎమ్మెల్యే నెహ్రూ సత్కారం



**జగ్గంపేట గండేపల్లి జూలై 1 (ప్రభాతవార్త):**
జాతీయ డాక్టర్స్ డే పురష్కరించుకుని జగ్గంపేట జయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ రమేష్ కి శుభాకాంక్షలు తెలిపి రమేష్ ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూలమాల శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఎక్స్‌పైరీ తేదీ చూస్తున్నారా?



మార్కెట్లో ఏ వస్తువు కొన్నా.. దానిపై తయారీ తేదీ, గడువు తేదీలు కచ్చితంగా రాసుంటాయి. అవి ఎప్పుడు తయారయ్యాయి? ఎంతకాలం వరకు వినియోగించడానికి సురక్షితం? అనే విషయాల్ని ఇవి తెలియజేస్తాయి. అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్/ యూజ్ బై అని కూడా కొన్నిటి మీద రాసుంటుంది. చాలామంది ఇది, గడువు తేదీ ఒకటేనేమో అని పొరబడుతుంటారు. కానీ ఈ రెండింటికీ స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు. లేబుల్‌ని సునిశితంగా పరిశీలిస్తే ఆ తేడాను ఇట్టే పసిగట్టేయచ్చంటున్నారు. మరి, అదేంటో తెలుసుకుందాం..

**రెండాంటి మధ్య తేడా ఏంటంటే...** మార్కెట్లో కొనే ఉత్పత్తులపై తయారీ, గడువు తేదీలు ఉంటాయన్న విషయం తెలిసిందే! అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్‌ని కూడా ఆయా సంస్థలు లేబుల్‌పై పేర్కొంటాయి. కానీ ఇది, గడువు తేదీ ఒకటేనేమోనని అనుకుంటారు కొందరు. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ అంటే...** ఒక ఉత్పత్తిని ఎన్ని రోజుల తర్వాత అస్సలు వాడకూడదో తెలియజేసే కాల పరిమితి. ఆ తర్వాత దాని ప్రభావం తగ్గిపోవడమే కాదు.. అది హానికరం కూడా అని దీని అర్థం.

**అదే షెల్ఫ్ లైఫ్ విషయానికొస్తే..** ఉత్పత్తిని తెరిచిన తర్వాత.. దాని లేబుల్‌పై పొందుపరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా సరైన నాణ్యతా ప్రమాణాలతో దాన్ని నిల్వ చేయడం/భద్రపరచడం చేస్తే అది ఎంత కాలం సురక్షితంగా ఉంటుందని తెలియజేసే సూచిక ఇది. ఉదాహరణకు 12ఎం అని ఉంటే.. దానికి 12 నెలల షెల్ఫ్ లైఫ్ ఉందని అర్థం! సాధారణంగా దీన్ని ఉత్పత్తిపై 'యూజ్ బై' లేదా సెల్ బై అనే పదాలతో సూచిస్తారు.

షెల్ఫ్ లైఫ్ దాటినప్పుడు ఒకవేళ గడువు తేదీ మీరకపోయినా ఆయా ఉత్పత్తుల్ని వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఆహారం, మందులు, కాస్మెటిక్స్. వంటి ఉత్పత్తుల్ని ఉపయోగించే క్రమంలో ఈ రెండు తేదీల్ని దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు. తద్వారా ఆహారం, అందంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

**నిల్వ చేయడమూ ముఖ్యమే!...** అయితే మార్కెట్లో కొన్ని ఉత్పత్తి ఏదైనా సరే.. వాటిపై పేర్కొన్న గడువు, షెల్ఫ్ లైఫ్ తేదీలకు అనుగుణంగా మన్నాలంటే దాన్ని నిల్వ చేసే లేదంటే భద్రపరిచే విషయంలో తగిన జాగ్రత్తలు



తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే వాటి నాణ్యత తగ్గిపోయే ఆస్కారం ఉందంటున్నారు ఇందులోసం ఆయా ఉత్పత్తులపై పేర్కొన్న లేబుల్స్‌ని సునిశితంగా పరిశీలించాలంటున్నారు. ఉదా: ఫ్రిజ్‌లో పెట్టే ఉత్పత్తుల్ని లేబుల్‌పై పేర్కొన్న ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడం ముఖ్యం అలాగే ఆహారం, మందుల్ని ఫ్రిజ్‌లో లేదంటే బయట ఉంచినా.. సరైన నిల్వ ప్రమాణాల్ని పాటించాలి. ◻

# కృత్రిమ కాళ్లతో యోగా పాఠాలు !

**భవిష్యత్తుపై ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకోవాలనే ఆలోచనలతో ఆమె జీవితం అందంగా సాగిపోతోంది. అప్పుడే దురదృష్టవశాత్తూ ఓ ప్రమాదంలో తన రెండు కాళ్లనూ కోల్పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా అయితే, నిరాశలో కూరుకుపోతారు. జీవితం ఇక ముగిసి పోయిందనుకుంటారు. కానీ, హైదరాబాద్‌కి చెందిన అర్పితా రాయ్ మాత్రం కృత్రిమ కాళ్ల సాయంతో లేచి నిలబడటమే కాదు.. యోగాసనాలూ వేస్తోంది. శిక్షకురాలిగా మారి పదిమందికీ నేర్పిస్తోంది. ఆ స్ఫూర్తి ప్రయాణాన్ని తెలుసుకుందాం.**



కాళ్లు తడవకుండా సముద్రాన్నీ, కన్నీళ్లు కార్చకుండా జీవితాన్నీ దాటలేం.. మరి కష్టమొచ్చిందని జీవన ప్రయాణాన్ని ఆపేస్తే ఎలా? అందుకే, రోడ్డు ప్రమాదంతో ఒక్కసారిగా నా బతుకే తలకిందులైన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. రెండు కాళ్లూ లేకపోయినా నా అంతట నేను లేచి నిలబడగలుగుతున్నా. యోగా టీచర్‌గా మారి మరెంతో మంది జీవితాల్లో స్ఫూర్తి నింపాలనే లక్ష్యంతో సాగుతున్నా. మా స్వస్థలం పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రంలోని బ్యారక్‌పూర్. కోల్‌కతాకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది మా ఊరు. 2006 ఏప్రిల్ 21. ఆ రోజు సాయంత్రం ఇంటికి అవసరమైన సరకులు తేవాలని స్నేహితుడి బండి మీద బయలుదేరా. ఇక కాసేపట్లో గమ్యం చేరుకుంటాం అనుకుంటుండగా వేగంగా వచ్చిన ఓ బైక్ మమ్మల్ని గుద్దేసింది. ఆ వేగానికి రోడ్డు మీద పడిపోయాం. ఆ వెనకే వస్తోన్న లారీ నా రెండు కాళ్లమీదుగా వెళ్లడంతో నుజ్జయి పోయాయి. వెంటనే ఓ హాస్పిటల్‌కి తీసుకెళ్తే ప్రాథమిక చికిత్స చేసి, పెద్దాసుపత్రికి పంపించారు. అయితే, రెండు కాళ్లకూ ఆపరేషన్ చేయాలంటే లక్షల్లో డబ్బులు కావాలన్నారు. నాకంటే ఏడాది పెద్దయిన అన్నయ్యే మా కుటుంబానికి ఆధారం. చాలా కష్టపడితేనే కానీ డబ్బులు సర్దుబాటు కాలేదు. ఇందుకు పన్నెండు రోజుల సమయం పట్టింది. ఈలోగా గాంగ్రిన్ ఇన్ఫెక్షన్ ఎనభై శాతం ఒంటికి పాకేసింది. వాస్తవానికి ప్రమాదం జరిగిన వెంటనే శస్త్రచికిత్స చేస్తే ఒక కాలైనా ఉండేదేమో! కానీ రెండు కాళ్లూ మోకాలి కింది వరకూ తీసేయాల్సి వచ్చింది. మత్తు దిగాక విషయం తెలిసి గుండెలవిసేలా ఏడ్చా. కానీ, ఫలితం ఉండదని అర్థ మైంది. ఆపై నాలుగు నెలలకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యా.

**ఎవరి మీదా ఆధారపడొద్దని...** అందరు ఆడపిల్లల్లానే నాకూ కొన్ని కలలు ఉండేవి. ఎయిర్ హోస్టెస్‌గానో, మోడల్‌గానో రాణించాలని అనుకునేదాన్ని. ఆ దిశగా దారులు వేసుకుంటోన్న సమయంలోనే ఈ యాక్సిడెంట్ అంతా తలకిందులైంది. కొందరు జాలి చూపించేవారు. ఇంకొందరేమో నేనెప్పటికీ కుటుంబానికి భారమే అంటూ నిట్టూర్పులు విడిచేవారు. ఇవన్నీ నా మనసుకి బాధ కలిగించేవి. అయినా, ఎన్నాళ్లిలా ఏడుస్తూ కూర్చుంటా.. అందుకే నెమ్మదిగా వాస్తవాన్ని అంగీకరించడం మొదలుపెట్టా. వైద్యులు నా శరీరాకృతి దెబ్బతినకుండా ఉండటానికి రోజూ ఓ గంట నిలబడమన్నారు. పంటిబిగువునన బాధను భరిస్తూ చాలా కష్టంగా అలవరుచుకున్నా. మామూలు మనిషిని కావడానికి చక్రాల కుర్చీలోనే వెళ్లి ఉద్యోగ ప్రయత్నాలు చేశా. చివరికి ఓ కాల్ సెంటర్‌లో చేరా. నాకు ఇతరులపై ఆధారపడటం ఇష్టం ఉండేది కాదు. దీనికోసం నా శరీరం ఫ్లెక్సిబుల్‌గా ఉండాలని భావించా. ఇందుకు యోగా ఉపయోగపడుతుందని చెప్పడంతో కృత్రిమ కాళ్లతో సాధన చేయడం ప్రారంభించా.



**ఫొటోల్లో కాళ్లు కనిపించకుండా..** అంతా నీవల్ల కాదన్నారు. కానీ, ప్రయత్నలోపం ఉండకూడదని గట్టిగాఅనుకున్నా. మొదట చిన్నగా ఆరంభించా. ఆపై కిష్టమై ఆసనాలూ వేయగలిగా. కొన్ని భంగిమ్మల వేయడం సాధారణ వ్యక్తులకైనా కష్టమే. అలాంటి వాటిపైనా నేను పట్టు సాధించగలగడం చూసి అంతా ఆశ్చర్యపోయేవారు. వాటిని ఇన్‌స్టాలో పోస్ట్ చేసేదాన్ని కొత్తల్లో నా కాళ్లు కనిపించకుండా స్కర్టులు, వదులు పానయంటు వేసుకుని ఉన్న ఫొటోలను మాత్రమే క్రాప్ చేసి అప్‌లోడ్ చేసేదాన్ని కానీ, తరవాత నన్ను నేను అంగీకరించగలిగితేనే ఇతరులూ ఇష్టపడతారని అర్థం చేసుకున్నా. అంతా అభినందించడంతో నాలో మరింత ఉత్సాహం వచ్చింది. నేనూ ఇతరులకూ బోధించ గలనన్న నమ్మకం వచ్చాక ఉపాధ్యాయ కోర్సులు చేశా. తరవాత యోగా టీచర్ ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డా. అలా 2019 నుంచి ఔత్సాహికులకు యోగా పాఠాలు నేర్పించడం ఆరంభించా. ఒకరిద్దరితో మొదలైన ఈ తరగతుల్లో కొవిడ్ ముందు నాటికి ఇద్దరు దివ్యాంగులతో సహా పాతికమంది విద్యార్థులు ఉండేవారు. వారీ విషయాన్ని మరికొంతమందితో చెప్పడంతో క్రమంగా ఆసంఖ్యపెరిగింది. అయితే, నేనిప్పుడు వినియోగిస్తున్న కృత్రిమ కాళ్లు మాన్యువల్ రకాలు. మైక్రోప్రాసెసర్, అండ్ అడ్వాన్స్‌డ్ లింబ్స్ ఖరీదైనవి కావడంతో ఇప్పటివరకూ కొనుక్కోలేక పోయా. భవిష్యత్తులో వాటి సాయంతో మరిన్ని అద్భుత ప్రయోగాలు చేయగలుగుతానని నమ్ముతున్నా. మరో పక్క యోగా సైకాలజీ, గైడెడ్ మెడిటేషన్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు పూర్తి చేశా. ఓ కార్పొరేట్ కంపెనీలో ఫుల్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా. మరో పక్క సాధారణ వ్యక్తులతో పాటు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులూ, దివ్యాంగులు, కృత్రిమ కాళ్లతో నడిచే వ్యక్తుల కోసం ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నా. సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్‌ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) పోలీసులకూ వర్క్‌షాపులు నిర్వహించా. దేశవిదేశాల్లోని వారికీ ఆన్‌లైన్ కాలేజీ, యోగా సమావేశాల్లో మోటివేషన్ స్పీచ్‌లనూ ఇస్తున్నా. ◻


# వానల్లో పెద్దవాళ్ల కోసం !

**ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న సీజన్ తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకొంటూ పరిరక్షించాలి. వర్షాకాలంలో వారినెలా సంరక్షించాలో చూద్దాం.**

- కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తరచూ తీసుకోవడం అలవాటు చేయాలి. సాధారణ వర్షా కాలంలో నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది. దీని నిరోధించాలంటే వేడి నీటిని మాత్రమే తాగాలి. స్నానానికి కూడా గోరువెచ్చని నీటిని ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉండాలి. రయిన్‌కోటు వంటి ఏర్పాట్లు ఉండేలా జాగ్రత్త పడాలి.
- వ్యాధులెక్కువగా ప్రబలే సీజన్ కావడవంతో వ్యాధినిరోధక శక్తిని పెంచేలా ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు, అతి చల్లదనం. తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు అతి చల్లదనం, తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం, దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. తీపి, నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. ఇంటి భోజనానికి పెద్దపీట వేసేలా చూడాలి. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సహా పీచు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి. దీంతో జీర్ణశక్తి మెరుగుపడుతుంది. త్వరగా అనారోగ్యాలు దరిచేరవు.
- వీరు విశ్రాంతి తీసుకునే గది, దాని చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండాలి. గదికి సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి. లేదంటే వాటిపై దోమలు పెరిగే ప్రాదం ఉంది. గదిలో వెలుతు ఉండేలా చూడాలి. ఇండోర్ ప్లాంట్స్ పెంపకం మంచిది. వీరు నిద్రపోయే గది వెచ్చగా ఉంటే రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దోమ లెక్కువగా ఉండే ప్రాంతమైతే ఈ సీజన్‌లో కిటికీలకు నెట్ వేయడం మంచిది. లేదంటే దోమకాటు కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది. ◻



# ఆకుకూరల గంజి



అద్భుత రుచి ఆకు కూరల్లో రాణీ లాంటిది బచ్చలి. ఇది ఏ కాలంలోనైనా దొరుకుతుంది. కనుక ఎప్పడంటే అప్పుడు తినొచ్చు. మనం పప్పు, టొమాటోలతో కలిపి చేస్తే.. వేరే వేరే రాష్ట్రాల్లో వేరవేరే విధాల్లో వండుతారు. ఉత్తరాఖండ్ వాసులు 'కాపులీ' పేరుతో చేస్తారు. పేరు బాగుంది కదూ! రుచీ సూపరే. ఎలా చేస్తారంటే. . కడాయిలో రెండు చెంచాల నూనె వేసి.. వేడయ్యాక.. ఆవాలు, ఎండుమిర్చి కచ్చాపచ్చా దంచిన వెల్లుల్లి వేయాలి. ఆవాలు చిటపటలాడాక. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, బచ్చలికూర పేస్టు వేయాలి. కాస్త వేగాక.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. కాస్త వేయించి.. రెండు చెంచాల గంజి పోయాలి. దగ్గరగా అయ్యాక.. తగినంత కారం, ఉప్పు వేసి.. ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అందులో అర కప్పు మీగడ వేస్తే.. ఘుమఘుమలాడే 'కాపులీ' సిద్ధమై పోతుంది. ఇది అన్నం, రొట్టెలు.. ఎందులోకైనా బాగుంటుంది. ఇదెంతో ఆరోగ్యకరమైన వంటకం అంటారు ఆహార నిపుణులు. రుచీ, ఆరోగ్యం రెండూ కావాలంటే ఇలాంటివి తింటుండాలి. పైగా చేయడం కూడా చాలా తేలిక. నచ్చితే మీరూ చేసి చూడండి. ◻


# లుక్ మార్చేద్దామా !

యువత అంటేనే సరదాలు, ఫ్యాషన్‌లు. తరచూ ఏదో ఒక పార్టీ ఉండనే ఉంటుంది. ఇలాంటప్పుడు అందరిలోనూ స్టైలిష్‌గా కనిపించాలని చేసే ప్రయత్నాలు ఒక్కోసారి సంతృప్తినివ్వవు. ఇలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించి చూడమంటున్నారు నిపుణులు.



- పార్టీలకు ఎప్పుడూ ఒకే తరహా డ్రెస్సింగ్ స్టైల్ కచ్చితంగా బోర్ కొట్టేస్తుంది. ఫ్యాషన్ ట్రెండ్స్‌లో కాలానుగుణంగా వచ్చే మార్పుల్ని పసిగడితే చాలు. మీరు అప్‌టూడేట్‌గా ఉన్నట్లే. రానున్నవన్నీ వానలే కాబట్టి కాస్త ముదురు రంగుల్ని పూల డిజైన్లనీ ఎంచుకోండి. ఇవి పగటి పూటకైతే బాగుంటాయి. సంప్ర దాయ కార్యక్రమాలకు పెప్లమ్ టాప్ లాంగ్ స్కర్ట్ చక్కటి ఎంపిక. రాత్రిళ్లు జరిగే వేడుకల్లో బ్లాక్ కో ఆర్డ్ సెట్ ధరించి గోల్డ్ మెటాలిక్ బెల్ట్ పెట్టేస్తే చాలు. మీ లుక్ అదుర్స్. లేదంటే గోల్డ్, సిల్వర్ షైనింగ్ లాంగ్‌గౌన్, దానికి జతగా లాంగ్ ఫ్లోరల్ ప్రింటెడ్ టాప్ కూడా వేసుకోవచ్చు.
- చాలామంది దుస్తుల మీద పెట్టిన శ్రద్ధ చెప్పుల మీద పెట్టరు. మీరూ ఆ తరహానే అయితే మారాలినసందే. వస్త్రధారణకు తగ్గట్టుగా చెప్పులను ఎంపిక చేసుకోవాలి. ప్యాంటు, షార్టులు వేసుకున్నప్పుడు బూట్లు, స్నీకర్స్ బాగుంటాయి. అలాగే డ్రెస్‌ల మీదకు హీల్స్ బాగా నప్పుతాయి. మీరు కట్టుకున్నవి సంప్రదాయ రకాలైతే జ్యూతీలకు మించినవి లేవు.
- దుస్తులెంత ఆకర్షణీయంగా ఉన్నా.. కాస్తయినా మేకప్ చేసుకోకపోతే ఇబ్బందే ఇప్పుడు గ్లాసీ, నేచురల్ మేకప్‌లే ట్రెండ్. వాటికోసం సింపుల్ ప్రొడక్ట్స్ వచ్చేశాయి. అలాంటివి ఎంచుకోండి అలాగే పెదాలకు లిఫ్‌స్టిక్, కళ్లకుకాజల్ మాత్రం మరచిపోకండి. ◻

# వీర హనుమ



సామర్థ్యం రామభక్త హనుమంతుడికి మాత్రమే ఉందని అందుకు పురికొల్పారు. ఇక మారుతి తన శక్తిని మననం చేసుకుని, వానరులకు ధైర్యం కలిగించేలా మహా రూపం ధరించాడు. ఒక దూత పాటించాల్సిన ఉత్తమ లక్షణాలను సముద్రాన్ని దాటడంలో చూపాడు. అతిథ్యం స్వీకరించమని కోరిన మైనాకుణ్ణి సున్నితంగానే తిరస్కరించి, ఆపై దీవించి సంతృప్తిపరిచాడు. కార్యదక్షతను పరీక్షించడానికి వచ్చిన నాగమాత సురసు యుక్తితో మెప్పించి ఆశీర్వాదం పొందాడు. తన వేగాన్ని నిరోధించబోయిన సింహికను సంహరించాడు. లంకలో అడ్డొచ్చిన లంకినిని దండించి, సీతమ్మ చెంతకు వెళ్లాడు. చూడగానే కంగారు పడక ఆమేనని తెల్చుకుని ధైర్యమిచ్చేలా శుభవచనాలు పలికాడు. శ్రీరాముడి దూతనని పరిచయం చేసుకుని రామయ్య గుర్తులు చెప్పి సీతమ్మ ఆశలకు జీవం పోశాడు. ఆమె వెలిబుచ్చిన సంశయాలకు చాలా వినయంగా 'అమ్మా! ఇటువంటి పనులకు అతి మామూలువారిని పంపిస్తారు. అతి సామాన్యుణ్ణి నేను. సుగ్రీవుడి దగ్గర నాకంటే అధికులు, నాతో సమానులు ఉన్నారే గానీ నాకంటే తక్కువ ఎవరూ లేరు. త్వరలోనే రామలక్ష్మణులు వానరసేన సమేతంగా లంకపై దండెత్తి రావణ సంహారం చేస్తారని సీతమ్మకు భరోసా కలిగించాడు. కార్యసాధనుడు ఎలా ఉండాలో చూపించాడు. రావణాసురుడి పుత్రుణ్ణి, మంత్రి ప్రహస్తుడి కుమారుణ్ణి అడ్డొచ్చిన వారిని సంహరించాడు. చాకచక్యంగా వ్యవహరించి రామణసభకు చేరుకుని లంకేశుడుకి రామ హెచ్చరికలు వినిపించి, రాక్షసుల ఆగడాలను తిప్పికొట్టి మరొక్కసారి సీతమ్మకు అభయం కల్పించాడు. ఆమె ఆశీర్వాదం తీసుకుని ఇవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. 'చూశాను సీతమ్మను'.. అనే ఒక్క మాటతో జాంబవ, సుగ్రీవ, అంగద వానర సైన్యానికి ఉత్సాహం కలిగించి, రామలక్ష్మణులకు ఉపశమనం కలిగించాడు. ఇలా సుందరకాండలో అడుగడుగునా వీరత్వం, సమయస్ఫూర్తి, వినయవిధేయుతలు ప్రదర్శించి వినయ విధేయ వీర హనుమగా నిలిచాడు. ◻

ఆధ్యాత్మికం

# నీటి పరి శుభ్రతకు ..



తాగ డానికి, వంటకు ఉపయోగించే నీళ్లు పరిశుభ్రంగా ఉంటేసగం జబ్బులు రావు. నీటి కాలుష్యాన్ని నివారించడానికి వాటర్ క్యాన్ తెప్పించుకుంటాం కదా! దానికి వాటర్ డిస్పెన్సర్ బిగిస్తే నీళ్లు పరిశుభ్రంగా ఉంటాయి. వంపడం తేలికవు తుంది. పనయ్యాక తీసి ఇంకోదానికి అమర్చవచ్చు. ఇది మేలురకం ప్లాస్టిక్‌తో రూపొందిచ్చారు హానికరం కాదు. దీన్ని శుభ్రపరచ డమూ సులువే. ◻

# ఆరోగ్యానికి 'సూపర్ సిక్స్'

**ఆహారం ప్రపంచంలో అత్యున్నతమైనవిగా. సూపర్‌ఫుడ్స్‌కి పేరు. అసలు వీటిని ఎవరు, ఎప్పుడు ప్రచారంలోకి తెచ్చారో తెలియదు కానీ ఈ జాబితాలో చాలానే ఉన్నాయి. అకైబెర్రీ, అవకాడో, కాలే, మాచా వంటివి ఎక్కువగా ఆదరణ పొందుతున్నాయి. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలం. అయితే, అదే స్థాయిలో న్యూట్రియంట్లను నింపుకొన్ని దేశీయన సూపర్‌ఫుడ్స్ ఏంటో చూద్దాం.**

**సూపర్‌ఫుడ్స్..** ఈ మధ్యకాలంలో బాగా వినబడుతోన్న పదం. వీటిల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయనీ, దీర్ఘకాలిక వ్యాధుల్ని అదుపులో ఉంచుతాయనీ చెబుతున్నారు. అలాంటి వాటిల్లో ఎక్కువగా విదేశీ రకాలే కనిపిస్తున్నాయి కానీ, వాటికి దేశీయ ప్రత్యామ్నాయాలూ ఉన్నాయంటారు పోషక నిపుణులు.

**అకై బెర్రీ-ఉసరి..** చూడడానికి అచ్చం నల్లనద్రాక్షలా ఉండే అకై బెర్రీ, ఉసిరి రెండు ఒకే రకమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న శక్తివంతమైన సూపర్‌ఫుడ్‌లు. విటమిన్ సి నిల్వల్లో అకై బెర్రీని మించిన ప్రయోజకారి ఉసిరి. దీంతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పైగా ఉసిరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలూ నిండుగా ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధుల్నే కాదు.. కాలేయ ఆరోగ్యం, అధికబరువుని తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది.





**మాచా మునగ ...** మాచా అనేది నీడలో పెరిగే లేత తేయాకుని సంప్రదాయ పద్ధతుల్లో చేసే పొడి. తీపి, చేదు, వగరు కలగలిపిన రుచిలో ఉండే దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి సెల్ డ్యామేజీని నిరోధించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలోనూ కీలకంగా పనిచేస్తాయి. దీనికి భారతీయ ప్రత్యామ్నాయాన్ని మునగాకు అందిస్తుంది. ఇందులో కీలక విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో పాటు తోణ శక్తినిందించే గుణాలూ ఎక్కువే. అందుకే దీన్ని పోషకాల పవర్‌హౌస్ అని పిలుస్తారు.

**చియా సీడ్స్-సబ్జాగింజలు..** చియా గింజల్నే మెక్సికన్ సీడ్స్ అని కూడా అంటారు. వీటిల్లో ఫైబర్, ఒమేగా-3 సమృద్ధిగా ఉంటాయి. ఒంట్లో వ్యాధినిరోధకతను పెంచుతాయి. ఈ గింజలు జిగురుగా ఉండటం వల్ల వీటినెక్కువగా స్మూతీలు, సాధారణ పుడ్డింగ్‌లను చిక్కబరచడానికి వాడతారు. అయితే వీటి కంటే ఖరీదు తక్కువగా ఉండే సబ్జా గింజల్ని దేశీయ సూపర్‌ఫుడ్‌గా వినియోగించొచ్చని అంటున్నారు నిపుణులు. ఎక్కువ ప్రొటీన్, తక్కువ కెలొరీలు ఉన్న ఇవి ఒంట్లో వేడిని నియంత్రించడంతోపాటు అవసరమైన శక్తినీ ఇస్తాయి. ఈ గింజల్లో ఐరన్ ఫైబర్ పుష్కలంగా ఉండి జీర్ణవ్యవస్థ పనితీరునీ మెరుగుపరుస్తాయి.



**కాలే- పాలకూర ...** కాలే సూపర్ ఫుడ్ మాత్రమే కాదు. వంటకాలకు ప్రత్యేక రుచినీ అందిస్తుంది. దీనికి ప్రత్యామ్నాయం అదే విధమైన పోషకాలు, రుచితో ఊడిని ఇండియన్ సూపర్‌ఫుడ్ పాలకూర. విటమిన్ ఎ,సి,కెలతో పాటు ఇనుము, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. బచ్చలికూర కూడా కాలేకు గొప్ప ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అదే విధమైన ఆరోగ్య ప్రయోజనాలనూ, రుచినీ అందిస్తుంది.



**క్వినోవా- ముతక గోధుమ రవ్వ ...** ప్రొటీన్, ఫైబర్‌లు ఎక్కువ ఉండే క్వినోవాను తీసుకోవడం మంచిదే కానీ, దానికి ప్రత్యామ్నాయంగా ముతక గోధుమ రవ్వనూ వాడుకోవచ్చు. ఇందులో మెగ్నీషియం, ఐరన్, బి విటమిన్లతో పాటు ప్రొటీన్, ఫైబర్, పలు రకాల ఖనిజ లవణాలు దండిగా ఉంటాయి. క్వినోవాలనే ముతక గోధుమ రవ్వ కూడా తొమిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలతో కూడిన పూర్తి ప్రొటీన్ ఆహారం. శాకాహారులు మంచి ఎంపిక.



**మకా వేర్లు :** పెరూ దేశానికి చెందిన మకా వేర్లు అంతర్జాల ట్రెండింగ్ ఆహారాల్లో సూపర్‌ఫుడ్‌గా దూసుకుపోతున్నాయి. ఇవి మెనోపాజ్ దశలో హార్మోన్ల అసమతుల్యతను సరిచేయగలవు. మెదడు ఆరోగ్యాన్నీ, జీవనక్రియల్నీ మెరుగుపరుస్తాయి. మన దేశంలో దొరకడం కాస్త కష్టమే. లభించినా ఖరీదు ఎక్కువే. అయితే దీనికి ప్రత్యామ్నాయంగా శతావరిని వాడొచ్చు. దీన్నే ఆస్పరాగస్ అని కూడా అంటారు. ఇది మాకా వేర్లకంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ థయామిన్, విటమిన్ సి.ఇ.కె. క్యాల్షియం, ఇనుము మాంగనీస్ వంటి పోషకాలు ఎక్కువ. ఒత్తిడి, కుంగుబాటుల్ని అదుపులో ఉంచుతుంది. అజీర్తి, గుండెల్లో మంట మూడ్ స్వింగ్స్ వంటివాటిని తగ్గిస్తుంది. ◻



# భారీ బడ్జెట్‌తో 'నవ దళపతి'

వైవిధ్యమైన చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న కథానాయకుడు సుధీర్‌బాబు. నవదళపతిగా అభిమానుల మన్ననలను అందుకుంటున్న ఈయన, ఓ సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఇది భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందనుంది. ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఆడియెన్స్ అందించేలా, లార్జర్ దేన్ లైఫ్ స్టోరీ లైన్‌తో ఇంతకు ముందెన్నడూ చూడని డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కబోతున్న ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యత ఉంది. వెంట్ కళ్యాణ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జూన్ 14న విడుదలైన హరోం హర చిత్రంతో సుధీర్‌బాబు రీసెంట్‌గా సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. అందులో యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ కథనంకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది.



రుస్తుం, టాయ్‌లెట్: ఎక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రేరణ ఆరోరా సమర్పణలో ఇప్పుడు సుధీర్ బాబు చేయబోతున్న పాన్ ఇండియా సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రంగా రూపొందనుంది. తర్వలోనే చిత్ర యూనిట్‌తో బాలీవుడ్ హీరోయిన్ జాయిన్ కానుంది. త్వరలోనే మేకర్స్ ఈ వివరాలను తెలియజేస్తారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది శివ రాత్రి సందర్భంగా మార్చిలో విడుదల చేయనున్నారు. లోతైన కథలో రానున్న ఈ చిత్రంలో కుట్ర, పన్నాగాలు కలగలిసిన చెడుకి, మంచి జరిగే యుద్ధంగా ఇండియన్ సినిమాల్లో ఓ మైల్ స్టోన్ మూవీలా బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రంగా ఇది తెరకెక్కనుంది. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ, నేను ఈ సినిమా స్క్రిప్ట్ నచ్చి ఏడాది పాటు టీమ్‌తో ట్రావెల్ అవుతున్నాను. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు ఎప్పుడెప్పుడు వద్దామా అని చాలా ఆతృతగా ఎదురు చూస్తున్నాను. వరల్డ్ క్లాస్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ప్రేక్షకులకు అందించటానికి ప్రేరణ ఆరోరా, ఆమె టీమ్ సభ్యులు ఎంతగానో కష్టపడుతున్నారు. ఇది ప్రేక్షకుల మనసుకు హత్తుకుంటదనే గట్టి నమ్మకం ఉంది అన్నారు. ప్రేరణ ఆరోరా, శివిన్ నారంగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ నిర్మిస్తున్నారు. మన పురాణాలతో అనుసంధానం చేయబడిన ఎన్నో రహస్యాలను ఇది వెలికితీస్తుంది. ఈ సినిమా ఓ ప్రత్యేక అనుభూతి కలిగిస్తుంది. సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగస్ట్ 15న విడుదల చేయనున్నారు.

# 'విడాముయర్చి' ఫస్ట్ లుక్ విడుదల

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రెస్టీజియస్ మూవీ 'విడాముయర్చి'. ఈ క్రేజీ కాంబోలో సినిమా అనగానే అభిమానులు సహా అందరిలో సినిమాపై భారీ అంచనాలు మొదలయ్యాయి. అసలు సినిమాలో అజిత్‌లుక్ ఎలా ఉంటుంది. మూవీ ఎలా ఆకట్టుకోనుందంటూ అందరూ ఆసక్తిగా ఎదురు చూడసాగారు. ఆ సమయంలో వచ్చేసింది. అందరి అంచనాలను మించేలా 'విడాముయర్చి' సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'విడాముయర్చి' సినిమా ప్రారంభం నుంచి కోలీవుడ్ సహా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టాప్‌స్టార్స్, టెక్నీషియన్స్ అందరూ ఈ సినిమాలో భాగమయ్యారు. ఇండియన్ సిని ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్ట్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్.. 'విడిముయర్చి' సినిమాను నిర్మిస్తున్నారు. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో భారీచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్‌ది బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్‌కుమార్, త్రిష, యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి ముగ్గురు ఆడియెన్స్ మెప్పించనున్నారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కాసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం. తమిళ్‌కుమారన్ మాట్లాడుతూ 'మా బ్యానర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా విడాముయర్చి చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను ఇప్పుడు చేయటం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉంది. అజిత్‌తో సినిమా చేస్తున్నామని ప్రకటించినప్పటి నుంచి అభిమానులు, ప్రేక్షకులు వారిసపోర్ట్‌ను అందిస్తున్నారు. వారికిచక్కటి సినిమాను అందించటమే మా లక్ష్యం. అందుకనే మా టీమ్ ఎంతగానో కష్టపడుతుంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆగస్ట్ నెలలో సినిమా చిత్రీకరణను పూర్తి చేస్తాం. తర్వాతే సినిమారిలీజ్ ఎప్పుడు ఉంటుందనే దాని గురించి అధికారికంగా తెలియజేస్తాం' అన్నారు. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ ఇప్పటికే చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను సిద్ధం చేశారు. ఓ ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇంకా ఈచిత్రానికి సుందర్‌స్టంట్స్‌ను కంపోజ్ చేస్తుండగా, అనువర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేస్తున్నారు.



# 'తిరువీర్'కు బెస్ట్ యాక్టర్ అవార్డ్

కెరీర్ ప్రారంభం నుంచి విలక్షణ పాత్రలు, వైవిధ్యమైన సినిమాలు చేస్తూ నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న తిరువీర్. మసూద, పరేషాన్ వంటి చిత్రాలతో వెర్సటైల్ యాక్టర్ అందరి దృష్టిని ఆకర్షించారు. మసూద సినిమాలో తిరువీర్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు తిరువీర్ ప్రెస్టీజియస్ అవార్డును దక్కించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్అవార్డ్స్ వేడుక ఘనంగా జరిగింది. లెజెండ్రీ యాక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. గ్రహీత నందమూరి తారక రామారావు పేరు మీద సినిమాల్లో వివిధ కేటగిరిలకు అవార్డులను అందజేశారు. వీటిలో మసూద చిత్రంలో అద్భుతమైన నటనకుగానూ తిరువీర్ బెస్ట్ డెబ్యూ యాక్టర్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఇది ఆయన కెరీర్‌లో మరిచిపోలేని మైల్‌స్టోన్. మసూద సినిమా హారర్ థ్రిల్లర్. తిరువీర్‌తో పాటు సంగీత, కావ్య కళ్యాణ్ రామ్, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి ప్రధాన పాత్రల్లో నటించారు. సాయికిరణ్.వై దర్శకుడిగా పరిచయం అయ్యారు. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మించారు.



# గౌరికృష్ణకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్'

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటీనటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్' కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఆర్వీ రమణమూర్తి, రాఘవి మీడియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నందమూరి మోహన్‌కృష్ణ, నందమూరి మోహనరూప, మురళీమోహన్, తెలుగు చలన చిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు దామోదర్‌ప్రసాద్, ప్రసన్నకుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి విజేతలకు అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో 'మా ఊరి పొలిమేర2' చిత్రానికి గాను బెస్ట్ ప్రొడ్యూసర్‌గా స్పెషల్ జ్యూరీ అవార్డును నిర్మాత గౌరీ కృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాత గౌరీకృష్ణ మాట్లాడుతూ 'బెస్ట్ ప్రొడ్యూసర్‌గా ఇంతటి ప్రెస్టీజియస్ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. మా చిత్రానికి వర్క్ చేసిన ప్రతి ఒక్కరూ చాలా కష్టపడ్డారు. ముఖ్యంగా సత్యం రాజేష్‌కి థ్యాంక్స్. అలాగే ఈ సక్సెస్‌లో భాగమైన నటీనటులు టెక్నీషియన్స్ అందరికీ స్పెషల్ థ్యాంక్స్' అని చెప్పారు.






# 'చావు కబురు చల్లగా' పూజా షురూ

షైన్ స్క్రీన్స్ 8వ చిత్రం, 'చావు కబురు చల్లగా' ఫేమ్ కౌశిక్ పెగళ్లపాటి డైరెక్టర్‌గా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా పూజా కార్యక్రమాలతో అఫీషియల్‌గా ప్రారంభమైయింది. డిఫరెంట్ వరల్డ్, యూనిక్ ప్రిమైజ్‌లో సెట్ చేయబడిన ఈ హార్రర్-మిస్టరీ మూవీ ఇప్పటికే ఆసక్తికరమైన లుక్‌తో సంచలనం సృష్టించింది. ఈ మూవీలో యాక్షన్ -హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, ఎవర్ ఛార్మింగ్ అనుపమ పరమేశ్వరన్ లీడ్‌రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ గ్రిప్పింగ్ నెగెటివ్ అందించబోతున్నారు. ఇద్దరు యాక్టర్స్ తమ కెరీర్‌లో ఇంతకు ముందెన్నడూ పోషించని పాత్రలతో సినిమాలపై ఎక్సయిట్మెంట్‌ని పెంచుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ జులై 11న ప్రారంభమై శరవేగంగా సాగనుంది. ట్యాలెంటెడ్ కాస్ట్ అండ్ క్రూతో పాటు యూనిక్ స్టోరీ లైన్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. కాస్ట్ అండ్ క్రూడిటేల్స్: షైన్ స్క్రీన్



ప్రొడక్షన్ నెం: 8, శ్రీమతి అర్చన ప్రెజెంట్స్, నిర్మాత: సాహు గారపాటి, రచన అండ్ దర్శకత్వం: కౌశిక్ పెగళ్లపాటి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, డీవీపీ: చిన్నయ్ సల్కాస్కర్, ప్రొడక్షన్ డిజైన్: మనీషా ఎ దత్, ఆర్ట్ డైరెక్టర్: డి శివకామేష్, ఎడిటర్: నిరంజన్ దేవరమానే, ఫైట్స్: జాషువా మాస్టర్, సహ రచయిత: దరహాస్ పాలకొల్లు, కో-డైరెక్టర్: లక్ష్మణ్ ముసులూరి, క్రియేటివ్ హెడ్: కనిష్క.జి, ప్రొడక్షన్ డిజైనర్: లంకా సంతోషి తదితరులు.

# 'ది బర్త్‌డే బాయ్' టీజర్

ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచి మారింది. కొత్తదనంతో కూడిన న్యూఏజ్ సినిమాలకు వాళ్లు పట్టం కడుతున్నారు. అందుకే దర్శకులు కూడా వారి పల్స్‌ను పట్టుకుని విభిన్నమైన కథలతో, వైవిధ్యమైన సినిమాలను తెరకెక్కిస్తున్నారు. తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్‌టైనర్ రాబోతుంది. రవికృష్ణ సమీర్ మల్లీ, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం ది బర్త్‌డే బాయ్. బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మోహర్ రమేష్ విడుదల చేశారు. టీవీలో స్నేహితులు బాలుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఓపెన్‌అయిన టీజర్, ఆ తరువాత పలు ఎంటర్‌టైనింగ్ సన్నివేశాలతో కొనసాగుతుంది. టీజర్ చూస్తుంటే కొత్తదనంతో కూడిన సినిమాలా అనిపిస్తుంది. టీజర్ చూసిన ప్రతిఒక్కరూ సినిమా చూడాలనే ఉత్సకతను కలిగించేలా టీజర్‌కట్ వుంది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇదొక కామెడీడ్రామా. చిత్రంలోని ప్రతిపాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ప్రతిపాత్ర, ప్రతి సన్నివేశం కొత్తగా వుంటుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఐదుగురు స్నేహితులకు ఎదురైన అనుభవాలు, వాటి పర్యవసనాలు చాలా ఆసక్తికరంగా వుంటాయి. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం. కంటెంట్‌తో పాటు మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం వుండబోతోంది. ఒక మంచి క్వాలిటీ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించడానికి ప్రయత్నించాం. తప్పకుండా చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ నెల 19న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అన్నారు. రవికృష్ణ, సమీర్‌మల్లా, రాజీవ్‌కనకాల, ప్రమోదిని, వాకామని, రాజాఅశోక్, వెంకటేష్, సాయి అరుణ్, రాహుల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఐ.భరత్, డీఓపీ:సంకీర్త్‌రాహుల్, సంగీతం: ప్రశాంత్‌శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఆర్‌వంశీ. జి, ఎడిటర్: నరేష్ ఆడుపా, సింక్ సౌండ్ డిజైన్: సాయిమణిధర్‌రెడ్డి, సౌండ్ మిక్సింగ్: అరవింద్‌మీనన్, మేకప్ చీఫ్: వెంకట్‌రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్: ఫస్ట్ షో, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు తదితరులు.



# క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'కోడి బుర్ర'

ఒకరికి ఒకరు, రోజాపూలు, స్నేహితులు, రాగల 24 గంటల్లో వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరో శ్రీరామ్ కొత్త మూవీ 'కోడి బుర్ర' హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ చిత్రానికి వీ4 క్రియేషన్స్ బ్యానర్‌లో కంచర్ల సత్యనారాయణ రెడ్డి, గట్టు విజయ్‌గౌడ్, చిన్ని చందు, వట్టం రాఘవేంద్ర, సముద్రాల మహేష్ గౌడ్ నిర్మిస్తున్నారు. చంద్ర శేఖర్ కానూరి దర్శకత్వం వహిస్తున్నారు. శృతి మీనన్, ఆరుషి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మహావీర్ మరో కీ రోల్ పోషిస్తున్నారు. కోడి బుర్ర సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ క్లాప్ నివ్వగా దర్శకుడు భరత్ కమ్మ స్క్రిప్ట్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, కోడి బుర్ర చిత్రాన్ని మా మిత్రులు నిర్మిస్తున్నారు. మంచి కథను, ఈ సినిమా కోసం ఎంచుకున్నారు. ప్రేక్షకుల్ని ఈ మూవీ ఆకట్టుకుని ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాం. హీరో శ్రీరామ్, హీరోయిన్ శృతి మీనన్, నిర్మాతలైన నా మిత్రులు, ఇతర టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారని అన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, కోడిబుర్ర సినిమా క్రైమ్ థ్రిల్లర్ కథతో మీ ముందుకు రాబోతోంది. ఈ సినిమా టైటిల్ వినగానే మీకు ఒక ఐడియా వచ్చి ఉంటుంది. వీ4 క్రియేషన్స్‌లో ఈ సినిమా చేయడం సంతోషంగా ఉంది. శృతి మీనన్ తమిళ, మలయాళ భాషల్లో సినిమాలు చేసింది. ఆరుషి మంచి రోల్ చేస్తుంది. మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్‌కు థ్యాంక్స్ అన్నారు. హీరోయిన్ శృతి మీనన్ మాట్లాడుతూ, నేను తమిళ, మలయాళంలో సినిమాలు చేశారు. కోడి బుర్ర చిత్రంతో తెలుగులోకి అడుగు పెడుతున్నాను. తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రంతో పరిచయం కావడం సంతోషంగా ఉంది. కోడి బుర్ర సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అన్నారు. నిర్మాత గట్టు విజయ్ మాట్లాడుతూ, కోడి బుర్ర సినిమాను లాంఛనంగా ప్రారంభించుకున్నాం. ఈ నెల 22వ తేదీ నుంచి షూటింగ్‌కు వెళ్తున్నాం. హీరో శ్రీరామ్ ఈ కథ విన్న వెంటనే సింగిల్‌లో ఓకే చేశారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఒక మంచి మూవీ తో మీ అందరిముందుకు త్వరలోనే వస్తామని అన్నారు. హీరోయిన్ ఆరుషి మాట్లాడుతూ, కోడిబుర్ర చిత్రంలో నాకు నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్, డైరెక్టర్‌కు థ్యాంక్ అన్నారు.



# నిధి శెట్టికి భారీ అవకాశాలు

ఇంత గ్యాప్‌తో ఈ దూకుడేంది అమ్మడు? అయితే తాజాగా అమ్మడికి కేజీఎఫ్ రిలీజ్ అయిన రెండేళ్ల తర్వాత అవకాశాలు పుంజుకోవడం ఇంట్రెస్టింగ్. 'కేజీఎఫ్' హిట్‌తో కన్నడ బ్యూటీ నిధి శెట్టి పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. రెండు భాగాలు భారీ విజయం సాధించడంతో నిధి కెరీర్కి తిరుగుండదనుకున్నారంతా. అన్ని భాషల్లోనూ అవకాశాలు తథ్యమన్నారు. కానీ అమ్మడి కెరీర్ అలా సాగలేదు.. పాన్ ఇండియా సక్సెస్ ఉన్నా? పేరుకే తప్ప అవకాశాల పరంగా వెనుకబడే ఉంది. అయితే తాజాగా అమ్మడికి కేజీఎఫ్ రిలీజ్ అయిన రెండేళ్ల తర్వాత అవకాశాలు పుంజుకోవడం ఇంట్రెస్టింగ్. అవును ఇప్పుడు నిధికి వరుసగా తెలుగులో ఛాన్సులు అందుకుంటుంది. బెల్లంకొండ కొత్త ప్రాజెక్ట్.. హీరోయిన్ ఎవరో తెలుసా? ఇప్పటికే 'తెలుసు కదా' అనే ఓ సినిమా చేస్తుంది. ఇది సెట్స్‌లో ఉంది. ఇంతలోనే టాలీవుడ్ హంక్ రానా హీరోగా నటించనున్న కొత్త సినిమాలోనూ ఈ భామనే హీరోయిన్‌గా తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం రానా హీరోగా కిషోర్ అనే కొత్త కుర్రాడు దర్శకత్వంలో ఆర్కా మీడియా వర్క్స్ ఓ సినిమా నిర్మించేందుకు రెడీ అయింది. టాలీవుడ్‌లో కొందరు పేరున్న భామల్ని పరిశీలించినప్పటికీ వాళ్ల కన్నా నిధి అయితే ఆ పాత్రకు పర్ఫెక్ట్‌గా సూటువుతుందని దర్శకుడు భావించడంతో ఆమె ఎంట్రీ షురూ అయింది.



## మంత్రి కొండా సురేఖతో అటవీ పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ భేటీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన అహ్మద్ నదీమ్ సోమవారం సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ నదీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనం పెంపుదల, కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న కార్యక్రమాలు ఈ ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. కాగా, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కొత్త మెంబర్ సెక్రటరీగా నియమితులైన బి.రవి మంత్రి కొండా సురేఖను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలిలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలు, నిధులు, కేంద్ర ప్రభుత్వ సహకారం, తదితర అంశాలపై మంత్రి సురేఖ ముఖ్య కార్యదర్శితో చర్చించారు.



## సిఎం రేవంత్‌తో యంగోన్ కార్పొరేషన్ బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 1:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో యంగోన్ కార్పొరేషన్ సీఈవో,ఛైర్మన్ కిహాక్ సంగ్ బృందం సోమవారం సాయంత్రం భేటీ అయింది. ఈ సందర్భంగా పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు.

## అధిక డొనేషన్లు వసూలుచేస్తున్న అటానమస్ ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### టిఎఫ్ఆర్‌సి ఛైర్మన్‌కు ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్(ఐఎస్‌యూ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో టాప్ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలుగా పేరున్న అనేక కాలేజీల్లో అటానమస్ గుర్తింపు తెచ్చుకున్న కాలేజీలు అధిక డొనేషన్లు వసూలు చేస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ ఛైర్మన్‌కి ఐఎస్‌యూ జాతీయ అధ్యక్షులు పాపని నాగరాజు సోమవారం విజ్ఞప్తి చేశారు. అధిక డొనేషన్లు తీసుకుంటున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఛైర్మన్‌ను కోరారు. పేరున్న ప్రైమేటు ఇంజినీరింగ్ కాలేజీలు అటానమస్ పేరుతో రూ. లక్ష నుంచి మొదలుకొని రూ. 26 లక్షల వరకు మేనేజ్‌మెంట్ కోటా కింద దోచుకుంటున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆయా కాలేజీలు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించకపోవడం వలన స్కిల్ డెవలప్‌మెంట్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించే పరిస్థితిని కల్పించాయన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల అడ్మిషన్లపై పూర్తిస్థాయిలో నిఘా యంత్రం ప్రయోగించి చర్యలు తీసుకోవాలని నాగరాజు డిమాండ్ చేశారు.

## ద.మ.రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజినీర్‌గా సౌరభ్ బందోపాధ్యాయ



పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న సౌరభ్ బందోపాధ్యాయ

**హైదరాబాద్ (తార్నాక), జులై 1, ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే ప్రిన్సి పల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజనీర్ (ఐఆర్ ఎస్ఎస్ఈ)గా సౌరభ్ బందోపాధ్యాయ సోమవారం పదవీబాధ్యతలను స్వీకరించారు. బందో పాధ్యాయ ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ 1990 బ్యాచ్‌కి చెందిన వారు. ఈయన భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజి నీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. 21 సంవత్సరాల వయస్సులోనే మొదటి ప్రయత్నంలోనే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆయన పదవి కాలంలో రైల్వేలో 250 స్టేషన్లలో ఆధునిక సిగ్నలింగ్ సిస్టమ్‌లను ప్రారంభించారు.

## బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలి

### 5న వామపక్ష పార్టీల నిరసన కార్యక్రమాలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని తెలంగాణలోని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం సమావేశమైన వామపక్ష పార్టీల నేతలు తీర్మానించినట్టు వామపక్ష పార్టీల నేతలు తెలిపారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు రమ అధ్యక్షతన రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది. సమావేశంలో సీపీఎం తరపున ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ తరపున ఈటీ నరసింహా, సీపీఐఎంఎల్ మాల్ లైన్ నుంచి రమ, రాంచందర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి గోవర్ధన్, ఎంసీపీఐ నుంచి వనం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర మరియు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నాలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.




## ఎస్‌బిఐలో 69వ బ్యాంక్ డే ఉత్సవాలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ పరిధిలో 69వ స్టేట్ బ్యాంక్ డేని ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా చెట్ల పెంపకంతో సహా అనేక కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలను సిజిఎం రాజేష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. బ్యాంక్ దినోత్సవం నేపథ్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద చేశారు. అలాగే బ్యాంక్ అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా పదవీ విరమణ చేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను సత్కరించారు. అనంతరం విధులు, బాధ్యతలు, వినియోగదారుల సేవలపై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతూ బ్యాంక్ విజయంలో సిబ్బంది అచంచలమైన నిబద్ధత, అవిశ్రాంత ప్రయత్నాలు, అంకిత భావం కీలకమన్నారు. ఆర్థిక సేవలలో అగ్రగామిగా ఎస్‌బిఐ స్థానాన్ని నిలబెట్టడానికి ఉద్యోగులందరూ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని కోరారు. రాష్ట్రంలో ఎస్‌బిఐకు 2 కోట్లకు పైగా ఖాతాదారులు ఉన్నారన్నారు. బ్యాంకు రాష్ట్రవ్యాప్తంగా 1,321 కార్యాలయాలతో ఖాతారులకు సేవలందిస్తూ వారి మద్దతుతో మరింత ఎత్తుకు ఎదిగిందని తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్ డొమైన్‌లో టెక్నాలజీ ఆధారిత ఆవిష్కరణలతో హైదరాబాద్ సర్కిల్ ముందుంజలో ఉందన్నారు.

# నిస్వార్థంగా సేవ చేయడానికి ఎంచుకునేది వైద్యవృత్తి



### 24 అంతస్తుల ఆస్పత్రి కట్టడంకాదు.. సేవలు ముఖ్యం

### త్వరలో అన్ని విభాగాల హెచ్‌ఒడిల ప్రక్షాళన

### నీట్ నిర్వహణ అధికారం కేంద్రానిదా, రాష్ట్రాలకా? చర్చ జరగాలి

### డాక్టర్స్ డే దినోత్సవాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** అత్యంత పవిత్రమైన, అంకితభావంతో నిస్వార్థంగా సేవ చేయడానికి ఎంచుకు నేది వైద్య వృత్తి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అన్నారు. సీఎం, ఇతర రాజకీయ నాయకుల చరిత్రలు చదువుతామనీ, అదే కోవకు చెందిన వ్యక్తి డా.బీసీ రాయ్ అని కొనియాడారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ (టిపిహెచ్‌డిఎ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర నివాసంలో డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ పది రోజుల్లో ఉస్మానియా, గాంధీ, కాకతీయ హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేసుకుని రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం పరిశీలన కోసం సెక్రెటరీని పంపామని తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు హెచ్ఆర్ కూడా ముఖ్యమనీ ప్రస్తుతం ఇంబలెన్స్‌లో ఉన్న హెచ్ఆర్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. రోగి ఎన్ని నిమిషాలలో హాస్పిటల్‌కు వెళుతున్నాడు ? తీవ్రత ఎక్కువగా ఉంటే ఇతర హాస్పిటల్‌కు ఎంత సమయంలో చేరుకుంటాడు అనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. హాస్పిటల్‌కు 24 అంతస్తులు కట్టడం కాదు, సేవలు ఎలా అందుతున్నాయనేది ముఖ్యమనీ, 13 అంతస్తులు ఉండాలనే నిబంధన ఉందనీ, దానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని విభాగాలలో ఇప్పటికే హెచ్‌వోడీల ప్రక్షాళన జరుగుతోందనీ, నిర్ణయాలు త్వరలోనే జరుగుతాయని వెల్లడించారు. హెచ్‌వోడీలతో సరైన విధంగా పని చేయించుకుంటామనీ, సీనియార్టీని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. బంధు ప్రీతి, కుల ప్రీతి కావాలా ? సీనియార్టీ, కమిట్‌మెంట్ ఉన్న వారు వద్దా...? వారు ఎక్కడికి పోవాలి అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటు తరువాత హెచ్‌వోడీ పోస్టులు అసలు లేనే లేవనీ, వారి స్థానంలో ఇన్‌ఛార్జిలు పని చేస్తున్నారని తెలిపారు. నీట్ పరీక్షను కేంద్రం నిర్వహించాలా ? లేక రాష్ట్రాలకు ఇవ్వాలా అనే అంశంపై హెల్తీ చర్చ జరగాలి అని ఈ సందర్భంగా మంత్రి దామోదర వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కత్తి జనార్ధన్ మాట్లాడుతూ వైద్యుల రిక్రూట్‌మెంట్‌లో వయసుకు ప్రాధాన్యత ఇస్తూ సీనియార్టీ పాయింట్లు కలపాలనీ, పబ్లిక్ హెల్త్ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ, మిగతా శాఖలలో ఉన్న వైద్యుల పోస్టులను కలిపి పోస్టుల సంఖ్యను పెంచాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా.పూర్ణచందర్, డా.రాంబాబు, డా.ప్రవీణ్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి పబ్లిక్ హెల్త్ డాక్టర్లు పాల్గొన్నారు.

# ఇకపై వేగంగా ధరణి దరఖాస్తుల పరిష్కారం

### తహసీల్దార్లకు లాగిన్ అధికారం

### పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొన్ని జిల్లాల్లో అమలు

### త్వరలో నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణలో ధరణి దరఖాస్తులు ఇకపై వేగంగా పరిష్కారం కానున్నాయి. ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పెరిగిపోతుం డటంతో రెవెన్యూ శాఖ కీలక సంస్కర ణలను తీసుకు రావాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ల నుంచి పలు అధికారాలను విభజించి తహసీల్దార్లకు అప్పగించిన ప్రభుత్వం అదే మార్గంలో త్వరలో మరిన్ని సంస్కరణలు చేపట్టే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం సాగు భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లతో పాటు భూ సమస్యల పరిష్కార బాధ్యతలను తహసీల్దార్లు, సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు నిర్వహిస్తున్నారు. అయితే, రోజూ ఉదయం నుంచి వరకు రిజిస్ట్రేషన్ల సేవలతోనే వారి సమయం గడచిపోతోంది. భూ సమస్యలు ఇతర ప్రోటోకాల్ సేవల పరిశీలన పనులు భారంగా తగ్గుతున్నాయి. భూ సమస్యల పరిష్కారంలో వేగం తగ్గిపోతోంది. ఈ క్రమంలోనే మండల స్థాయిలో పనిని విభజించి ధరణి సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేయాలని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ధరణి రిజిస్ట్రేషన్లు, డిప్యూటీ తహసీల్దార్లకు అప్పగించి కార్యాలయ నిర్వహణ, సమస్యల పరిష్కారం, ఇతర అధికారిక విధులు, కార్యాలయ పర్యవేక్షణ అధికారాన్ని తహసీల్దార్లకు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇది నిజమైతే తహసీల్దార్లకు మాత్రమే ఉన్న ధరణి లాగిన్‌ను డిప్యూటీ తహసీల్దార్లకు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కాగా, 2020 నవంబర్ నుంచి తహసీల్దారు కార్యాలయాలు వేదికగా సాగు భూముల రిజిస్ట్రేషన్లు ప్రభుత్వం ప్రారంభించింది. ధరణి ఆపరేటర్ మినహా కొత్త సిబ్బందిని ఎవరినీ కేటాయించలేదు. కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు జిల్లాల ఏర్పాటుతో ఉన్న వారినే పంచారు. దీంతో తీవ్రమైన సిబ్బంది కొరత ఏర్పడింది. భూ సేవలే కాకుండా ధ్రువీకరణ పత్రాలు, ప్రకృతి విపత్తుల నిర్వహణ, విచారణలు, పంచనామాలు, ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక వంటి 36 రకాల సేవలను తహసీల్దారు కార్యాలయమే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రెవెన్యూ శాఖ కీలక సంస్కరణలను తీసుకు రావాలని భావిస్తోంది. ధరణి పోర్టల్ లాగిన్లను తహసీల్దార్లతో పాటు డిప్యూటీ తహసీల్దార్లకు పూర్తి స్థాయిలో ఇచ్చే ముందు కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నడిపించి పరిశీలించాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, గత 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 24,778 ధరణి దరఖాస్తులు మాత్రమే పరిష్కారం కాగా, ఇంకా 2,34,626 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. వీటిలో అత్యధికంగా 36,463 పెండింగ్ దరఖాస్తులతో రంగారెడ్డి మొదటి స్థానంలో ఉండగా, నల్లగొండ 21693, సంగారెడ్డి, 16824, వికారాబాద్ 14,556, భువనగిరి 10,132, సిద్దిపేట 10077, మల్కాజ్‌గిరి 10 వేల దరఖాస్తులతో ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. పెండింగ్ దరఖాస్తులు అత్యధికంగా తహసీల్దార్లు, ఆర్డీవోల వద్ద ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై రెండు రోజుల క్రితం సమీక్షా సమావేశం నిర్వహించిన సిసిఎల్ఏ నవీన్ మిత్తల్ దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తహసీల్దార్లు వెంటనే పరిష్కరించాలనీ, అదనపు కలెక్టర్లు, కలెక్టర్లు సైతం తమ వద్ద పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని కోరారు. 15 రోజుల్లో పెండింగ్ దరఖాస్తులన్నింటినీ పరిష్కరించాలనీ, మ్యుటేషన్, సక్సేషన్ దరఖాస్తులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నవీన్ మిత్తల్ ఆదేశించారు.

# సాహితీ శిఖరం ఆచార్య ఇనాక్

### ప్రారంభమైన 'సాహితీ సమాలోచన సప్తాహం'

### కథానిక రచనలో ఇనాక్ దిట్ట : విజయభాస్కర్



జ్యోతిని వెలిగించే కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్, విజయభాస్కర్, కొలకలూరి మధుజ్యోతి, కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 1, ప్రభాత వార్త:** నాడు సమాజంలో ఉన్న వివక్షతల వ్యతిరేక పరిస్థితులు నుంచి ఆచార్య కొలకలూరి ఇనాక్ శిఖరంలా ఎదిగిన గొప్ప ఆదర్శమూర్తి అని పూర్వ సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయభాస్కర్ అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆచార్య ఇనాక్ కథానిక సాహిత్యంపై ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ప్రసంగించారు. విజయభాస్కర్ మాట్లాడుతూ ఒక వ్యక్తిగా, శక్తిగా, అధ్యాపకుడిగా, ఆచార్యులుగా వివిధ స్థాయిలో రాణిస్తూ తనతో పాటు తన చుట్టూ ఉన్న వారిని ప్రోత్సహించారన్నారు.

తెలుగులో వెలువడిన వ్యాసాలను పరిశోధన అంశం గ్రహించడం ఇనాక్‌లో ఉన్న సృజనాత్మ కతకు నిదర్శ నమని అన్నారు. ద్రవీడియన్ విశ్వవిద్యా లయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యంలో ఎంతో గొప్ప గొప్ప సందేశాలను అందించేలా ఉంటాయన్నారు. మట్టిపొరల్లో నుంచి మొలకగా వెలువడి మొక్కగా వటవృక్షంగా ఎదిగిన ఇనాక్ తాను రాసిన ప్రతి అక్షరం కన్నీటి చుక్క అని చెప్పారని అన్నారు. వ్యావహారిక భాషలో పరిశోధన చేయటం సమగ్ర విషయ సేకరణ వ్యాస పరిణామ గ్రంథంలో ద్యోతకమవుతుందన్నారు. నృత్య గురువు తులసీ శిష్య బృందం నిర్వహించిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

# తమిళనాడులో తెలంగాణ రవాణా శాఖ అధికారుల పర్యటన

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం తమిళనాడులో పర్యటిస్తోంది. ఇప్పటికే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించగా, తమిళనాడుకు రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేయనుంది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించనున్నారు. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. అధ్యయనం చేసిన అంశాలను త్వరలోనే కమిషనర్‌కు నివేదిక రూపంలో సమర్పిస్తామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# కొత్త చట్టాలు పోలీసులతోపాటు అందరికీ తెలియాలి

### పోస్టర్లు, ఎస్‌ఒపిలను విడుదల చేసిన డిజిపి రవిగుప్తా



**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఆదివారం అర్థరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల గురించి పోలీసు శాఖ రూపొందించిన వాల్ పోస్టర్లు, స్టాండర్ట్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)లను డిజిపి రవి గుప్తా సోమ వారం విడుదల చేశారు. డిజిపి కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమలో ఆయన మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, బారతీయ సాక్ష్య అధినియంల గురించి రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులతో పాటు ప్రజలందరికి తెలియాల్సిన అవసరం వుందని తెలిపారు. ఇందుకోసం పోలీసు శాఖ రూపొందించిన పోస్టర్లు, ఎస్ఓపిలు అన్ని పోలీసు స్టేష న్లలో విధిగా ప్రదర్శించాలని పోలీసు అధికారులను డిజిపి ఆదేశించారు. ఈ పోస్టర్లు ఇంగ్లీష్‌తో పాటు తెలుగులో వున్నాయని ఆయన అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల ృతో పాటు ఎస్ఓపిల గురించి కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం వుందని డిజిపి తెలిపారు. మొత్తం 43 ఎస్ఓపిలు వీటిలో 31 ప్రొఫార్మాలు వున్నాయని ఆయన చెప్పారు. కొత్త చట్టాలు ప్రజలకు మేలు చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దర్యాప్తు అధికారులు ఒకే విధమైన విధానాలను పాటించేందుకు స్పష్టత వుం టుందని ఆయన తెలిపారు. ప్రాసిక్యూషన్ డైరక్టర్ సహకారంతో సిఐడి ద్వారా ఎస్ఓపిలను అభివృద్ధి చేశామని, ఈ విషయంలో సిఐడి అదనపు డిజిపి శిఖా గోయల్, నిజామాబాద్ కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్, ఎసిబి జాయింట్ డైరక్టర్ రితిరాజ్, ప్రాసిక్యూషన్ డైరక్టర్ వైజయంతిలు కృషి చేశారని డిజిపి రవి గుప్తా వెల్లడించారు. ఇ ందుకుగానూ వీరిని ఆయన అభినందించారు. కొత్త చట్టాలపై దర్యాప్తు అధికారులకు మార్గ నిర్దేశం చేసేందుకు సిఐడి విభాగంలో ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఇది సోమవారం నుంచి ప్రారంభమైందని, నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు. కొత్త చట్టాల అమలుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అందరు పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిఎ డైరక్టర్ అభిలాష్ బిస్త్, రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు రిక్రూట్‌మెం ట్ బోర్డు ఛైర్మన్ శ్రీనివాసరావు, మల్టీ జోన్ 2 ఐజి సుధీర్‌బాబు, పి అండ్ ఎల్ ఐజి రమేష్, డిఐజి కో..ఆర్డినేషన్ డాక్టర్ గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 6 నుంచి కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలను ఈ నెల 6 నుంచి ప్రారంభించనున్నారు. పరీక్షలు ఈ నెల 15 వరకు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన దరఖాస్తు గడువు జూన్ 30తో ముగిసింది. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రేపటి(జులై 3 బుధవారం) నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 15న నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. మే నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుంతో జూన్ 30 వరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 6 నుంచి 15 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహించనున్నారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఉన్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## సివిల్స్-2024 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** ఐఏఎస్, ఐపీఎస్‌తోపాటు ఇతర అఖిల భారత ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన సివిల్స్-2024 ప్రిలిమ్స్ ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సోమవారం విడుదల చేసింది. జూన్ 16న దేశవ్యాప్తంగా సివిల్స్-2024 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.

మెయిన్స్‌కి అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను యూపీఎస్సీ విడుదల చేసింది. వారి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ప్రిలిమ్స్ పరీక్షకి హాజరైన అభ్యర్థులు సాధించిన మార్కులు, కటాఫ్ మార్కులు, ఆన్సర్ కీని కమిషన్ వెబ్‌సైట్‌లో అపలోడ్ చేసినట్టు కమిషన్ సోమవారం ప్రకటించింది. ఐఎఫ్ఎస్ పరీక్షకి అర్హత సాధించిన వారి జాబితాను యూపీఎస్సీ సోమవారం విడుదల చేసింది.



## గంజాయిని తరలిస్తూ పట్టుబడిన ముగ్గురికి రిమాండ్

### 30 కిలోల గంజాయి, 3 ఫోన్లు, వాహనాలు స్వాధీనం

**హైదరాబాద్ (రామచంద్రాపురం), జులై 1, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని మెహదిపట్నం నుంచి పటాన్‌చెరు వైపు గంజాయిని తరలిస్తూ ముగ్గురు పోలీసుల వలలో పడ్డారు. ఇందుకు సంబంధించి రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం... జూన్ 30న రాత్రి సమయంలో లింగంపల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ స్కూటీని, ఆటోను తనిఖీ చేయగా ఆటోలో 30 కిలోల గంజాయి లభ్యమయిందన్నారు. ఆటో డ్రైవర్‌ను విచారించగా వెనుకాల స్కూటీపై వస్తున్న ఇద్దరు గంజాయిని పటాన్‌చెరు ప్రాంతంలోని కార్మికులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని డ్రైవర్ తెలుపడంతో స్కూటీపై ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని ముగ్గురు నుంచి 3 సెల్ ఫోన్లు, 30కిలోల గంజాయిని, ఆటో, స్కూటీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# వరల్డ్‌కప్ ఆఫ్ ది టోర్నీగా 12 మంది

## అత్యధికంగా భారత్ నుండి ఆరుగురికి స్థానం

### అఫ్ఘానిస్థాన్ నుండి ముగ్గురు ఎంపిక



**ఢిల్లీ:** ఇటీవల దిగ్విజయంగా ముగిసిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రటించింది. ఈ ఎడిషన్‌లో వివిధ దేశాలకు చెందిన జట్లు నుండి టీ 20 వలర్డ్ కప్ టోర్నీలో ప్రతిభ కనపరచిన మొత్తం 12 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఇందులో అత్యధికంగా టీమిండియాకు చెందిన ఆరుగురు ప్లేయర్లు ఉండటం విశేషం. తర్వాత ఆఫ్గనిస్థాన్ జట్టు నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఇంకా వెస్టిండీస్, ఆస్ట్రేలియా,దక్షిణాఫ్రికా నుండి ఒక్కొక్కరు ఉన్నారు. టీమిండియా నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్ధిక్ పాండ్య, అక్షర పటేల్, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్‌కు టోర్నీ ఆఫ్ ది టీమ్‌లో స్థానం దక్కిందిన వీరితో పాటు రషీద్ ఖాన్, ఫజల్లా ఫరూకీ, అన్రీచ్ నోకియా, మార్కస్ స్టోయినిస్, నికోలస్ పూరన్, రహ్మనుల్లా గుర్బాజ్ ఉన్నారు. కాగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ టోర్నీలో అదరగొట్టాడు. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ టోర్నీలో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 157.70 స్ట్రెక్ రేట్‌తో 257 పరుగులు చేశాడు. అందేలో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా సూపర్-8లో ఆస్ట్రేలియాపై ఆడిన మ్యాచ్‌లో 41 బంతల్లో 92 పరుగులతో ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలెట్‌గా నిలిచింది. టిమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఫైనల్ మ్యాచ్‌లో ఏకంగా హీరో అయ్యాడు. ఈ టోర్నీలో ఆల్ రౌండర్‌గా తన పాత్ర అద్భుతంగా పోషించాడు. 144 పరుగులు బాదాడు. అంతే కాకుండా బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్టు పడగొట్టాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ టోర్నీలో 100+పరుగులు, 10+వికెట్టు తీసిన ఏకైక భారత్ ప్లేయర్‌గా పాండ్య నిలిచాడు. అలాగే ఆఫ్గనిస్థాన్ ప్లేయర్ రహనుల్లా గుర్బాజ్ ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆఫ్గనిస్థాన్‌కు శుభారంభాలు అందిసూన మంచి స్కోర్లు నమోదు చేశాడు. ఆఫ్గన్ ఆడిన 8 మ్యాచ్‌ల్లో 281 పరుగులు చేసి టాప్‌లో నిలిచాడు. వెస్టిండీస్‌కు చెందిన నికోలస్ పూరన్ ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు తమ జట్టు సెమీస్‌కు చేరకపోయినా, గ్రూప్ దశలో పూరన్ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. ఈ టోర్నీలో 228 పరుగులతో రాణించాడు. ఆఫ్గనిస్థాన్‌పై 98 పరుగులు ఇన్నింగ్సే ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా ఉంది. భారత్ కు చెందిన మిస్టర్ 360 ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ టీమిండియాకు మిడిలార్డర్‌లో కీలకంగా మారాడు. ఈ టోర్నీలో 199 పరుగులతో రాణించాడు. ముఖ్యంగా సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 47 పరుగుల ఇన్నింగ్స్ జట్టుకు ఎంతో ఉపయోగపడింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ బ్యాట్, బంతితో ఆకట్టుకున్నాడు. ఏకంగా 164 స్ట్రెక్ రేట్‌తో 169 పరుగులు చేశాడు. ఇటు బౌలింగ్ లోనూ స్టోయినిస్ తన మార్క్ చూపించాడు. బంతితో రాణిస్తూ 10 వికెట్టు పడగొట్టాడు. భారత్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ కీలకమైన మ్యాచ్‌ల్లో జట్టును ఆదుకున్నాడు. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 3 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టిన అక్షర్, ఫైనల్‌లో జట్టు ఆపదలో ఉన్నప్పుడు బ్యాటింగ్‌కు దిగాడు. ఈ మ్యాచ్‌లో 47 పరుగులు బాది జట్టు మంచి స్కోర్ సాధించడంలో కీలకమయ్యాడు. మొత్తంగా 92 పరుగులు, 9 వికెట్లు పడగొట్టాడు. ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఈ టోర్నీలో అద్భుతాలు సృష్టించింది. కెప్టెన్సీలో ఆకట్టుకున్న రషీద్ బౌలర్‌గానూ తన కర్తవ్యం నిర్వర్తించాడు. ఈ టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. టీమిండియా ఛాంపియన్‌గా నిలవడంలో జస్ప్రిత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైనప్పుడల్లా నేనున్నా అంటూ బ్రేక్ ఇచ్చాడు. ఈ టోర్నీలో 4.17 ఎకనమీతో బౌలింగ్ చేసి 5 వికెట్లు నేలకూల్చాడు. దీంతో బుమ్రాకు మ్యాన్ ఆఫ్ టోర్నీ అవాడ్డు దక్కింది. భారత్‌కు చెందిన మరో పేస్‌ర్ గన్ అర్షదీప్ సింగ్ టీమిండియా తరపున ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. 7.16 ఎకనమీతో 17 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇక ఆఫ్గనిస్థాన్ బౌర్ ఫజల్లా ఫరూకీ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా అర్షదీప్‌తో సమానంగా నిలిచాడు. ఫరూకీ ఈ టోర్నీలో 17 వికెట్టు పడగొట్టి ఆఫ్గనిస్థాన్ విజయాల్లో కీలకంగా మారాడు.

## రాయల్ ఛాలెంజర్స్ కోచ్‌గా దినేశ్ కార్తిక్



**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 కోసం తమ జట్టులోన మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తిక్‌ను రాయల్ ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ కోచ్‌గాను, మెంటార్‌గా నియమిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది. 'మా కీపర్‌కు మళ్లీ జట్టులోకి స్వాగతం. దినేశ్‌ను ఇప్పటి నుండి కొత్త రోలలో చూడబోతున్నారు. క్రికెట్ నుండి మనిషిని దూరం చేయవద్చు కానీ, మనిషి నుండి క్రికెట్‌ను కాదు. మా జట్టు బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా ఎంపికయ్యాడు. అతడు మా జట్టులో 12వ మెంబర్' అని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం పేర్కొంది. కాగా దినేశ్ కార్తిక్ 2024 ఐపీఎల్ సీజన్‌లోనే ఆటకు రిటైర్మెంట్ ప్రకటించాడు.

## 6 నుండి జింబాబ్వేతో టి 20 సిరీస్

### టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసిన వారం రోజుల్లోనే టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కోసం భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వే పర్యటించనుంది. జింబాబ్వే క్రికెట్ జట్టుతో తలపడే టీమిండియాకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. ఈ నెల 6వ తేదీ నుండి ఈ పర్యటన మొదలు కానుంది. జింబాబ్వేలోని హరారే వేదికగా ఈ నెల 6, 7, 10, 13, 14 తేదీల్లో ఆ దేశ జట్టుతో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీరిస్ కోసం సీనియర్లు హార్థిక్ పాండ్య, సూర్య కుమార్ యాదవ్, రుషిబ్ పంత్, అక్షర్ పటేల్‌కు విశ్రాంతి కల్పిస్తూ టీమిండియా జట్టు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో వారిని జింబాబ్వేతో తలపడే భారత్ జట్టులో పరిగణలోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సీనియర్ల గైర్హాజరీతో శుభమన్ గిల్ టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వరల్డ్ కప్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్లలోని రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్ ఈ సిరీస్‌కు ఎంపికయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని సభ్యులు యశస్వి జైస్వాల్, శివమ్ దూబే, సంజు శాంసన్ కూడా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే కొత్తగా జట్టులోకి వచ్చారు.




## భారత్ చేతికి టెస్ట్ ట్రోఫీ

### 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చిత్తు

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. బెంగుళూరు లోని చెపాక్ వేదికగా జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో చివరి రోజు సోమవారం దక్షిణాఫ్రికా విధించిన 37 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని భారత్ మహిళల జట్టు వికెట్ నష్టపోకుండా ఛేదించింది. షెఫాలీ వర్మ 24 పరుగులు, సతీష్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచ మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి కంగా 603 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారత్ బ్యాటర్లలో షఫాలీ వర్మ 205 పరులుగులతో డబుల్ సెంచరీ చేసి చెలరగగా, స్మృతి మంధాన 146 పరుగులు, రిచా ఘోష్ 86 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం దక్షిణాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకు ఆలౌట్ కావడంతో పాలోన్ గండం దాటలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహ్ రాణా 8 వికెట్లతో దెబ్బతీసింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో సునే లూస్ 109 పరుగులు, వోల్వార్ట్ 109 పరుగులుతో సెంచరీలు చేసి రాణించారు. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ, గైక్వాడ్, రాణా తలా రెండు వికెట్లు పడగొట్టగా, షఫాలీ వర్మ, హర్మాన్ ప్రీత్ కౌర్ తలా వికెట్ సాధించారు. ఈ క్రమంలో ఫాలో ఆడిన సఫారీలు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ స్వల్ప 37 పరుగుల లక్ష్యాన్ని ఊదిపడేసిన భారత్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో 10 వికెట్లతో సత్తా చాటిన స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

## అథ్లెటిక్స్ ఛాపియన్‌లో..

## స్వర్ణాలతో మురిసిన తెలుగు రాష్ట్రాలు

**ఢిల్లీ:** జాతీయ సీనియర్ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు తెలంగాణకు ఒక స్వర్ణం, ఆంధ్రప్రదేశ్‌కు ఒక స్వర్ణం, ఒక రజతం లభించాయి. హర్యానాలోని పంచ్‌కులాలో జరిగిన మహిళల విభాగంలో ఏడు క్రీడాంశాలైన 100 మీటర్ల హార్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్లు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల సమాహారమైన హ ఎప్టాథ్లాన్‌లో తెలంగాణ క్రీడాకారిణి అగసార నందిని పసిడి పతకాన్ని దక్కించుకుంది. నందిని ఓవరాల్‌గా 5,806 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది.

మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో అంతర్జాతీయ అథ్లెట్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యర్రాజి జ్యోతి 100 మీటర్లు హార్డిల్స్ ఫైనల్ రేసును 13.06 సెకన్లలో ముగించి విజేతగా నిలిచింది. పురుషుల 200 మీటర్ల విభాగంలో ఆంధ్రప్రదేవ్‌కు చెందిన నలుబోతు షణ్ముగ శ్రీనివాస్ రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్లోన షణ్ముగ 20.95 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్తానాన్ని పొందాడు.

## మహీంద్రా అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జులై 1:** దేశీయ దిగ్గజ వాహన తయారీ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ జూన్ 2024లో అమ్మకాల పరంగా బలమైన వృద్ధిని సాధించినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మొత్తం దాని వాహన అమ్మకాలు ఈ నెలలో 69,397 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇది ఎగు మతులతో సహా 11% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా వీటిలో ఎస్‌యువి వాహనాల కొనుగోలుకు వినియోగదారులు ఆసక్తి చూపించ డంతో దేశీయ మార్కెట్లో ఈ విభాగంలో 40,022 వాహనాలను విక్రయించారు. అంటే ఇది దాదాపు 23%వృద్ధి చెందింది. అదే మొత్తంగా ఎగుమతులతో కలిపి చూసుకుంటే ఈ విభాగంలో 40,644 వాహనాలను విక్రయించారు. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ వీజయ్ నక్రా మాట్లా డుతూ, జూన్ చాలా ముఖ్యమైన నెల. గత యేడాది ఇదేనెలతో పోలిస్తే అమ్మకాలు 11% వృద్ధి చెందాయి. త్వరగా అన్ని కొత్త మోడల్‌లను వినియోగదారుల అభిరుచులకు అను గుణంగా విడుదల చేయడా నికి సిద్ధంగా ఉన్నాము. దేశంలో పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో అప్పటి వరకు కొత్త సాంకేతికతతో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని పలు మోడళ్లను తీసుకొస్తామనిచెప్పారు. ఇదిలా ఉండగా, అంతకుముందు మహీంద్రా గ్రూప్ ఎండి, సిఇఒ అనీష్ షా మాట్లాడుతూ, కంపెనీ తన ఎలక్ట్రిక్ వెహికిల్ ఆర్మ్ మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ లిస్టింగ్ కోసం 2030 టైమ్‌ఫ్రేమ్‌ను పరిశీలి స్తోందని చెప్పారు.

## తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర



**న్యూఢిల్లీ, జులై 1:** వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు ఊరటనిస్తూ చమురు మార్కెట్ కంపెనీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాయి. 19 కిలోల సిలిండర్ ధర గరిష్టంగా రూ.32 వరకు తగ్గింది. ఢిల్లీలో ప్రస్తుత ధర రూ.1,646కు దిగి వచ్చింది. కొత్త ధరలు సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ప్రధాన నగరాల్లో వాణిజ్య సిలిండర్ కొత్త ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో రూ.1,872, విజయవాడలో రూ.1,832, విశాఖపట్నంలో రూ.1,704, ముంబైలో రూ.1,598, కోల్‌కతాలోరూ.1,756, చెన్నైలో రూ.1,809, బెంగళూరులో రూ.1,724, తిరువనంతపురం రూ.1,676గా ఉన్నాయి. కొన్ని నెలలుగా వాణిజ్య సిలిండర్ ధర తగ్గుతూ వస్తున్న విషయం విదితమే. జూన్ 19 కిలోల సిలిండర్ ధరను రూ.69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అధిక నిర్వహణ వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు సహ ఇతర వ్యాపారులకు దీంతో ఊరట లభిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు, డిమాండ్-సరఫరా, పన్ను విధానాల ఆధారంగా గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతీ నెలా సవరిస్తుంటారు. తాజా తగ్గింపునకు గల కారణాలను మాత్రం కంపెనీలు ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్లో స్థిరత్వం కారణంగానే ధరలు దిగొస్తున్నాయని నిపుణులు విశ్లేషించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహవినియోగ సిలిండర్ ధరలను మాత్రం కంపెనీలు సవరించలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.855, విజయవాడలో రూ.844, విశాఖపట్నంలో రూ.811గా ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 112 పాయిం ట్లు పెరిగి 24, 123 పాయింట్ల వద్ద నిలివగా, బిఎస్‌ఇ సెన్సెక్స్ 443 పాయింట్లు పెరిగి 79,476 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్టులు నమోదయ్యాయి. దాంతో మార్కెట్లు ఆల్‌టైమ్ హై చేరుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎఫ్‌ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టరులన మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. టెక్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, టైటాన్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి కంపెనీల స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్‌బ్యాంకు, సన్‌ఫార్మా, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, డాక్టర్ రెడ్డీస్, ఒఎన్‌జిసి, హిండాల్కో, రిలయన్స్, సిప్లా వంటి కంపెనీల షేర్లు నష్టా ల్లోకి జారుకున్నాయి.

## సిల్వాన్ ప్లైబోర్డ్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లో సిల్వాన్ ప్లైబోర్డ్ కంపెనీ ఐపిఒకు వచ్చింది. కంపెనీ ఐపిఒ షేర్లు 20శాతం ప్రీమియం ధరతో ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇలో రూ.66 వద్ద మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ నమోదు చేశాయి. అలాగే లిస్టింగ్ జరిగిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు ఇంట్రాడేలో అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. వాస్తవా నికి కంపెనీ ఒక్కో షేరును గరిష్టంగా రూ.55 ధర వద్ద ఇష్యూ చేసింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 24 నుంచి జూన్ 26 వరకు తెరిచి ఉంచ బడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.28.05 కోట్లను సమీకరించింది. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సిల్వాన్ ప్లైబోర్డ్ షేర్లు దాదాపు 5శాతం పెరిగి రూ.69.20కి చేరుకున్నాయి. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తానినన కంపెనీ వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించిం ది. అలాగే ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 84.11 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇతర కేటగిరీలు 75.42శాతం సబ్‌స్క్రైబ్ అయ్యా యి. పెట్టుబడిదారుల కోసంలాట్ పరిమాణాన్ని కంపెనీ 2వేల షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1.10 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.